సంబరాల జీవితం సౌభాగ్యాల సారభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

ESTD: 1999

# వుదయం

www.voodayam.com

సంబరాల జీవితం సౌభాగ్యాల సారభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

సంపుటి : 27
సంచిక : 254 | హైదరాబాద్ | 19-11-2026 గురువారం | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal | Follow us on

## పౌరసత్వానికి ముందే ఓటరు
## సోనియా ఓటరు జాబితా వివాదం



**న్యూఢిల్లీ, నవంబర్ 18 (ఎఎంస్) :**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటరు జాబితాలో ఆమె పేరు నమోదైనట్లు వచ్చిన ఫిర్యాదుపై ఢిల్లీ న్యాయస్థానం స్పందించింది. ఈ వ్యవహారానికి సంబంధించి దర్యాప్తు నివేదిక సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన ఫిర్యాదును పరిశీలించిన రౌజ్ అవెన్యూ న్యాయస్థానంలోని ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వినోద్ జోషీ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. సోనియా గాంధీపై కేసు నమోదు చేయాలని త్రిపాఠి తన పిటిషన్‌లో కోరారు. ఈ వ్యవహారంపై ఈ నెల 28న తదుపరి విచారణ జరగనుంది. ఇదే అంశంపై గతంలో వికాస్ త్రిపాఠి 2025 సెప్టెంబర్ 11న ఫిర్యాదు చేయగా, అదనపు ప్రధాన న్యాయమూర్తి వైభవ్ చౌరాసియా దానిని కొట్టివేశారు. దీంతో ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ త్రిపాఠి సెషన్స్ న్యాయస్థానంలో పునర్విచారణ పిటిషన్ దాఖలు చేశారు. 1980లోనే న్యూఢిల్లీ నియోజకవర్గ ఓటరు జాబితాలో సోనియా గాంధీ పేరు నమోదైందని త్రిపాఠి తన ఫిర్యాదులో ఆరోపించారు. అయితే ఆమెకు భారత పౌరసత్వం 1983 ఏప్రిల్‌లోనే లభించిందని పేర్కొన్నారు. 1980 నాటి ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ, 1982లో దానిని తొలగించారని, తిరిగి 1983లో ఓటర్ల జాబితాలో చేర్చారని తన పిటిషన్‌లో వివరించారు.

## ఓటరు నమోదుకు ఈ నెల 22 వరకు అవకాశం

**హైదరాబాద్, జూలై 31 (వుదయం) :**

తెలంగాణలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ గడువును ఎన్నికల సంఘం మరోసారి పెంచింది. డిసెంబర్ 10 వరకు ఉన్న గడువును 22వ తేదీ వరకు పొడిగించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులకు నమోదు చేసుకునేందుకు అదనపు అవకాశం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే పలుమార్లు ఈ ప్రక్రియ గడువును పొడిగించినప్పటికీ, తాజాగా మరోసారి వెసులుబాటు కల్పించారు.

# ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి పెద్దపీట



### సంక్షేమంలోనే కాదు.. రాజకీయ అవకాశాల్లోనూ అగ్రస్థానం ఎస్సీ

### వర్గీకరణ అమలులో తెలంగాణ ఆదర్శం

### దళిత, గిరిజన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత ప్రాధాన్యం

### అర్హత ఉన్న ప్రతిచోటా ఎస్సీ, ఎస్టీలకు అవకాశం: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 18 (వుదయం) :**

హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఆయా వర్గాలకు తగిన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో అమలు చేసి చూపించామని పేర్కొన్నారు. ధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ చైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తే, ఇతర కమిటీ సభ్యులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా వర్గాల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. శాసనసభ స్పీకర్ పదవితో పాటు మంత్రివర్గంలోనూ దళితులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించామని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్, వివిధ కార్పొరేషన్లలోనూ వారికి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.వందేళ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో తొలిసారిగా దళితుడికి ఉపకులపతి బాధ్యతలు అప్పగించామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఉస్మానియాతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, రాజీవ్ గాంధీ ఐఐటీల్లోనూ ఎస్సీ, ఎస్టీలకు ఉపకులపతులుగా అవకాశం కల్పించినట్లు వివరించారు. అర్హత, సామర్థ్యం ఉన్న ప్రతి రంగంలోనూ ఆయా వర్గాలకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. దిరమ్మ ఇళ్ల కేటాయింపులోనూ ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా ఖర్చు చేస్తున్న నిధుల్లో 50 శాతానికి పైగా ఈ వర్గాల సంక్షేమానికే వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన ఘనత తెలంగాణకే దక్కుతుందని పేర్కొన్నారు. ఫ్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు, యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల ఏర్పాటు వంటి కార్యక్రమాలను పార్లమెంటరీ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీగణేశ్, కమిటీ సభ్యులు తాపీర్ గావ్, హరీశ్చంద్ర మీనా, అనిల్ ఫిరోజియా, అరుణ్‌కుమార్, ప్రసాదరావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాలపై
# ముగ్గురు నేతల చర్చ?

**బీజింగ్:** అమెరికా, రష్యా, చైనా దేశాల మధ్య కీలక చర్చలకు మార్గం సుగమం చేసేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా పర్యటనకు చేరుకున్నారు. విమానాశ్రయంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎర్ర తివాచీపై ట్రంప్ నడుచుకుంటూ వస్తుండగా ఇరువైపులా ప్రజలు, చిన్నారులు పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించారు. విదేశీ దేశాధినేతకు చైనా ఈ స్థాయిలో ఆతిథ్యం ఇవ్వడం అరుదుగా జరుగుతుందని భావిస్తున్నారు. ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు నేపథ్యంలో గురువారం ట్రంప్, జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమావేశమయ్యే అవకాశముంది. ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధ పరిస్థితులు, వాణిజ్య సంబంధాలు, కృత్రిమ మేధ, అణ్వాయుధ అంశాలపై ఈ ముగ్గురు నేతలు చర్చించనున్నట్లు తెలుస్తోంది.



పుతిన్-ట్రంప్ భేటీ

బుధవారం రాత్రి విందు సందర్భంగా ట్రంప్, పుతిన్ సమావేశమయ్యే అవకాశం ఉందని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ సీనియర్ సహాయకుడు యూరీ ఉషకోవ్ వెల్లడించారు. సదస్సు ముగిసిన తర్వాత కూడా ఇరువురు మరోసారి సమావేశమవుతారని తెలిపారు. ఇదిలా ఉండగా, చైనా పర్యటనలో ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌తో భేటీ అయ్యే అవకాశాన్ని ట్రంప్ మంగళవారం ప్రస్తావించారు. ఉత్తర కొరియా అణ్వాయుధ కార్యక్రమంపై ఆ దేశంతో మళ్లీ చర్చలు ప్రారంభించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## 2050 నాటికి రోజుకు 10 లక్షల ప్రయాణికులు..
# భవిష్యత్ రవాణాపై ముందస్తు ప్రణాళిక

**హైదరాబాద్, జూలై 31 (వుదయం) :**

నగరంలో పెరుగుతున్న ప్రయాణ అవసరాలు, ట్రాఫిక్ రద్దీని తగ్గించే దిశగా వ్యక్తిగత వేగవంత రవాణా వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంతో పాటు ప్రస్తుతం ఉన్న రవాణా వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో హైదరాబాద్‌లో కొత్త రవాణా వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైలు అధికారులు ప్రాజెక్టు వివరాలు, సాధ్యాసాధ్యాలపై ప్రజంటేషన్ ద్వారా వివరించారు. తొలిదశలో కూకట్‌పల్లి, రాయదుర్గం, బయోడైవర్సిటీ మీదుగా నాలెడ్జ్ సిటీ వరకు సుమారు 35 కిలోమీటర్ల మేర 64 స్టేషన్లతో ఈ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు వెల్లడించారు. నగరంలో పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగత వేగవంత రవాణా వ్యవస్థతో పాటు సమూహ వేగవంత రవాణా వ్యవస్థను కూడా ప్రవేశపెట్టే అంశంపై హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ అధ్యయనం చేపట్టినట్లు

## ఫార్మర్ రిజిస్ట్రీ, ఎరువుల పంపిణీకి
# రూ.1,087 కోట్ల ప్రోత్సాహకం



**హైదరాబాద్, నవంబర్ 18 (వుదయం) :**

వ్యవసాయ రంగంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు అమలు చేస్తున్న వినూత్న విధానాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. మూలధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం పథకం కింద రూ.1,087.64 కోట్ల ప్రత్యేక కేంద్ర ప్రోత్సాహక నిధులు సాధించి తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.రైతుల నమోదు, ఎరువుల పంపిణీలో సమర్థవంతమైన విధానాలు అమలు చేయడం ద్వారా ఈ నిధులు సాధించినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలు చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పథకాల ప్రయోజనాలను అర్హులైన రైతులందరికీ చేరవేస్తున్నట్లు వివరించారు. ఈ కృషికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహక నిధులు అందించడం రాష్ట్ర వ్యవసాయ రంగం సాధించిన పురోగతికి నిదర్శనమన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రైతుల నమోదు కార్యక్రమం ద్వారా కేంద్రం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి రైతుల గుర్తింపు సంఖ్యలను నమోదు చేసినందుకు రూ.422.64 కోట్ల ప్రత్యేక కేంద్ర సహాయ నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఈ నిధులను 2026 ఫిబ్రవరి 26న కేంద్ర ప్రభుత్వం అందించిందని వివరించారు.

2026-27 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ఎరువుల విక్రయ వ్యవస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల పంపిణీని సమర్థవంతంగా నిర్వహించినందుకు మరో రూ.665 కోట్ల ప్రోత్సాహక నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో విడుదల చేశారని, మొదటి విడత రూ.175 కోట్లు, రెండో విడత రూ.165 కోట్లు, మూడో విడత రూ.325 కోట్లు అందాయని పేర్కొన్నారు. రెండు ఆర్థిక సంవత్సరాల్లో కలిపి రాష్ట్రానికి రూ.1,087.64 కోట్ల ప్రత్యేక కేంద్ర సహాయం లభించిందన్నారు. ఎరువుల పంపిణీ వ్యవస్థను మూడు దశల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించినట్లు మంత్రి తెలిపారు. తొలుత రెండు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించి, అనంతరం సగం జిల్లాలకు విస్తరించామని, చివరికి అన్ని జిల్లాల్లో అమలు చేశామని వివరించారు. రైతుల నమోదు కార్యక్రమంలో గుర్తింపు సంఖ్య పొందిన వారు తమకు అవసరమైన ఎరువులను సమీపంలోని విక్రయదారుల వద్ద సులభంగా కొనుగోలు చేసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. దీంతో ఎరువుల కోసం గంటల తరబడి క్యూలలో వేచి ఉండే పరిస్థితి తగ్గి, రైతులకు సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. రైతుల వివరాలు సమగ్రంగా నమోదు కావడం వల్ల వ్యవసాయ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు వీలవుతోందని తుమ్మల తెలిపారు. ప్రస్తుత యాసంగి పంటల సాగు సమయంలోనూ ఎరువులను సులభంగా పొందేందుకు ఈ విధానం దోహదపడుతుందని చెప్పారు. పంటల కొనుగోలు సమయంలో కనీస మద్దతు ధర పొందేందుకు రైతుల గుర్తింపు సంఖ్య ఉపయోగపడుతుందని, కొనుగోలు కేంద్రాల్లో పంట విక్రయాలు కూడా సులభతరం అవుతాయని వివరించారు.ఈ విజయానికి వ్యవసాయ శాఖ అధికారుల సమష్టి కృషి

## నిరుద్యోగులకు ఉపాధి అవకాశం..
## 100 పోస్టుల భర్తీ

### డిగ్రీ అర్హతతో ఉద్యోగావకాశాలు.. 25న ఉద్యోగ మేళా

**హైదరాబాద్, నవంబర్ 18 (వుదయం) :**

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యోగ కల్పనా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 25న ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. లులు అంతర్జాతీయ షాపింగ్ మాల్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్, అమ్మకాల సహాయకుడు, క్యాషియర్, వినియోగదారుల సేవా నిపుణుల పోస్టులకు సంబంధించి మొత్తం 100 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఉదయం 11 గంటలకు ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న విశ్వవిద్యాలయ ఉద్యోగ కల్పనా విభాగం కార్యాలయంలో ఈ ఎంపికలు జరగనున్నాయి. ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన 18 నుంచి 30 ఏళ్ల వయసు వారు అర్హులని విశ్వవిద్యాలయ ఉద్యోగ, సమాచార బ్యూరో ఒక ప్రకటనలో తెలిపింది. ఎంపికైన వారికి నెలకు రూ.16 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం అందించనున్నట్లు పేర్కొంది. ఉద్యోగాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం మానవ వనరుల నిర్వాహకుడు శ్రీనివాస్‌ను 8712699096, 8712699097, 7306336001 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించింది. విద్యార్హత ధ్రువ పత్రాల ప్రతులతో ఈ నెల 25న నేరుగా ఉద్యోగ కల్పనా విభాగం కార్యాలయానికి హాజరుకావాలని ప్రకటనలో పేర్కొంది.





## అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పెన్షన్లు

**● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కేశంపేట (వుదయం ప్రతినిధి నవంబర్ 18)**

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన వికలాంగులు, ఒంటరి మహిళలు, గీతా కార్మికులు, చేనేత కార్మికులు, వితంతువుల పెన్షన్ల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు పెద్దపీట వేయాలని లక్ష్యంతోనే పెన్షన్లను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో లబ్ధిదారులకు ఏ పథకాలు అందలేదని,ప్రజా ప్రభుత్వంలో ఆరు సంక్షేమ పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా నిధులు మంజూరు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలు సంవత్సరాల తరబడి పేదలకు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ఈ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న 24 గంటల లోపే కొత్త రేషన్ కార్డులు అందించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, సింగల్ వండర్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు పల్లె ఆనంద్ కుమార్,భాస్కర్ గౌడ్, బొజ్జం సంతోష, యాదయ్య, నాగేశ్వర్, సురేష్ రెడ్డి, భాస్కర్,కవితా కరుణాకర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు శ్రీనాథ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు సర్పంచులు పాల్గొన్నారు...

## మాతృభూమి వొకేషనల్ జూనియర్ కళాశాలలో DAWN పథకంపై న్యాయ అవగాహన కార్యక్రమం




**మహబూబ్‌నగర్**

జిల్లా ప్రధాన న్యాయ మూర్తి N ప్రేమలత గారి ఆదేశాల మహబూబ్‌నగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి డి ఇందిరా గారి ఆధ్వర్యంలో DAWN (Drug Awareness and Wellness Navigation) పథకంలో భాగంగా మాతృభూమి వొకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానం, చట్టపరమైన పరిణామాలు మరియు మాదకద్రవ్యాల బారిన పడిన వారికి అందుబాటులో ఉన్న సహాయ సేవల గురించి అవగాహన కల్పించారు.విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. బాలు యాదవ్, న్యాయవాది అశోక్ గౌడ్, పారా లీగల్ వాలంటీర్లు సికిందర్, నాగ భూషణం పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం..అడిషనల్ ఎస్పీ,

# నాన్ క్యాడర్ ఎస్పీలుగా ప్రమోషన్లకు మార్గం సుగమం!

- **పెండింగ్ ప్రమోషన్లపై డిజిపి సి. వి. ఆనంద్ ప్రత్యేక చొరవ**
- **కోర్టు వివాదాలకు స్వస్తి.. అధికారుల మధ్య ఏకాభిప్రాయం**
- **తొలి విడతలో 54 డీఎస్పీలకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతి, 2027 ఆగస్టు నాటికి మరో 34 పోస్టులు**
- **12 మంది అడిషనల్ ఎస్పీలకు నాన్ క్యాడర్ ఎస్పీలుగా పదోన్నతి, ప్యానల్ ఇయర్‌లో మరో 10 నాన్ క్యాడర్ ఎస్పీలుగా పదోన్నతి**
- **1991, 1995, 1996 బ్యాచ్‌లకు ప్రమోషన్ ప్యానళ్లు సిద్ధం**
- **అధికారుల ఏకాభిప్రాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్న డిజిపి సి. వి. ఆనంద్**

**హైదరాబాద్, నవంబరు 17:**

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పోలీసు అధికారుల పదోన్నతుల సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. సీనియారిటీ వివాదాలు, రిజర్వేషన్ ఆఫ్ రోస్టర్ (ఆర్ఓఆర్), ఖాళీలు, అర్హతలపై నెలకొన్న విభేదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించేందుకు డిజిపి సి. వి. ఆనంద్ చొరవ తీసుకున్నారు. న్యాయస్థానాల్లో కేసులు, వివాదాల కారణంగా అర్హులైన అధికారులు పదోన్నతులు కోల్పోకూడదనే ఉద్దేశంతో ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నించారు. ఈ మేరకు మంగళవారం డిజిపి కార్యాలయంలో 1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన సివిల్ ఎస్సై





లతో ఆయన సమావేశమయ్యారు. వరంగల్, హైదరాబాద్ రేంజ్‌లతో పాటు హైదరాబాద్ నగరానికి చెందిన అధికారులు ఇందులో పాల్గొన్నారు. పదోన్నతుల ప్రక్రియలో ఎదురవుతున్న అభ్యంతరాలు, సీనియారిటీ, రోస్టర్ పాయింట్లు, ఖాళీలు, అర్హతలపై చర్చించారు.

తొలిదశలో 54 అదనపు ఎస్పీ పోస్టులు డీఎస్పీ స్థాయి అధికారులకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు కల్పించేందుకు మొత్తం 54 పోస్టులు తొలిదశలో అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. రెండో దశలో 2027 ఆగస్టు నాటికి మరో 34 పోస్టులు అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు 1991, 1995, 1996 బ్యాచ్‌లకు సంబంధించి పదోన్నతి ప్యానళ్లను సిద్ధం చేశారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 74 ప్రకారం పదోన్నతుల ప్రక్రియ చేపట్టాల్సి ఉండగా, సీనియారిటీపై కొందరు అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వివాదాలు తలెత్తాయి. కమిటీ నివేదిక, ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలను ప్రస్తుత సమావేశంలో సమీక్షించారు.

12 ఎస్పీ (నాన్ క్యాడర్) పోస్టుల పదోన్నతులకి చర్యలు

ప్రస్తుతం 12 నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టుల విషయంలో ఎలాంటి న్యాయపరమైన వివాదాలు, కోర్టు కేసులు లేనందున వాటిని తక్షణమే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. వీటితోపాటు ప్యానల్ ఇయర్‌లో మరో 10 నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టులు కేటాయించనున్నట్లు వివరించారు.

ఏకాభిప్రాయానికి అధికారుల సమ్మతి

అందుబాటులో ఉన్న ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, అర్హులైన అధికారుల వివరాలను డిజిపి కార్యాలయ అధికారులు సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సర్వీసు కాలం, సీనియారిటీ, రోస్టర్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని తొలిదశ, రెండో దశ పదోన్నతి జాబితాలను రూపొందించారు. తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు అధికారులకు అవకాశం కల్పించారు. ప్రతిపాదిత జాబితాల ప్రకారం ముందుకు వెళ్లేందుకు అధికారులు అంగీకారం తెలిపారు.

ముఖ్యమంత్రి దృష్టికి ఏకాభిప్రాయం

సమావేశంలో కుదిరిన ఏకాభిప్రాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేస్తానని డిజిపి సి. వి. ఆనంద్ తెలిపారు. సీనియారిటీ వివాదాలు, కోర్టు కేసులు దీర్ఘకాలం కొనసాగితే చివరకు అందరికీ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పదవీ విరమణకు చేరువలో ఉన్న అధికారులు పదోన్నతి అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అర్హులైన ప్రతి అధికారికి న్యాయం జరగాలన్నదే పోలీసు శాఖ ఉద్దేశమని, అదే సమయంలో ఎవరికీ అన్యాయం జరగకుండా నిబంధనల ప్రకారమే పదోన్నతులు కల్పిస్తామని డిజిపి స్పష్టం చేశారు. సుదీర్ఘకాలం పోలీసు శాఖకు సేవలందించిన అధికారులు పదవీ విరమణకు ముందే పదోన్నతి పొందితే వారికి తగిన గుర్తింపు, సంతృప్తి లభిస్తుందని అభిప్రాయపడ్డారు.

డిజిపి చొరవతో అధికారుల మధ్య ఏకాభిప్రాయం కుదరడం, వివాదాల పరిష్కారానికి మార్గం సుగమం కావడంతో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పదోన్నతుల ప్రక్రియ త్వరలోనే కొలిక్కి వస్తుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

ఈ సమావేశంలో డిజిపి సి.వి.ఆనంద్, మహిళా భద్రతా విభాగం డిజి సౌమ్య మిశ్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ ఎం. భగవత్, అదనపు డిజిలు (శాంతిభద్రతలు) ఆకున్ సబర్వాల్, (ఇంటెలిజెన్స్) విజయ్‌కుమార్, ఐజీలు షానవాజ్ ఖాసీం (పర్సనల్, మల్టీజోన్2), కార్తికేయ (మల్టీజోన్1), జాయింట్ డైరెక్టర్ రోడ్డు సేఫ్టీ జోయల్ డేవిస్, జాయింట్ పోలీస్ కమిషనర్ చందనా దీప్తి, డీఐజీ నారాయణ నాయక్, ఎల్ ఎస్ చౌహాన్ తో పాటు పలువురు సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నేర వార్తలు CRIME

## మలక్‌పేట్‌లో గంజాయి విక్రయాల గుట్టురట్టు..

### ఇంట్లో 450 గ్రాముల గంజాయి, రూ.7.59 లక్షల నగదు స్వాధీనం!



**హైదరాబాద్:**

మలక్ పేట్ గన్నీ బజార్ మెహందీ గల్లిలోని హౌస్ నెంబర్ 216275 ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు మలక్ పేట్ సీఐ నరేందర్ సిబ్బంది కలిసి తనిఖీలునిర్వహించారు. వెస్ట్ బెంగాల్ కి చెందిన అరుణ్ కరర్ అనే వ్యక్తి ఇంట్లో తనిఖీలు నిర్వహించగా 450 గ్రాముల గంజాయి లభ్యమయింది. నివాస గృహములో ఇతర ప్రాంతాల్లో గంజాయి కోసం తనిఖీలు నిర్వహిస్తుండగా ఎక్సైజ్ సిబ్బంది ఆశ్చర్యపోయే విధంగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. వాటిని లెక్కించగా రూ.7.59 లక్షలుగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో పనిచేసే లేబర్ కు క్యాంటీన్ అందించే వ్యక్తి వద్ద ఇంత డబ్బు ఎక్కడిదని, నీకు గంజాయి అమ్మకాలు జరిపితేనే ఈ డబ్బంతా వచ్చిందా అని ఎక్సైజ్ పోలీసులు ప్రశ్నిస్తున్నప్పుడు నిందితుడు సమాధానం ఇవ్వలేని పక్షంలో నిందితుడి పై మరింత లోతుగా విచారిస్తున్నట్లు హైదరాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ్ భాస్కర్ గౌడ్ తెలిపారు. గంజాయి, నగదు తో పాటు డిజిటల్ వేయింగ్ మిషన్లు రెండు, పాలిథిన్ కవర్లు మొబైల్ లను సీజ్ చేశారు. గంజాయిని నగదును మలక్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్ విజయభాస్కర్ గౌడ్ తెలిపారు. ఈ దాడిలో సీఐ మలక్‌పేట్ నరేందర్ ఎస్సై ఫాతిమా సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యాన్ని కల్తీ చేస్తున్న వ్యక్తి అరెస్ట్..



**● లిక్కర్ మార్ట్ ను సీజ్ ఎక్సైజ్ డిటిఎస్ టీం.**

**హైదరాబాద్:**

ఓ జి లిక్కర్ మార్ట్ లో మద్యం అమ్మకాలు జరపకుండా లిక్కర్ మూతలు తీసి బాటిల్లో మద్యం కొద్దిపాటిగా తీసి, తీసిన మద్యానికి బదులు నీటిని చీప్ లిక్కర్ను కలిపి అమ్మకాలు జరుపుతున్న మద్యం షాపు యజమాని గంధం ప్రవీణ్ గౌడ్ ను ఎక్సైజ్ డిటిఎఫ్ సిబ్బంది నిజాంపేట్ లో పట్టుకున్నారు.

వివిధ రకాలైనటువంటి ప్రీమియం మీడియం లిక్కర్లో ఈ కల్తీ చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. వివిధ రకాలైనటువంటి మద్యం బాటిల్లను కల్తీ చేస్తున్నటువంటి వాటిని సీజ్ చేసి వాటిని, నిందితుడిని నిజాంపేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు డిటిఎఫ్ సీఐ వెంకట్ రెడ్డి ఎస్ఐ పురుషోత్తం తెలిపారు.

## బీజేపీ పార్టీ కార్యవర్గ సమావేశం..

**ఆరు మోర్చాలకు నూతన అధ్యక్షుల నియామకం**

**పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు..**

**కార్యకర్తలకు నేతల దిశానిర్దేశం**

**వుదయం ప్రతినిధి కీసర నవంబర్ 18,**

నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం భారతీయ జనతా పార్టీ డివిజన్ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర,జిల్లా స్థాయి ముఖ్య నాయకులు హాజరై పార్టీ సంస్థాగత బలోపేతం ,భవిష్యత్తు కార్యాచరణ,ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన పోరాటాల పై నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి డివిజన్‌లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,ప్రజా సమస్యల పై నిరంతరం స్పందించాలని సూచించారు.తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి వచ్చే లక్ష్యంతో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పదవి అనేది కేవలం హోదా కాదని, ప్రజలకు సేవ చేసే బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. మరో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే బీజేపీకి అసలైన బలమని,ప్రతి బూత్ లో పార్టీని పటిష్టం చేస్తూ ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని అన్నారు.నాగారం డివిజన్ లో బీజేపీని మరింత బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ డివిజన్ లో పార్టీ బలోపేతానికి సీనియర్ నాయకులు ,యువ నాయకులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని,నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోర్చా అధ్యక్షులు తమ విభాగాల్లో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.నాగారం డివిజన్‌లో వివిధ మోర్చాల నూతన అధ్యక్షులను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గురజ సంతోషి,జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధవరం లక్ష్మి,కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి,సూర్యశేఖర్ రెడ్డి,డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి,పోతంశెట్టి వెంకటేశ్వర్ రావు,డివిజన్ ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ మోర్చాల నాయకులు,శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.



## సొంత నిధులతో బోరు వేయించి తండావాసుల దాహార్తి తీర్చిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్, నవంబర్ 18**

**వుదయం**

ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తూ బీఆర్ఎస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. రాజాపూర్ మండల పరిధిలోని బీబీ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సేవ్య నాయక్ తండాలో తన సొంత నిధులతో బోరు వేయించి, మోటారు ఏర్పాటు చేసి తండావాసులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. బుధవారం ఆయన స్వయంగా మోటారును ప్రారంభించి నీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీటిని విలువైన వనరుగా భావించి పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. ఇళ్ల వద్ద, వ్యవసాయ క్షేత్రాల్లో నీటి వృథాను అరికట్టడంతో పాటు పైపులైన్లు, కుళాయిల వద్ద నీటి లీకేజీలు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. వేసవిలో నీటి సరఫరా తగ్గే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. తమ తండాలో తాగునీటి సమస్యను గుర్తించి సొంత ఖర్చులతో బోరు వేయించి మోటారు ఏర్పాటు చేయడంతో తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముషీరాబాద్ నియోజకవర్గంలో 4 వేల మందికి చేయూత పెన్షన్లు మంజూరు




**● 2 వేల మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ.. పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్**

**ముషీరాబాద్,నవంబర్17 (వుదయం)**

ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు సామాజిక భద్రత కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 4,000 మందికి నూతన పెన్షన్లు మంజూరు కాగా, తొలివిడతగా ఈరోజు 2,000 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వర్గాలకు చేయూత పెన్షన్లు ఆర్థికంగా అండగా నిలుస్తాయని తెలిపారు. సామాజిక భద్రతతో పాటు పేద, బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని వెల్లడించారు .ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కార్యాలయం కీలకం

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ :**

జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా పార్టీ కార్యాలయం నిలవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకు ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు భరోసా, చేయూత పింఛన్లు వంటి పథకాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్పించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, రైతులకు అండగా నిలవడం, మహిళల సంక్షేమం, విద్యా వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కూడా ప్రత్యేక దృష్టి సారించామని, రహదారులు, విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వారధులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్, మండల నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## రూ.7.50 కోట్లతో డబుల్ రోడ్డు పనులకు శ్రీకారం!

**● లాల్పహాడ్ నుంచి జిల్లేడు చౌదరిగూడెం వరకు రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ**

**కొందుర్గు :**

రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడెం మండల పరిధిలోని లాల్పహాడ్ నుంచి జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రం వరకు రూ.7 కోట్ల 50 లక్షల నిధులతో చేపట్టనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేసి, భూమిపూజ నిర్వహించారు.మండల కేంద్రానికి నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డబుల్ రోడ్డు



మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రాకపోకలు మరింత సులభతరమై, ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది.

రోడ్డు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు..

## తెలంగాణ ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు 63 వ రోజుకు చేరిక

**ఆల్వాల్ నవంబర్ 18 :**

**వుదయం**

తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అల్వాల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 63 వ రోజుకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసి, ఉద్యమంలో ముందుండి పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, వారికి తగిన గౌరవం కల్పించాలని దీక్షా శిబిరం వేదికగా నాయకులు డిమాండ్ చేశారు. *ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన వివిధాలను వెంటనే



ఖరారు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు, సంక్షేమ పథకాలు అందించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.*ఈరోజు రిలే నిరాహార దీక్షలో బి. పరమేశ్వర్, జనార్దన్ రావు కూర్చున్నారు ఈ కార్యక్రమంలో పాటోళ్ల సురేందర్ రెడ్డి, దయాకర్ ముత్యాలు,శ్రీనివాస్ గౌడ్,రవి తదితరులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు.

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి

**జిన్నారం నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



మండలంలోని ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిన్నారం మండల వ్యవసాయ విస్తరణ అధికారి వరప్రతాప్ సూచించారు. బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎంతో కీలకమని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున మండలంలోని రైతులందరూ ఈ విషయాన్ని గమనించి నిర్లక్ష్యం చేయకుండా వీలైనంత త్వరగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. రైతులు అవసరమైన వివరాలతో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## పారుపల్లిలో 63 మందికి నూతన పింఛన్ల పంపిణీ

**కోయిలకొండ;నవంబర్ 18, వుదయం**

పారుపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన 63 పింఛ



# గ్రేటర్ హైదరాబాద్





## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు అరోబిందో ఫార్మా ఫౌండేషన్ రూ.కోటి విరాళం

**● పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి ఆర్థిక సాయం*
హైదరాబాద్,**

మంచిరేవులలోని యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ మౌలిక వసతుల అభివృద్ధికి అరోబిందో ఫార్మా ఫౌండేషన్ రూ.కోటి విరాళం ను బుధవారం డిజిపి సి. వి. ఆనంద్‌కు చెక్కును అందజేశారు.

అరోబిందో ఫార్మా లిమిటెడ్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, అరోబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్ కె.నిత్యానంద రెడ్డి తరపున ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ ఎస్. సదానంద రెడ్డి, అరోబిందో ఫార్మా లిమిటెడ్ కార్పొరేట్ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఐ.ఎస్.ఆర్. రావు ఈ చెక్కును డిజిపి కి అందించారు.ఈ విరాళం అందించడం లో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్, సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేక చొరవ చూపారు. ఫౌండేషన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, విరాళం అందేలా కృషి చేశారు.పాఠశాలలో మెరుగైన విద్యా సదుపాయాల కల్పన,మౌలిక వసతుల బలోపేతం,విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సమగ్ర అభివృద్ధికి అవసరమైన అవకాశాలను కల్పించేందుకు ఈ ఆర్థిక సాయం దోహదపడనుంది.

ఈ కార్యక్రమంలో డిజిపి సి. వి. ఆనంద్, మహిళా భద్రతా విభాగం డిజి సౌమ్యమిశ్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్, ఏడీజీ (శాంతిభద్రతలు) అకున్ సబర్వాల్ తోపాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే పరమావధి..

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు: ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి

**● అమీన్‌పూర్ అభివృద్ధికి రూ. 3.33 కోట్లు.. మరియు పలు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి..**

**● పాదయాత్ర హామీలకు కార్యరూపం..**

**అమీన్‌పూర్‌లో రూ. 3.33 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**అమీనాపూర్ ,నవంబర్ 18 వుదయం :**

ఎన్నికల సమయంలో పార్టీలు వేరైనా, ప్రజల సంక్షేమం, మరియు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అందరం ఒక్కటేనని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో




ని పలు ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే జి. మహిపాల్ రెడ్డితో కలిసి రూ. 3.38 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు.

మౌలిక వసతుల కల్పనే మా ప్రథమ ప్రాధాన్యత: స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికే తమ మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి తెలిపారు. గత నెలలో అమీన్‌పూర్ డివిజన్‌లో నిర్వహించిన పాదయాత్ర లో ప్రజలు తమ సమస్యలను నేరుగా విన్నవించారని, వాటిని గుర్తించి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించామని, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలకు త్వరలోనే ముగింపు *నియోజకవర్గంలోని పలు చోట్ల ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల ఇబ్బందులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అంజిరెడ్డి తెలిపారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య, గుంతల రోడ్ల ఇబ్బందులను తొలగించేందుకు ఈ రూ. 3.33 కోట్ల నిధులతో పనులు వేగవంతం చేయనున్నట్లు వెల్లడించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి కాలనీలోనూ మరింత మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం

**● "ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి సేవలు ఎనలేనివి, వారి కుటుంబానికి మద్దతిస్తుంది మరియు మా కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తుంది - మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి కుమార్తె శ్రీమతి Dr. పవిత్ర వాణి గారికి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలని కోరుతూ, వేం నరేందర్ రెడ్డి గారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు. మహేష్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ జాతిపిత, ఈ తెలంగాణ రుణపడి ఉన్నది. ఎప్పుడు వారిని, వారి కుటుంబాన్ని గౌరవిస్తుంది. వారి త్యాగ ఫలితం చరిత్ర చెబుతుంది. మీ విజ్ఞాపన మా విజ్ఞాపనగా భావిస్తున్నానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వల్లకటి రాజకుమార్, గంజి శ్రీనివాస్,రాజకీయ విభాగం అధ్యక్షులు గుంటి నాగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్, దేవేందర్ తదితరులు హాజరయ్యారు.

## ప్రజా సమస్యకు స్పందన భౌరంపేట్ లో టీకాల పంపిణీ ప్రారంభం



**దుండిగల్, నవంబర్ 18,(వుదయం ప్రతినిధి ),**

దుండిగల్ సర్కిల్ పరిధిలో వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది కొరత, కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆందోళన కారణంగా చిన్నారులకు టీకాలు అందక తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల పత్రికా ముఖంగా ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ కథనానికి స్పందనగా భౌరంపేట్ లో చిన్నారులకు టీకాలు అందించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా పీహెచ్‌సీ కేంద్రాల్లో టీకాల కార్యక్రమం సక్రమంగా జరగకపోవడంతో చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను ప్రజల పక్షాన వెలుగులోకి తీసుకురావడం ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.టీకాల పంపిణీ ఒక్కరోజుకే పరిమితం కాకుండా దుండిగల్ సర్కిల్ పరిధిలోని అన్ని పీహెచ్‌సీలలో నిరంతరాయంగా కొనసాగించాలని, వైద్య ఆరోగ్య శాఖలో నెలకొన్న సిబ్బంది కొరతను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 22న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన సిబ్బందిని ముందుగానే సమకూర్చాలని అధికారులను కోరారు.

## రావులపల్లి కలాన్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ

**● వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు పెన్షన్ల అందజేత**

**శంకర్‌పల్లి నవంబర్ 18 (వుదయం)**



రావులపల్లి కలాన్ గ్రామంలో ఈరోజు అర్హులైన లబ్ధిదారులకు వివిధ రకాల సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వానరాసి సువర్ణ కృష్ణమూర్తి పాల్గొన్నారు. గ్రామంలోని పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పెన్షన్లు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు పెన్షన్లు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 32 మంది లబ్ధిదారులకు వివిధ కేటగిరీల్లో పెన్షన్లు అందజేశారు. ఇందులో 22 మంది వితంతు పెన్షన్ లబ్ధిదారులు, ఐదుగురు వికలాంగుల పెన్షన్ లబ్ధిదారులు, ముగ్గురు ఒంటరి మహిళలు, ఇద్దరు గీత కార్మికులు ఉన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.గ్రామంలోని అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా మరింత మేలు జరగాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో అందాలని నాయకులు ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరిత వెంకట్ రెడ్డి, సుప్రజ శ్రీకాంత్ రెడ్డి, పి. మీనా మల్లేష్, ఉత్తరపల్లి ప్రభు, పట్నం రాజు, జి. సురేష్, ఎండి. అంజత్, బి. సునీత సురేష్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ సీనియర్ నాయకులు, పార్టీ ప్రెసిడెంట్ సత్యనారాయణ గౌడ్ పాల్గొని కార్యక్రమానికి సహకరించారు.గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## అమీన్‌పూర్‌లో రెండున్నరేళ్ల చిన్నారి అదృశ్యం.. అక్షిత ఆచూకీ కోసం పోలీసుల ముమ్మర గాలింపు!

**అమీన్‌పూర్, November 18, వుదయం :**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పరిధిలోని బంధంకొమ్ము సమీపంలో ఒక చిన్నారి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే... బంధం కొమ్ము దగ్గర ఉన్న సమ్మక్కసారక్క ఆలయం పక్కన గల ఒక స్థలంలోని వాచ్‌మెన్ గదిలో ఎరుకలి సరిత నివాసం ఉంటున్నారు.బుధవారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో సరిత తన రెండున్నరేళ్ల కుమార్తె అక్షితకు సెల్‌ఫోన్ ఇచ్చి, పక్కనే ఉన్న ఇంట్లో పనిచేసేందుకు వెళ్లారు. కేవలం



1015 నిమిషాల్లోనే ఆమె తిరిగి గది వద్దకు వచ్చి చూడగా, చిన్నారి అక్షిత కనిపించలేదు. పాపకు ఇచ్చిన ఫోన్ మాత్రం గది ముందే పడి ఉంది.దీంతో ఆందోళనకు గురైన తల్లి, స్థానికులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ చిన్నారి ఆచూకీ లభించలేదు. ప్రస్తుతం పోలీసులు, స్థానికులు సమీపంలోని సీసీటీవీ (CCTV) ఫుటేజీలను పరిశీలిస్తూ పాప కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

**చిన్నారి వివరాలు:**
పేరు: అక్షిత (వయసు 2.5 సంవత్సరాలు)
**తల్లి పేరు: ఎరుకలి సరిత**
చిరునామా: వాచ్‌మెన్ గది, సమ్మక్కసారక్క ఆలయం పక్కన, బండంకొమ్ము సమీపం, అమీన్‌పూర్.

## అట్టహాసంగా ప్రారంభమైన పీఎంశ్రీ జోనల్ స్థాయి క్రీడా పోటీలు

**జిన్నారం నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న పీఎంశ్రీ జోనల్ స్థాయి క్రీడా పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిన్నారం జోన్ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన 11 పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ విద్యాధికారి విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. తొలుత క్రీడాకారులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్ ఆకట్టుకుంది. అనంతరం ఎంఈఓ అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాలబాలికలకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ తదితర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, గెలుపోటములను



సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సభ్యులు, క్రీడాకారులు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, పీడీలు, రెఫరీలు, కోచ్‌లు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్ల మంజూరుతో నిరు పేదలకు ఆర్థిక భరోసా




**● ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 18,(వుదయం ప్రతినిధి ),**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కేవీఆర్ గార్డెన్స్ కాంపల్లిలో అర్హులైన నిరుపేదలకు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులు, ఇతర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మరో 6,685 మందికి పింఛన్లు మంజూరు చేయగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నూతన పింఛన్ల మంజూరుతో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని, నియోజకవర్గ పరిధిలో డిసెంబర్ నెల నుండి 6,685 మంది లబ్ధిదారుల ఖాతాలకు పెన్షన్ అందనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద, జోనల్ కమిషనర్ పింకేష్, డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి – జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, కుటుంబాల ఆర్థిక భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు.

ఈ నెల 19వ తేదీ గురువారం నాడు సిద్దిపేట జిల్లాలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఒక ప్రకటనలో తెలిపారు.

కుటుంబంలోని సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, విపత్కర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ అనగా (APL: Above poverty level, BPL: Below Poverty Level) ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని కలెక్టర్ తెలిపారు. ఈ పథకాన్ని అందరు సద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు.



జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు సంబంధిత గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలు, అర్హత ప్రమాణాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు పథకంపై ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ, పథకం వివరాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

రాష్ట్రప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఈ బృహత్తర పథకం ద్వారా అందించే రూ.5 లక్షల జీవిత బీమా రక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

## నడుచుకుంటూ వెళ్తుండగా చెట్టుకూలి.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

**నాగోలు (హైదరాబాద్):**

రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిపై చెట్టు కూలడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన హైదరాబాద్‌లోని నాగోలు పరిధిలో చోటు చేసుకుంది.సుమ వెంకటేశ్వర కాలనీ ఇందు అరణ్య నివాసి సాయికుమార్ (29) ఐదేళ్లుగా ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. బుధవారం సాయంత్రం గ్యాస్ బుక్ చేసుకునేందుకు ఇందు అరణ్య నుంచి గౌరెల్లి వైపు నడుచుకుంటూ వెళ్తుండగా.. కుంట్లూరు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలోకి రాగానే రోడ్డు పక్కన ఉన్న ఎండిపోయిన చెట్టు అకస్మాత్తుగా కూలి సాయికుమార్‌పై పడింది. ఈ ప్రమాదంలో బాధితుడి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిమ్స్ అక్రమాల కేసులో వెలుగులోకి సంచలన విషయాలు

**హైదరాబాద్, నవంబరు**

నిమ్స్ టెండర్లు లలో భారీగా అక్రమాలు జరిగినట్లు గుర్తించిన ACB కోవిడ్ సమయంలో బెడ్లు కేటాయింపుల్లో లక్షల రూపాయలు వసూళ్లు చేసినట్లు గుర్తింపు కోవిడ్ లో ఒక్కో బెడ్ కి లక్ష రూపాయలు లంచం తీసుకున్నట్లు ACB విచారణ లో గుర్తింపు నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీ భాస్కర్ , ప్రశాంత్ తో కలిసి అక్రమాలు చేసినట్లు గుర్తింపు క్యాంటీన్లు, మెడికల్ షాప్స్, హౌస్ కీపింగ్, సెక్యూరిటీ టెండర్ల లలో అవకతవకలు జరిగినట్లు గుర్తింపు కోవిడ్ లో బెడ్ కోసం సుగుణమ్మ అనే మహిళ దగ్గర లక్ష లంచం తీసుకున్నట్లు ఆధారాలు సేకరించిన ACB

ఈ వ్యవహారం లో పంజాగుట్ట పీఎస్ లో కేసు, రికార్డ్ లో వేయి మాత్రమే చెల్లించినట్లు చూపించిన నిమ్స్ అధికారులు

ప్రశాంత్ నిమ్స్ ఉద్యోగి కాకపోయిన బెడ్లు కేటాయింపులో కీలక పాత్ర లక్ష్మీ భాస్కర్ ఆస్తుల కొనుగోలు సమయంలో ప్రభుత్వానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే భారీగా ఆస్తులు కూడ బెట్టినట్లు గుర్తింపు

## బీఎస్పీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జిగా అడ్వకేట్ గ్యార సతీష్ నియామకం

**● పార్టీ బలోపేతం, బహుజన ఉద్యమ విస్తరణే లక్ష్యంగా కీలక బాధ్యతలు**

**చేవెళ్ల,నవంబర్18 (వుదయం)**



బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) చేవెళ్ల పార్లమెంట్ నూతన ఇన్‌చార్జిగా అడ్వకేట్ గ్యార సతీష్ నియమితులయ్యారు.ఈ మేరకు బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ శనివారం అధికారికంగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు,బహుజన ఉద్యమాన్ని ప్రజల్లోకి విస్తరించడం,క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.సెంట్రల్ సెక్టార్ ఇన్‌చార్జిలు అతర్ సింగ్ రావు (మాజీ ఎమ్మెల్సీ),సురేష్ ఆర్య ఆదేశాల మేరకు,రాష్ట్ర ఇన్‌చార్జి బి.చంద్రశేఖర్ సమాచారంతో ఈ నియామకం జరిగినట్లు పేర్కొన్నారు.జోన్ 4 చీఫ్ జోన్ ఇన్‌చార్జి పర్యవేక్షణలో గ్యార సతీష్ తన బాధ్యతలను నిర్వహించనున్నారు.


**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM CITY CIVIL COURT AT: HYDERABAD**
**M V.OP. NO.1916 OF 2026**
**Between :**
Nenavath Sunitha ...Petitioner
**AND**
Smt.Ashini Rajaram and Others
...Respondents
1.Smt.Ashwini Rajaram,W/o.Dnyandeo Kashinath Wayal, Occ: Owner of Maruthi Car TG 07 B-0726,R/o.H.No.6-35, Kondurg Village and Mandal. Rangareddy District.
...Respondent 1
Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favour of the petitioner. The Hon'ble Court posted the above case on 8-1-2027 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
M/s. G Sai Babu
T.Manjula
ADVOCATES,
Ram Mohan Towers,Huda Complex,Saroor Nagar, HYDERABAD

**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XXIV ADDI CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**
**M V.OP. NO.1941 OF 2026**
**Between :**
Shyam Kumar Bathula ...Petitioner
**AND**
Sakaram Jadhav and Others...Respondents
1.Sakaram Jadhav,S/o.J.Lakshman Rao, R/o.H.No. 16-2-147/12, Anand nagr, Sripuram Colony, Malakpet, Hyderabad.
...Respondent 1
Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favour of the petitioner. The Hon'ble Court posted the above case on 30-11-2026 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
M/s. G Sai Babu
T.Manjula
ADVOCATES,
Ram Mohan Towers,Huda Complex,Saroor Nagar, HYDERABAD

**N THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**
**M V.OP. NO.1887 OF 2026**
**Between :**
Nenavath Ramesh ...Petitioner
**AND**
Smt.Ashini Rajaram and Others
...Respondents
1.Smt.Ashwini Rajaram,W/o.Dnyanden Kashinath Wayal, Occ: Owner of Maruthi Car TG 07 B-0726,R/o.H.No.6-35, Kondurg Village and Mandal, Rangareddy District.
....Respondent 1
Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favour of the petitioner. The Hon'ble Court posted the above case on 8-1-2027 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
M/s.G Sai Babu
T.Manjula
ADVOCATES,
Ram Mohan Towers,Huda Complex,Saroor Nagar, HYDERABAD

**IN THE COURT OF HON'BLE SPL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (EXCISE) RANGAREDDY CUM V ADDL JUNIRO CIVIL JUDGE -V ADDL METROPOLITAN MAGAISTRATE, AT RANGAREDDY**
**O.S. No. 809 OF 2026**
**Between :**
Gopinadham Janaki devi ..Plaintiffs
**AND**
The Thasildar, saroornagar Mandal, R.R. District, & anr ..Defendants To All Concerned
Please take notice that the above OS filed by the Plaintiffs against you, for suit for declaration of legal heirs & stands posted to 30-11-2026 @ 10.30 A.M. for your appearance. If you fail to attend and appear before the Court on above mentioned day and at that time either in person or through an Advocate/ Pleader duly instructed, the matter will be heard and decided Exparte.
**SCHEDULE OF THE PROPERTY**
All that the piece and parcel of house constructed on Plot No 213 northern part, in survey No 12, part, admeasuring 100 Sq yds equivalent to 83.61 Sq mts having plinth area 528 Sq fts., with RCC roof block No 5, B.N. Reddy nagar, situated at Meerpet village, Saroornagar mandal, R.R.District under Meerpet Grap panchayat, within the jurisdiction of the Sub-registrar, Champapet and bounded as follows.
NORTH : Plot No 212
SOUTH : Plot No213 southern part .
EAST : 25" wide Road
WEST : Plot No 198.
(BY ORDER OF THE COURT)
Sd/-
T.S.V. CHAKRAVARTHY
SAIBABA PAMPANA
B.Bujji Babu
ADVOCATES
Flat No 301,MIG II 738, KPHB Colony, KUKATPALLY, HYDERABAD-85
PH-NO.9247432036




భారత్ ఆర్థిక సంక్షోభం వైపు పయనిస్తోంది. ప్రభుత్వం కాదన్నా, మీడియా ఈ విషయాన్ని పక్కన పెట్టినా భారత్ ఆర్థిక విపత్తు అంచున ఉంది. అదే సమయంలో భారీగా నిరుద్యోగ సమస్య, విద్యా వ్యవస్థలో తీవ్రమైనలోపాలు ఉన్నాయి. వీటి వల్ల దేశంలోని లక్ష లాది మంది మధ్య తరగతి యువత తీవ్ర నిరాశలో ఉన్నారు. ఆ నిరాశే ప్రభుత్వం పట్ల అసహనంగా మారుతోంది. భారత విద్యార్థులకు దేశంలో భవిష్యత్తు ఏ మాత్రం కనిపించట్లేదు. సరైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో యువత తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు.

**- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

## వే'మన' పద్యం

కల్ల నిజములెల్ల గరళకంఠు డెరుగు
నీరు పల్లమెరుగు నిజము గాను
తల్లి తానెరుగును తనయుని జన్మంబు
విశ్వదాభిరామ వినురవేమ




# సంపాదకీయం

## పేదరికం తగ్గిందా? లెక్కల్లోనే తగ్గించారా?

ప్రపంచబ్యాంక్ తాజాగా విడుదల చేసిన పేదరిక అంచనాలు దేశంలో మరోసారి రాజకీయ చర్చకుతెరలేపాయి. 2011లో భారతదేశ జనాభాలో 27.1 శాతం మంది అత్యంతపేదరికంలో ఉండగా, 2022-23, 2023-24 సంవత్సరాల్లో నిర్వహించిన జాతీయ శాంపిల్ సర్వే ఆధారంగాఆ సంఖ్య 2.6 శాతానికి పడిపోయినట్లు ప్రపంచ బ్యాంక్ ప్రకటించింది.ఇదే సర్వే ఆధారంగా దేశంలో అత్యంత పేదరికం 5 శాతానికితగ్గిపోయిందని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గతంలో ప్రకటించుకుంది. ఇప్పుడు ప్రపంచబ్యాంక్ అంచనా అంతకంటే తక్కువగా ఉండటంతో ప్రభుత్వం తన విజయగాథను మరింత ఘనంగాప్రచారం చేసుకుంటోంది. కేవలం గణాంకాలు తగ్గాయని చెప్పడం ద్వారాప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని నిర్ధారించలేం. పేదరికాన్ని కొలిచేవిధానంలోనే లోపాలుంటే, ఆలెక్కల ఆధారంగా సాధించే విజయాల ప్రకటనలు వాస్తవాలను ప్రతిబింబించలేవు.ప్రపంచ బ్యాంక్ అంచనాల్లో ప్రధానమైన సమస్య 2011లో అనుసరించిన సర్వేపద్ధతికి, 2022-23, 2023-24లో అనుసరించిన పద్ధతికి మధ్య ఉన్నతేడా. 2011లో ఒక కుటుంబం వినియోగవ్యయాన్ని నమోదు చేయడానికి సర్వే సిబ్బంది ఆ ఇంటిని ఒక్కసారి మాత్రమేసందర్శించేవారు.

సర్వే పద్ధతులే భిన్నంగాఉన్నప్పుడు, వాటిఆధారంగా వచ్చిన గణాంకాలను నేరుగా పోల్చి పేదరికం భారీగా తగ్గిపోయిందని ప్రకటించడంశాస్త్రీయమైన పద్ధతి కాదు పోల్చదగిన ప్రమాణాలు లేకుండా చేసే పోలికలు వాస్తవపరిస్థితులపై తప్పుడు అభిప్రాయాన్ని కలిగిస్తాయి. కేవలం ఖర్చు పెరిగిందనే కారణంతో అతడి ఆర్థిక స్థితి మెరుగుపడిందని ఎలా నిర్ధారించగలం?సాధారణంగాపేదరికాన్ని అంచనా వేసేటప్పుడు ఒక నిర్దిష్ట సంవత్సరంలోని ధరలతో మరో సంవత్సరంలోనివినియోగ వ్యయాన్ని పోల్చడానికి ధరల సూచీ ఆధారంగా పాత ధరలను సవరించి పేదరిక రేఖనునిర్ణయిస్తారు. .కానీరెండు కాలాల్లో వినియోగించే వస్తువులు, సేవల స్వభావమేమారిపోయినప్పుడు ధరల సవరణ ఒక్కటే సరిపోదు. 2011లో అందుబాటులో ఉన్నవస్తువులు, సేవలు2024లో అందుబాటులో ఉండకపోవచ్చు. వాటి స్థానంలో కొత్తవస్తువులు, సేవలువచ్చి ఉండవచ్చు. ఈ మార్పుల వెనుక ప్రజల కొనుగోలు శక్తి పెరుగుదల ఉందా? లేక ప్రభుత్వ బాధ్యతలనుంచి ఉపసంహరణ వల్ల ప్రజలపై అదనపు భారం పడిందా? అన్నదిపరిశీలించకుండా వినియోగ వ్యయం ఆధారంగా పేదరికం తగ్గిందని చెప్పడం సరికాదు.ఈసమస్యను అర్థం చేసుకోవడానికి వైద్య రంగాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చు. 2011లో ప్రభుత్వఆసుపత్రుల్లో ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు పొందిన ఒక కుటుంబం,2024 నాటికిప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రైవేటు ఆసుపత్రులనుఆశ్రయించాల్సి వచ్చిందనుకుందాం. దీంతోఆ కుటుంబ వైద్య ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. ఆ ఖర్చుల కోసం అప్పులు కూడా చేయాల్సిరావచ్చు. ఈ పరిస్థితిలో ఆ కుటుంబం ఆర్థికంగా మరింత బలహీనపడినట్టే కదా! కానీవినియోగ వ్యయం పెరిగిందనే ప్రాతిపదికన లెక్కలు వేస్తే, ఆ కుటుంబం పేదరికంనుంచి బయటపడినట్టు కనిపించవచ్చు.ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోవడం వల్ల ప్రజలజేబులపై పడుతున్న భారాన్ని అభివృద్ధికి సూచికగా పరిగణించలేం.ప్రజల జీవనప్రమాణాలను అంచనా వేయాలంటే వారి ఖర్చుల పెరుగుదలతో పాటు ఆ ఖర్చులు ఎందుకు పెరిగాయోకూడా పరిశీలించాలి. పేదరికం తగ్గిందనిచెప్పడానికి కేవలం వినియోగ వ్యయం పెరిగిందనే గణాంకం సరిపోదు. ప్రజలకు పోషకాహారంఅందుబాటులో ఉందా? నాణ్యమైనవిద్య, వైద్యంప్రభుత్వ రంగంలో అందుతున్నాయా? ఉపాధి, ఆదాయ భద్రత పెరిగాయా? అప్పుల భారం తగ్గిందా? ప్రాథమిక అవసరాల కోసంకుటుంబాలు తమ ఆదాయంలో ఎంత ఖర్చు చేస్తున్నాయి? వంటి అంశాలను కూడాపరిశీలించాలి.ప్రజలజీవన పరిస్థితులు మెరుగుపడకుండా, ప్రభుత్వ సేవలు తగ్గిపోయి,ప్రైవేటు ఖర్చులుపెరిగి,అప్పులభారం అధికమవుతుంటే పేదరికం తగ్గిందని ప్రకటించడం గణాంకాల గారడీ తప్ప మరొకటి కాదు.ప్రపంచబ్యాంక్ అంచనాలను గుడ్డిగా అంగీకరించడమో, ప్రభుత్వ ప్రచారాన్నివిజయంగా కీర్తించడమో కాకుండా వాటి వెనుక ఉన్న లెక్కింపు పద్ధతులను విమర్శనాత్మకంగా పరిశీలించాలి.

### రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ఉత్సవం.. జీవితానుభవాల సప్తవర్ణ కవితా సౌరభం

**వ్యక్తి ఒకడే.. పార్శ్వాలు అనేకం!**
**కలం ఒకటే.. భావాలు అనేకం!**

ప్రయాణం ఒకటే.. గమ్యాలు అనేకం!ఇదే పెద్దిరెడ్డి గణేష్ సృజనాత్మక వ్యక్తిత్వం.సాహిత్యాన్ని శ్వాసగా, కళలను అభిరుచిగా, నిర్వహణను బాధ్యతగా, సమాజాన్ని కార్యక్షేత్రంగా చేసుకొని ముందుకు సాగుతున్న పెద్దిరెడ్డి గణేష్ బహుముఖ ప్రజ్ఞకు నిలువెత్తు నిదర్శనం.పెద్దిరెడ్డి గణేష్ కవిగా, కళారంగ నిర్వాహకుడిగా, సాహితీ నాయకుడిగా బహుముఖ ప్రజ్ఞను చాటుకుంటున్నారు. 'ఘనగాత్రం', 'మా ఊరు', 'అసురస్వరం', 'ఉత్సవం' వంటి కవితా సంపుటాలతో తన సృజనాత్మకతను ఆవిష్కరించారు. కవిత్వం అంటే కేవలం పదాల కూర్పు కాదు. అది మనసు పొరల్లో దాగిన అనుభూతులకు అక్షరరూపం. కాలం మనిషిపై వేసిన ముద్రలు, అనుబంధాలు మిగిల్చిన జ్ఞాపకాలు, ప్రకృతి పలికించే జీవన సందేశాలు, సమాజంలోని నిశ్శబ్ద వేదనలు, మనిషి అంతరంగంలో నిరంతరం జరిగే సంఘర్షణలు కవిత్వానికి ముడిసరుకులవుతాయి. అటువంటి అనుభవాల సమాహారంగా ఇక్కడ పరిచయమైన కవితలు పాఠకుడిని భిన్నమైన భావలోకాలలోకి తీసుకెళ్తాయి. ఒక్కో కవిత ఒక్కో జీవన పార్శ్వాన్ని ఆవిష్కరిస్తూ, మనిషి జీవితాన్ని కొత్త కోణంలో దర్శించేలా చేస్తుంది.ఈ కవితల్లో ప్రధానంగా కనిపించే ప్రత్యేకత అనుభూతిని అలంకారాల వెనుక దాచకుండా, సహజమైన ప్రతీకలతో, సరళమైన పదచిత్రాలతో ఆవిష్కరించడం.వ్యక్తిగత అనుభవం సామూహిక అనుభూతిగా మారడం, ఒక చిన్న సంఘటన జీవిత సత్యాన్ని ప్రతిబింబించడం, ప్రకృతి దృశ్యం మానవ మనస్తత్వానికి ప్రతిరూపంగా నిలవడం ఈ కవితలలోని




అంతరార్థం."నీ ఆటుపోటు జీవన ప్రవంతి ప్రతి మలుపులోనూ నేనున్నా/ నా అలుకు సొలుపు బ్రతుకు పోరాటం ప్రతి గెలుపులో నీవు వున్నావ్"\"నేనెక్కిన వేలాది వేదికల సౌరభ చంద్రికల వెనుక/ ఎవరికీ కనిపించని నిలువెత్తు నేపథ్యమవనిక నీవే"

వేదికపై నిలిచిన వ్యక్తి కీర్తి పొందుతాడు. కానీ ఆ వేదికకు చేరుకునే ప్రయాణంలో ఎన్నో కష్టాలను భరించిన వ్యక్తిమాత్రం తెరవెనుకే ఉండిపోతాడు. ఆ కనిపించని వ్యక్తిత్వానికి కవి అక్షర నివాళి అర్పిస్తున్నాడు. చివరగా "సప్త వర్ణ జ్ఞాపకాలు నీవే" అనడం ద్వారా అనుబంధాన్ని జీవితంలోని అన్ని రంగులతో ముడిపెట్టాడు. ఇది కేవలం ప్రేమ కవిత కాదు; కృతజ్ఞతాభావంతో నిండిన జీవిత సహచర్యపు కవిత."ఆకు రాలిన కాలాన్ని/ అగ్ని రేపిన గాయాలు తలుచుకుని/ అంతరించిపోతుందా అడవి"\"చైత్రం చేరువ కాగానే/ లేత పచ్చని కొమ్మల చివర/ పూత కొచ్చిన కూల పెదవులతో పలకరించడం/ ఒక ఉత్సవ.

ఈ కవిత ప్రకృతి వర్ణనకే పరిమితం కాదు.మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టాలు, అవమానాలు, వైఫల్యాలు శాశ్వతం కావని చెబుతుంది. కాలం మారుతుంది. గాయాలు మానుతాయి. కొత్త ఆశలు చిగురిస్తాయి. ప్రకృతిలోని పునరుజ్జీవన ప్రక్రియను మానవ జీవితానికి అన్వయించడం ద్వారా కవి ఆశావాద జీవన సందేశాన్ని అందించాడు."మంచినీళ్ళ చెరువుగట్టును/ కడవ నెత్తికెత్తుకుని/ ఎదురొచ్చిన నానమ్మ నన్ను చూసి/ ఎన్నాళ్లకు గుర్తొచ్చామా/ దొంగ కుంక అంటూ/ బుగ్గ మీద పొడిచింది"\"కడవ నుండి కారాయో/ ముడతలపడ్డ చెంపలు/ పంట కాల్వ లయ్యాయి."కడవలోని నీళ్లు కారాయా? లేక నానమ్మ ముడతలపడ్డ చెంపల నుంచి కన్నీళ్లు జారాయా? అన్న భావసందిగ్ధతను కవి సృష్టించాడు.నిజానికి ఆ కన్నీళ్లు ఆనందానివి, ఆప్యాయతకు ప్రతీకలు,మనవడిని చూసిన ఆనందంలో ఉబికివచ్చిన అనురాగపు జలధారలు.ఈ కవితలో నానమ్మ ఒక వ్యక్తి మాత్రమే కాదు; కనుమరుగవుతున్న గ్రామీణ కుటుంబ అనుబంధాలకు ప్రతీకగా నిలుస్తుంది."అవి సెలవుల తరువాత మొదటి రోజు/ కొత్త ఉత్సాహంతో మోగే బడిగంటలు/ మధ్యతరగతి మనుషుల నిద్ర రాని రాత్రుల్లా/ చాలా ముందుగానే భయం భయంగా మోగుతాయి."ఒక చిన్న బడిగంట శబ్దంలో ఇంతటి సామాజిక వాస్తవికతను వినిపించడం కవిలోని పరిశీలనా శక్తికి నిదర్శనం. విద్యా వ్యవస్థలోని అసమానతలను, తల్లిదండ్రుల మౌన వేదనలను పాఠకుడి ముందుంచిన కవితగా దీన్ని చూడవచ్చు."ఆకాశంలో ఎన్ని చుక్కలైనా ఉండని/ ఊడ్చి పారేయటానికి/ ఒక్క అక్షరంచాలు/ దిక్కులేని ఆకాశం."\ఒక్క అక్షరం సమాజంలోని అబద్ధాలను కూల్చగలదు. ఒక్క పదం మనిషి ఆలోచనా ప్రపంచాన్ని మార్చగలదు. ఒక్క వాక్యం చరిత్రను మలుపు తిప్పగలదు.అయితే "దిక్కులేని ఆకాశం" అనే ప్రయోగం కవితకు మరో తాత్విక కోణాన్ని అందిస్తుంది.అనంతంగా కనిపించే ప్రపంచంలో మనిషి ఆలోచనలకు దిశ లేకపోవడాన్ని కూడా ఇది సూచించవచ్చు. అక్షరం ఆ దిశను అన్వేషించే సాధనంగా నిలుస్తుంది."దూరంగా తాటి గుబురులో ఓ కోయిల/ ఉండుండి ఓ విషాదాన్ని పాడుతుంది/ పక్ష భాష నాకు రాకపోయినా/ సందేశం మాత్రం సరిగానే అందింది/ ఓ మబ్బు పట్టిన ఉదయం."/"పక్ష భాష నాకు రాకపోయినా/ సందేశం మాత్రం సరిగానే అందింది"మబ్బు పట్టిన ఉదయం కేవలం వాతావరణ పరిస్థితి కాదు. అది కవి మనసులోని దిగులు, ఏదో తెలియని ఆవేదనకు ప్రతీకగా కనిపిస్తుంది. బాహ్య ప్రకృతి, అంతరంగ ప్రకృతి ఒకే భావస్థితిలో కలిసిపోవడం ఈ కవితలోని విశిష్టత."నీకు గుండె ఉండటం ముఖ్యం/ లేకపోతే కవిత్వం ఎట్లా రాస్తావ్"\"కలత చెందే దృశ్యం కంట పడితే/ గుండె బరువై నిండు చేరువై"\"ఎప్పుడైనా గుండె కోత పెడితే దానిమ్మ గింజల్లా/ ఇవన్నీ జలజలా రాలి పడతాయేమో అనుకునేవాన్ని."గుండె కోత అంటే కేవలం వ్యక్తిగత బాధ కాదు. అనుభవాలన్నీ ఒక్కసారిగా అక్షరాలుగా మారే అంతరంగ ప్రక్రియ.కవిత్వం అనేది మేధస్సు చేసే విన్యాసం మాత్రమే కాదు, హృదయం చేసే స్పందన అని కవి స్పష్టం చేస్తున్నాడు."గతంలోని గాయాల్ని రేపుతూ/ రేపటిని కలగంటూ ప్రస్తుతంలో/ అప్రస్తుత ఆలోచనల పరంపరను/ నీ ముందు పరుస్తోంది ఎవరు? అంతర్వాణి."అంతర్వాణి అంటే మనిషి లోపల వినిపించే స్వరం. అది మనల్ని ప్రశ్నిస్తుంది, హెచ్చరిస్తుంది, ఓదారుస్తుంది, కొన్నిసార్లు మనల్ని మనమే ఎదుర్కొనేలా చేస్తుంది."ప్రతి ఉదయం నేను నిద్ర లేవగానే తెలుస్తూనే ఉంది/ నేను ఉన్నాను గాని మొత్తంగా కాదని/ నాలో కొంత.. రోజు రోజుకు ఒకింత/ తరిగిపోతున్న విషయం తెలుస్తూనే ఉంది చరమాంకమ్."

ప్రతి ఉదయం నిద్రలేవడం అనేది సాధారణమైన జీవన ప్రక్రియ. కానీ కవి ఆ సాధారణ అనుభవంలోనే ఒక అసాధారణమైన జీవిత సత్యాన్ని గుర్తిస్తున్నాడు. మనిషి జీవించి ఉన్నప్పటికీ తనలోని ఏదో ఒక భాగాన్ని కోల్పోతూ ఉంటాడు."నేను ఉన్నాను గాని మొత్తంగా కాదని" అనే వాక్యం అస్తిత్వవాద దృక్పథానికి దగ్గరగా ఉంది. మనిషి తనలో తానే సంపూర్ణంగా లేననే భావనను ఇది ప్రతిబింబిస్తుంది.ఇక్కడ చరమాంకం అంటే కేవలం జీవిత ముగింపు మాత్రమే కాదు. కాలగమనంలో మనిషిలోని అనేక రూపాలు, అనుభూతులు, ఆశయాలు క్రమంగా ముగిసిపోతున్నాయనే తాత్విక సూచన కూడా.మొత్తంగా మనిషిని చదివించే కవిత్వం.. మనసును పలకరించే అక్షరాలు! కవిత్వం జీవితాన్ని ప్రతిబింబించడమే కాదు, జీవితాన్ని అర్థం చేసుకునే దృష్టిని కూడా అందించాలి. ఈ కవితలు ఆ రెండు లక్షణాలనూ కలిగి ఉన్నాయి. ఒకచోట జీవిత సహచర్యంలోని నిశ్శబ్ద త్యాగాన్ని గుర్తిస్తే, మరోచోట ప్రకృతి పునర్జన్మలో మానవ ఆశావాదాన్ని దర్శిస్తాయి. అక్షరం అనుభూతిగా మారినప్పుడు కవిత్వం పుడుతుంది.అనుభూతి ఆలోచనగా పరిణమించినప్పుడే మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టాలు, అవమానాలు, వైఫల్యాలు శాశ్వతం కావని చెబుతుంది. కాలం మారుతుంది. గాయాలు మానుతాయి. కొత్త ఆశలు చిగురిస్తాయి.

నప్పుడు తాత్వికత ఆవిర్భవిస్తుంది. ఆ తాత్వికత మనిషిని ఆత్మపరిశీలన వైపు నడిపించినప్పుడు సాహిత్యం తన సార్థకతను నిరూపించుకుంటుంది. ఈ కవితలు ఆ దిశగా సాగిన సృజనాత్మక ప్రయాణానికి అద్దం పడుతున్నాయి.పెద్దిరెడ్డి గణేష్ రచించిన 'ఉత్సవం' కవితా సంకలనం కథా సౌందర్యాన్ని, వాస్తవికతను రంగుల కలనేతగా అల్లుకున్న అక్షర చిత్రమాలిక.



డా. పూసపాటి వేదాద్రి
9912197694

# అప్పుల ఊబిలో మధ్యతరగతి కుటుంబాలు

ఆర్థికాభివృద్ధి అంటే కేవలం దేశ స్థూల జాతీయోత్పత్తి పెరగడం, పారిశ్రామిక రంగం విస్తరించడం,సంపద సృష్టిజరగడం మాత్రమే కాదు.. సామాన్య కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటం, ఆదాయానికి తగినట్లు ఖర్చులు ఉండటం, భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేసుకోగలగడం కూడా. కానీ నేటి సమాజంలో మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని పరిశీలిస్తే ఒక విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. ఆదాయం పెరుగుతున్నప్పటికీ ఆర్థిక భద్రత మాత్రం ప్రశ్నార్థకంగా మారుతోంది. నెలవారీ జీతం చేతికి అందకముందే ఈఎంఐలు, ఇంటి అద్దె, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలు కుటుంబ బడ్జెట్‌ను చుట్టుముడుతున్నాయి. అవసరాలకు, ఆకాంక్షలకు మధ్య సమతుల్యత సాధించలేక అనేక కుటుంబాలు అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఒకప్పుడు అప్పు అంటే అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే తీసుకునే ఆర్థిక సహాయం. ఇల్లు నిర్మించుకోవడం,వ్యవసాయ అవసరాలు తీర్చుకోవడం, పిల్లల ఉన్నత చదువులు వంటి ముఖ్యమైన లక్ష్యాల కోసం రుణాలు తీసుకునేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. స్మార్ట్‌ఫోన్ కొనుగోలు నుంచి ద్విచక్ర వాహనం, కారు, గృహోపకరణాల వరకు ప్రతిదీ వాయిదాల పద్ధతిలో అందుబాటులోకి రావడంతో అప్పు తీసుకోవడం సాధారణ వ్యవహారంగా మారింది. క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు, తక్షణ రుణ యాప్‌లు ప్రజల ఖర్చు చేసే సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు కనిపిస్తున్నా, మరోవైపు భవిష్యత్తు ఆదాయాన్ని ముందుగానే ఖర్చు చేసే పరిస్థితిని సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా యువతలో తక్షణ అవసరాల కోసం రుణాలు తీసుకునే ధోరణి ఆందోళన కలిగిస్తోంది.

ఈ పరిస్థితిపై భారతీయ రిజర్వ్ బ్యాంకు విడుదల చేసిన తాజా ఆర్థిక స్థిరత్వ నివేదికలోని గణాంకాలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడిస్తున్నాయి. 2025 సెప్టెంబరు చివరి నాటికి దేశంలో కుటుంబాల మొత్తం రుణభారం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 45.5 శాతానికి చేరింది. 2026 మార్చి నాటికి కుటుంబాల మొత్తం రుణాల్లో గృహేతర రిటైల్ రుణాల వాటా 58.4 శాతంగా నమోదైంది. వినియోగ అవసరాల కోసం తీసుకుంటున్న రుణాలు కుటుంబాల మొత్తం అప్పుల్లో దాదాపు సగం వరకు ఉన్నట్లు ఆర్‌బీఐ విశ్లేషణ పేర్కొంది. అంటే ఇల్లు, ఆస్తుల సృష్టికోసం మాత్రమే కాకుండా రోజువారీ వినియోగం, వ్యక్తిగత అవసరాల కోసం కూడా కుటుంబాలు రుణాలపై ఆధారపడుతున్నాయన్నది స్పష్టమవుతోంది. అయితే దేశంలో కుటుంబాల రుణభారం ఇతర అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోలిస్తే ఇంకా తక్కువ స్థాయిలోనే ఉందన్న అంశాన్ని కూడా విస్మరించకూడదు.

మరోవైపు పొదుపు ధోరణులు కూడా ఆర్థిక భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్‌బీఐ 202526 వార్షిక నివేదిక ప్రకారం, 202425లో కుటుంబాల స్థూల ఆర్థిక పొదుపు జాతీయ స్థూల పునర్వినియోగ ఆదాయంలో 11.8 శాతంగా నమోదైంది. అంతకుముందు ఏడాది ఇది 12.1 శాతంగా ఉంది.అయితే ఇదే సమయంలో కుటుంబాల నికర ఆర్థిక పొదుపు 7 శాతానికి పెరిగింది. కుటుంబాల ఆర్థిక బాధ్యతలు తగ్గడం ఇందుకు దోహదపడింది. ఈ గణాంకాలు ఒకవైపు ఆర్థిక క్రమశిక్షణకు అవకాశం ఉన్నట్లు సూచిస్తున్నప్పటికీ, మరోవైపు పొదుపును నిరంతరం కొనసాగించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తున్నాయి.

ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలపై జీవన వ్యయాల భారం అధికంగా ఉంటోంది. పిల్లల విద్య, ప్రైవేటు వైద్యం, ఇంటి అద్దె, రవాణా, విద్యుత్ బిల్లులు వంటి ఖర్చులు ప్రతి నెలా తప్పనిసరిగా భరించాల్సినవే. ఆదాయం పెరిగినప్పటికీ అదే స్థాయిలో ఖర్చులు కూడా పెరుగుతుండటంతో భవిష్యత్తు కోసం డబ్బు దాచుకోవడం కష్టమవుతోంది. ఉద్యోగం కోల్పోవడం, అనారోగ్యం, కుటుంబంలో అనుకోని అవసరాలు ఎదురైనప్పుడు అత్యవసర నిధులు లేకపోవడం మరింత ఇబ్బందులకు దారితీస్తోంది. ఒక రుణాన్ని తీర్చడానికి మరో రుణం తీసుకునే దుస్థితి ఏర్పడితే కుటుంబ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది.

ఈ నేపథ్యంలో తక్షణ రుణ యాప్‌ల వ్యవహారం మరింత ఆందోళన కలిగిస్తోంది. కొన్ని అక్రమ రుణ యాప్‌లు సులభంగా అప్పులు ఇస్తామంటూ ప్రజలను ఆకర్షించి, అధిక వడ్డీలు, దాచిన రుసుములు, వేధింపులతో ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రుణం తీసుకునే ముందు వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఛార్జీలు, తిరిగి చెల్లించే గడువు, ఆలస్య రుసుముల గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఆర్‌బీఐ నియంత్రణలో ఉన్న బ్యాంకులు, గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థల నుంచే రుణాలు తీసుకోవడం సురక్షితం. అక్రమ డిజిటల్ రుణ యాప్‌లపై కఠినమైన పర్యవేక్షణ ఉండాలి. ప్రజలకు ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించడంలో బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు మరింత చొరవ చూపాలి. అప్పుల సమస్యకు పరిష్కారం కేవలం రుణాలు తీసుకోవద్దని చెప్పడంలో లేదు. అవసరమైన రుణాలను ఉత్పాదక పెట్టుబడులుగా మలుచుకోవడం, అనవసర ఖర్చులను నియంత్రించడం, ఆదాయంలో కొంత భాగాన్ని తప్పనిసరిగా పొదుపు చేయడం వంటి ఆర్థిక క్రమశిక్షణ అవసరం. ప్రతి కుటుంబం కనీసం మూడు నుంచి ఆరు నెలల అవసరాలకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవాలి. బీమా, పెన్షన్, చిన్న పొదుపు పథకాలపై అవగాహన పెంచుకోవాలి. ముఖ్యంగా యువతకు పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతను బోధించాలి. సంపాదన, పొదుపు, పెట్టుబడి, రుణ నిర్వహణ వంటి అంశాలపై ప్రాథమిక అవగాహన ఉంటే భవిష్యత్తులో అనేక ఆర్థిక సమస్యలను నివారించవచ్చు.

ప్రభుత్వం కూడా ఈ విషయంలో తన బాధ్యతను గుర్తించాలి. ఉపాధి అవకాశాల పెంపు, నాణ్యమైన ప్రభుత్వ విద్య, అందుబాటులో వైద్య సేవలు, సామాన్యులకు అనుకూలమైన గృహ నిర్మాణ పథకాలు మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించగలవు. బ్యాంకులు రుణాల మంజూరులో పారదర్శకత పాటించడంతో పాటు రుణగ్రహీతల తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేయాలి. కేవలం రుణాల పంపిణీ పెరగడమే ఆర్థికాభివృద్ధికి కొలమానం కాకూడదు. ప్రజల ఆర్థిక స్థిరత్వం కూడా అంతే ముఖ్యమైనది.దేశ ఆర్థిక వ్యవస్థ బలపడాలంటే కుటుంబ ఆర్థిక వ్యవస్థలు కూడా బలంగా ఉండాలి. అప్పు తీసుకోవడం తప్పు కాదు.. కానీ తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని మించి అప్పులు చేయడం ప్రమాదకరం. ఆదాయానికి మించి ఆకాంక్షలు పెరిగినప్పుడు ఆర్థిక స్వేచ్ఛ క్రమంగా అప్పుల బానిసత్వంగా మారుతుంది. అభివృద్ధి అంటే అప్పుల ఆధారంగా విలాసవంతమైన జీవితం గడపడం కాదు.. అప్పుల ఒత్తిడి లేకుండా గౌరవంగా, భద్రంగా జీవించగలగడం.మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భద్రతకు భరోసా కల్పించినప్పుడే నిజమైన ఆర్థిక ప్రగతికి అర్థం చేకూరుతుంది.



తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి
9948439565

# ప్రథమ స్వాతంత్ర్య సమర యోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు సవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. ఉత్తర, మధ్య భారత దేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది.

1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు,వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు.

ఉత్తర భారత దేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది. భారత దేశంలోని బ్రిటిష్ పరిపాలనలో ఝాన్సీ కీ రాణి గ ప్రసిద్ధికెక్కినది.1857 లో భారత దేశ తిరుగుబాటు దార్లలో ముఖ్యమైన వాళ్ళలో ఆమె ముఖ్యమైనది.ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక. ఆమె 1828వ సంవత్సరం నవంబరు 19 న మహారాష్ట్ర కు



చెందిన సతారలో ఒక కర్హాడీ బ్రాహ్మణుల వంశంలో వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమీ నాడు జన్మించింది. లక్ష్మీబాయికి 13 ఏళ్ళ వయసు లోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైంది. దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది. 1851లో లక్ష్మీబాయికి ఒక కుమారుడు జన్మించాడు. అయితే ఆ పిల్లవాడు నాలుగు నెలల వయసులోనే కన్ను మూశాడు. 1853 లో గంగాధర రావుకు అనారోగ్యం సోకింది. వేరే బిడ్డను ఎవరినైనా దత్తత తీసుకోమని అందరూ సలహా ఇచ్చారు. దాంతో ఆయనకు దూరపు బందువైన వాసుదేవ నేవల్కర్ కుమారుడైన దామో




# జాతీయం-అంతర్జాతీయం



## సాంకేతిక అంతరాయాలపై శత్రు ప్రమేయానికి ఆధారం లేదు

- ఫెడరల్ అధికారులు సాధారణ ప్యాచ్‌లు, పాత హార్డ్‌వేర్‌ను కారణంగా చూపారు
- రూబియో: శత్రు శక్తులతో ముడిపెట్టే ఆధారం లేదు
- జెఫ్రీస్, సెనేట్ రిపబ్లికన్లు క్యాపిటల్ హిల్ బ్రీఫింగ్ కోరుతున్నారు



అమెరికాలో గత వారం రోజుల్లో వరుసగా అనేక సాంకేతిక అంతరాయాలు సంభవించాయి. ఇవి విమాన ప్రయాణం, బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలు, క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆన్‌లైన్ కోర్టు వ్యవస్థలను ప్రభావితం చేశాయి. ఒకేసారి జరిగిన ఈ అంతరాయాలు ఏఐ సంబంధిత సమస్యలా, లేక దేశ కీలక డిజిటల్ మౌలిక వసతులపై సైబర్ దాడా అనే ప్రశ్నలను లేవనెత్తాయి. అయితే ఫెడరల్ అధికారులు ఈ వైఫల్యాలలో ఎక్కువ భాగం సాధారణ సాఫ్ట్‌వేర్ ప్యాచ్‌లు, పాత హార్డ్‌వేర్ వల్ల సంభవించినట్లు ధృవీకరించారు. స్టేట్ సెక్రటరీ మార్కో రూబియో మంగళవారం మాట్లాడుతూ, ఈ సంఘటనలను శత్రు శక్తులతో ముడిపెట్టే ఆధారం ఏదీ లేదని నిఘా సంస్థలు గుర్తించాయని చెప్పారు. ట్రంప్ పరిపాలన భరోసాలు ఇచ్చినప్పటికీ, ఈ అంతరాయాల భారీ స్థాయి క్యాపిటల్ హిల్ బ్రీఫింగ్‌ల కోసం ద్వైపాక్షిక డిమాండ్లకు దారితీసింది. హౌస్ మైనారిటీ లీడర్ హకీమ్ జెఫ్రీస్, సెనేట్ రిపబ్లికన్లు సాధారణ నిర్వహణ పనులు జాతీయ భద్రతకు, వినియోగదారుల మౌలిక వసతులకు ఒకేసారి అంతరాయం ఎలా కలిగించాయో సమాధానాలు కోరుతున్నారు. కంపెనీలు, ప్రభుత్వ సంస్థలు, విమానయాన సంస్థలు, ఆర్థిక సంస్థలు ప్రభావితమయ్యాయి. హానికరమైన చర్య ఏదీ లేదని మైక్రోసాఫ్ట్ తెలిపింది. తరువాత, చాలా నెలలుగా ఉన్న ఒక గుప్త సాఫ్ట్‌వేర్ లోపం, ట్రాఫిక్ ఫెయిలోవర్, సర్వర్ సామర్థ్యం తగ్గడం కలిసి నెట్‌వర్క్ గేట్‌వేలను ముంచెత్తాయని కంపెనీ మూల కారణంగా గుర్తించింది. ఆ రౌటర్ ఒకేసారి ఎక్కువ కనెక్షన్ సిగ్నల్స్ పంపడం మొదలుపెట్టడంతో నెట్‌వర్క్ ఓవర్‌లోడ్ అయి, విమాన ట్రాఫిక్ కంట్రోలర్ల కమ్యూనికేషన్ సామర్థ్యానికి ఆటంకం కలిగింది. సమీక్షలో మూల కారణంగా తేలిన ఆర్కాన్సాస్, టెక్సాస్‌లోని రౌటర్లను అధికారులు వేరు చేశారు. ఆ తర్వాత ఎఫ్ఏఏ దేశవ్యాప్తంగా ఉన్న టెలికమ్యూనికేషన్ కేంద్రాల్లో కొత్త రౌటర్ల ఏర్పాటును నిలిపివేసింది. వర్క్‌డే కస్టమర్ సంస్థల్లోని కొంతమంది ఉద్యోగులు లాగిన్ కాలేకపోయారు. వారి హెచ్ఆర్ పోర్టల్‌కు బదులుగా నిర్వహణ పేజీ కనిపించింది. ఆ పరీక్షలో డీఆర్ సైట్‌లోని సేవలు అకస్మాత్తుగా ప్రొడక్షన్ డేటాబేస్‌లతో అనుసంధానమయ్యాయి. డేటాను రక్షించేందుకు కంపెనీ క్లయింట్ యాక్సెస్‌ను నిలిపివేసింది. ఇది సైబర్ దాడి అని సూచించే ఆధారం లేదని, భద్రతా పరీక్షలోనే ఏర్పడిన వైఫల్యమని నివేదిక పేర్కొంది. అమెరికాలోని అతిపెద్ద బ్యాంకు జేపీమోర్గాన్ చేజ్‌లో ఆన్ ప్రిమైసెస్ హార్డ్‌వేర్ లోపం వల్ల లావాదేవీల ప్రాసెసింగ్ ఆలస్యమైంది. ఖాతాదారులు ఆలస్యమైన బదిలీలు, విఫలమైన లాగిన్‌లు, మొబైల్ బ్యాంకింగ్ ఇబ్బందుల గురించి ఫిర్యాదు చేశారు. ఈ అడ్డంకి కారణంగా బ్యాంక్ ఆఫ్ అమెరికా, వెల్స్ ఫార్గో, యూఎస్ బ్యాంక్ ఖాతాదారులకు కూడా బదిలీ లోపాలు ఎదురయ్యాయి. నివేదికల ప్రకారం, జేపీమోర్గాన్ చేజ్ సోమవారం రాత్రిల్లా సాంకేతిక సమస్యను పరిష్కరించి సాధారణ లావాదేవీల ప్రాసెసింగ్‌ను తిరిగి ప్రారంభించింది. ఎఫ్ఏఏ గ్రౌండ్ స్టాప్ తర్వాత కొన్ని రోజులకు యునైటెడ్ ఎయిర్‌లైన్స్ మరో సాంకేతిక అంతరాయాన్ని ఎదుర్కొని తన వైపు గ్రౌండ్ స్టాప్ విధించాల్సి వచ్చింది. విమానం బరువును సర్దుబాటు చేయడంలో పైలట్లకు సహాయపడే వెబ్ ఆధారిత అప్లికేషన్లలో సమస్య ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. గాలిలో ఉన్న విమానాలు, యునైటెడ్ ఎక్స్‌ప్రెస్ ప్రాంతీయ నెట్‌వర్క్ విమానాలు ప్రభావితం కాలేదని సంస్థ తెలిపింది. ఇది సైబర్ భద్రతకు సంబంధించిన సమస్య అని సూచించే ఆధారం లేదని కూడా పేర్కొంది. మంగళవారం ఉదయం జాతీయ భద్రతా సంస్థ ఎన్ఎస్ఏ అంతర్గత కమ్యూనికేషన్ వ్యవస్థ కనీసం పాక్షికంగా పని చేయలేదు. ఇది సాధారణ సిస్టమ్ ప్యాచింగ్ మాత్రమేనని క్యాపిటల్ హిల్ మూలం ఫాక్స్ న్యూస్‌కు చెప్పింది.

## అజం ఖాన్ బెయిల్‌పై సుప్రీంకోర్టు యథాతథ స్థితి నిరాకరణ



- సుప్రీంకోర్టు ఈడీ అభ్యర్థనను తిరస్కరించింది.
- హైకోర్టు మధ్యంతర బెయిల్‌ను కొనసాగించాలని సూచించింది.
- ఆజం ఖాన్‌ను జైలు గేటు వద్దే ఈడీ మళ్లీ అరెస్టు చేసింది.

సుప్రీంకోర్టు, అజం ఖాన్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వును నిలిపివేయాలన్న ఈడీ మౌఖిక అభ్యర్థనను తిరస్కరించింది. మనీలాండరింగ్ కేసులో మాజీ మంత్రి, సమాజ్‌వాదీ పార్టీ నేత మొహమ్మద్ అజం ఖాన్‌కు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వును తక్షణమే స్తంభింపజేయాలని ఈడీ కోరింది. అయితే, భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈడీ అప్పీలును నవంబర్ 19న అత్యవసరంగా విచారణకు జాబితా చేయడానికి అంగీకరించింది. అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి. రాజు ఈడీ తరఫున ముందస్తు విచారణ కోసం ప్రస్తావించినప్పుడు ఈ మౌఖిక చర్చ జరిగింది. ఈలోగా యథాతథ స్థితి కొనసాగించాలని రాజు కోరినప్పటికీ, అత్యున్నత న్యాయస్థానం అందుకు నిరాకరించింది. జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, "ఆకాశం విరిగిపడదు, ఆయన మధ్యంతర బెయిల్‌పై ఉండనివ్వండి" అని వ్యాఖ్యానించారు. అంతకుముందు, హైకోర్టు నవంబర్ 17న ఇచ్చిన ఉత్తర్వులో ఈడీ అరెస్టును "ఉద్దేశపూర్వకమైనదీ, దురుద్దేశంతో కూడినదీ" అని పేర్కొంది. ఈడీ ఆయనకు లిఖితపూర్వక అరెస్టు కారణాలు ఇవ్వలేదని కోర్టు పేర్కొంది. ఆయన ఒక కేసులో జైలు నుంచి విడుదలైన కొద్దిసేపటికే మరో కేసులో అదుపులోకి తీసుకున్నారని కూడా తెలిపింది. అక్టోబర్ 31న రాంపూర్ జిల్లా జైలు గేటు వద్దే ఈడీ అజం ఖాన్‌ను అరెస్టు చేసింది. డ్యూయల్ పాన్ కార్డు కేసులో ఆయనకు అక్టోబర్ 29న అలహాబాద్ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. హూచీకత్తులు సమర్పించిన తర్వాత అక్టోబర్ 31న ఆయన విడుదలయ్యారు. ఆ సమయంలో, సాయంత్రం 7.10 గంటల ప్రాంతంలో ఈడీ మళ్లీ జైలు గేటు వద్దే ఆయనను అరెస్టు చేసింది. ఆ తర్వాత ట్రయల్ జడ్జి నవంబర్ 1న ఆయనను న్యాయ కస్టడీకి పంపారు. ఈ ధర్మాసనం, ఈడీ అరెస్టు ప్రక్రియను సరిగా పాటించలేదని నిర్ధారించింది. అరెస్టు సమయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(1), మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 19 కింద ఉన్న రక్షణలను ఉల్లంఘించారని అజం ఖాన్ వాదించారు. నవంబర్ 5న సుప్రీంకోర్టు, అక్టోబర్ 31 నాటి అరెస్టును సవాలు చేయాలని ఆయనకు సూచించింది. హైకోర్టు ఈ అంశాన్ని ప్రాధాన్యంగా విచారించాలని కూడా కోరింది. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, న్యాయవాది నిజాం పాషా వాదనలు వినిపించారు. అజం ఖాన్ వయసు 78 సంవత్సరాలని, ఆయన రాంపూర్ నుంచి యూపీ శాసనసభకు పది సార్లు ఎన్నికయ్యారని వారు తెలిపారు. ఆయన మాజీ మంత్రి, యూపీలో ప్రతిపక్ష నేతగా పనిచేశారని, రాజ్యసభ, 17వ లోక్‌సభ సభ్యుడిగా కూడా ఉన్నారని పేర్కొన్నారు. అజం ఖాన్ తరఫు వాదన ప్రకారం, ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష నేతను ఎక్కువ కాలం జైల్లో ఉంచడమే ఈ అరెస్టు ఉద్దేశమని ఆరోపించారు. మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ మేకలు, ఆవులను కూడా నేరాదాయంగా పరిగణిస్తోందని సిబల్ సుప్రీంకోర్టులో వాదించారు.

## ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సీఈఓగా దీపక్ రాజావత్ నియామకం


- ఈ పదవి మార్చి నుంచి ఖాళీగా ఉంది
- దీపక్ రాజావత్ డిసెంబర్ 1 నుంచి సీఈఓగా అమల్లోకి వస్తారు
- దీపక్ రాజావత్ డిసెంబర్ 1 నుంచి సీఈఓ



**న్యూస్ విలేఖరి** ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బుధవారం తన సీఎఫ్ఓ దీపక్ రాజావత్‌ను చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నియామకం డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తుంది. సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. సీఈఓ పదవి ఈ ఏడాది మార్చిలో అలోక్ సింగ్ ఎండీ, సీఈఓ బాధ్యతల నుంచి తప్పుకున్నప్పటి నుంచి ఖాళీగా ఉంది. ఆ తర్వాత ఈ స్థానంలో శాశ్వత నాయకత్వం లేకపోవడం గమనార్హం. ఈ పదవికి రాజావత్ నియామకం ఇప్పుడు ఖరారైంది. నష్టాల్లో ఉన్న ఈ విమానయాన సంస్థ ప్రస్తుతం రోజుకు సుమారు 585 విమానాలను నడుపుతోంది. ఈ విమానాలు దేశీయంగా 48 గమ్యస్థానాలు, అంతర్జాతీయంగా 17 గమ్యస్థానాలను కలుపుతున్నాయి. సంస్థ వద్ద మొత్తం 108 విమానాల ఫ్లీట్ ఉంది. ఈ స్థాయి కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థకు ఆర్థిక, నాయకత్వ బాధ్యతలు కీలకంగా మారాయి. ఇదే సమయంలో కొత్త సీఈఓ నియామకం సంస్థ భవిష్యత్ దిశను నిర్ణయించనుంది. ఈ పరిస్థితుల్లో ఈ నియామకానికి ప్రాధాన్యత పెరిగింది. రాజావత్ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో చేరక ముందు, విస్తారా ఆరంభం నుంచి ఆ సంస్థతో అనుబంధంగా ఉన్నారు. కార్పొరేట్ ప్లానింగ్, విమానాల సేకరణ, ఫైనాన్స్ విభాగాల్లో ఆయన నాయకత్వ బాధ్యతలు నిర్వహించారు. విస్తారాలో ఆయన చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా కూడా పనిచేశారు. విస్తారా టాటా గ్రూప్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ మధ్య ఉమ్మడి సంస్థ. ఈ అనుభవం ఆయనకు విమానయాన రంగంలో విస్తృత అవగాహనను ఇచ్చిందని సంస్థ పేర్కొంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో సీఎఫ్ఓగా చేరినప్పటి నుంచి రాజావత్ సంస్థ ఆర్థిక పునాదులను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన విస్తరణకు, ఎయిర్ ఇండియా గ్రూప్‌లో ఇంటిగ్రేషన్‌కు దోహదపడ్డారని ప్రకటన వివరించింది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ చైర్మన్ నిపున్ అగర్వాల్ ఈ నియామకంపై స్పందించారు. ఆయన రాజావత్ ఆర్థిక నైపుణ్యం, వాణిజ్య అవగాహన, విమానయాన అనుభవాన్ని ప్రశంసించారు. విస్తారా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వృద్ధి ప్రయాణాల్లో ఆయన పనిచేసిన అనుభవాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఇది సంస్థ పరివర్తన ప్రాధాన్యతలను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుందని అగర్వాల్ అన్నారు. ఈ నియామకం ఎయిర్ ఇండియా గ్రూప్ ఖర్చులు తగ్గించుకుని, కార్యకలాపాలను బలోపేతం చేసుకునే ప్రయత్నాల సమయంలో వచ్చింది. ఎదురవుతున్న అనేక సవాళ్ల మధ్య ఈ మార్పులు జరుగుతున్నాయి. రాజావత్ మాట్లాడుతూ, టాటా గ్రూప్ విమానయాన వ్యవస్థలో భాగంగా విస్తారా, ఇప్పుడు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ద్వారా భారత విమానయాన రంగం గత దశాబ్దంలో మారిన తీరును ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బలమైన ఊపును సాధించిందని, నెట్‌వర్క్, ఫ్లీట్ విస్తరణ కొనసాగుతోందని ఆయన తెలిపారు. సంస్థకు ప్రత్యేకమైన విలువ ప్రతిపాదన కూడా ఉందని ఆయన వివరించారు. ఇదే సమయంలో ఎయిర్ ఇండియా సీఈఓ, ఎండీ టెవోల్డ్ గెబ్రేమారియం ఇటీవల కీలక ప్రకటనలు చేశారు. నెట్‌వర్క్‌ను పునర్వ్యవస్థీకరించడం, విదేశీ మార్కెట్ వాటాను తిరిగి పొందడం, ఖర్చులు తగ్గించడం, మరిన్ని వైడ్‌బాడీ విమానాలు ఆర్డర్ చేయడం ఆయన ప్రణాళికల్లో ఉన్నాయి. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కలిసి పనిచేసి సామర్థ్యం, సమన్వయం పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఉమ్మడి కార్పొరేట్ విధులను కూడా సమన్వయం చేయాలనే యోచన ఉందని ఆయన పేర్కొన్నారు. ఫుల్‌సర్వీస్ వైడ్‌బాడీ కార్యకలాపాల్లో అవకాశాలు చాలా పెద్దవని టెవోల్డ్ అన్నారు. ఈ విభాగంలో వృద్ధి ఎక్కువగా రావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ద్వారా ఎల్‌సీసీ విభాగంలోనూ వృద్ధి ఉందని ఆయన చెప్పారు. అన్ని విభాగాల కస్టమర్లకు ఈ బ్రాండ్లను చేరువ చేయాలని సంస్థ భావిస్తోందని టెవోల్డ్ వివరించారు. ఈ వ్యూహం మార్కెట్‌లో సంస్థ స్థానాన్ని మరింత బలపరచవచ్చని భావిస్తున్నారు. ఎయిర్ ఇండియా గ్రూప్ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో ఈ నాయకత్వ మార్పు జరుగుతోంది. విస్తరణ, ఖర్చుల నియంత్రణ, నెట్‌వర్క్ పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలపై దృష్టి కొనసాగుతోంది. కొత్త సీఈఓ బాధ్యతలు ఈ ప్రణాళికల అమలులో కీలకంగా మారనున్నాయి. ఈ మార్పులు సంస్థ భవిష్యత్ కార్యకలాపాలకు ఎంతవరకు ఉపయోగపడతాయో రాబోయే కాలంలో స్పష్టమవుతుంది. ప్రస్తుతం సంస్థ ఈ దిశగా అడుగులు వేస్తోంది. రాజావత్ నియామకం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ నాయకత్వంలో కొత్త దశను సూచిస్తోంది. ఆర్థిక నైపుణ్యం, వాణిజ్య అనుభవం ఉన్న ఆయన నాయకత్వంలో సంస్థ కార్యకలాపాలు మరింత బలపడతాయా అనేది చూడాలి. డిసెంబర్ 1 నుంచి ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మార్పుల ప్రభావం వచ్చే నెలల్లో మరింత స్పష్టంగా కనిపించవచ్చు. సంస్థ తన కార్యకలాపాలను ఈ దిశలో కొనసాగించనుంది. ఈ విధంగా విమానయాన రంగంలో ఎయిర్ ఇండియా గ్రూప్ తన వ్యూహాత్మక దిశను స్పష్టం చేస్తోంది.

## ట్రంప్ చైనా పర్యటన

- ట్రంప్ చైనాలో జిన్‌పింగ్, పుతిన్‌లతో సమావేశం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం చైనాకు బయలుదేరుతున్నారు. అక్కడ ఆయన చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్, రష్యా నాయకుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో చారిత్రక త్రైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాలు, కృత్రిమ మేధ మార్పులతో ప్రపంచం ఆందోళనలో ఉన్న సమయంలో ఈ పర్యటన జరుగుతోంది. ట్రంప్ షెన్‌జెన్‌లో అనధికారిక విధానంతో వ్యవహరించాలని సంకేతాలు ఇచ్చారు. ఆసియాపసిఫిక్ ఆర్థిక సహకార శిఖరాగ్ర సమావేశానికి ప్రపంచ నాయకులు అక్కడ హాజరవుతున్నారు. ట్రంప్ తన వ్యక్తిగత సంబంధాలపై ఆధారపడిన దౌత్యం ద్వారా ప్రపంచ వ్యవహారాలను మార్చగలమని నమ్ముతున్నారు. ఆయన అధ్యక్ష పదవిలో ఇంకా రెండేళ్లు మిగిలి ఉన్నాయి. అణ్వాయుధాల పరిమితి, ఉక్రెయిన్ యుద్ధం ముగింపు గురించి జిన్‌పింగ్, పుతిన్‌లతో చర్చిస్తానని ట్రంప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం 2022లో రష్యా దాడితో మొదలైంది. విశ్లేషకులు మాత్రం ఈ సమావేశంలో ముఖ్యమైన పురోగతిని ఆశించడం లేదు. పర్యటనకు ముందు ట్రంప్ సహాయకులు ఉక్రెయిన్ యుద్ధం త్రైపాక్షిక సమావేశంలో భాగం కాదని విలేకరులకు చెప్పారు. అయినప్పటికీ, ప్రతి నెలా పదివేల మంది రష్యా సైనికులు మరణిస్తుండటం యుద్ధ పరిష్కారానికి అవకాశం కల్పించిందని ట్రంప్ మంగళవారం అన్నారు. ఆయన మాటల్లో, ఇది ఇప్పటికే పరిష్కారానికి చాలా దగ్గరగా ఉందని చెప్పారు. మంచి సమావేశం జరుగుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. ట్రంప్ ఆసియా పర్యటనకు అమెరికాలో వరుస డిజిటల్ సేవల అంతరాయాలు అడ్డుపడ్డాయి. ఇమెయిల్, విమాన ప్రయాణం, బ్యాంకు ఖాతాల భద్రత వంటి సేవలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో బుధవారం మనీలా నుంచి విలేకరులతో మాట్లాడారు. అంతరాయాలు ప్రత్యర్థి దేశాలు, సైబర్ హ్యాకర్లు లేదా నేరగాళ్లతో ముడిపడి ఉన్నాయని నమ్మడానికి "సున్నా ఆధారాలు" ఉన్నాయని ఆయన చెప్పారు. రూబియో ప్రకారం, కృత్రిమ మేధ గుర్తించిన లోపాలకు చేసిన ప్యాచ్‌ల వల్ల కొన్ని అంతరాయాలు తాత్కాలికంగా సంభవించి ఉండవచ్చు. అయితే ఈ విషయంపై ప్రజలు సంబంధిత కంపెనీల ప్రకటనలపైనే ఆధారపడాలని ఆయన సూచించారు.

## ఎగుమతి ఆదాయంలో 80 శాతానికి పైగా వాటా...

- 30,000 టాకాల కనీస వేతనం కార్మికుల డిమాండ్.



ఢాకా చుట్టుపక్కల పారిశ్రామిక ప్రాంతంలో వస్త్ర కార్మికులు ఆందోళనకు దిగారు. అధిక వేతనాలు డిమాండ్ చేస్తూ మూడు ప్రధాన రహదారులను దిగ్బంధించారు. 2026 నవంబర్ 17 మంగళవారం అధికారులు 1,000కు పైగా పారామిలటరీ సిబ్బందిని మోహరించారు. నిరసనకారులు పోలీసులతో ఘర్షణ పడ్డారు. రహదారుల దిగ్బంధంతో ట్రాఫిక్ స్తంభించి, వాహనాలు భారీగా నిలిచిపోయాయి. బంగ్లాదేశ్ వస్త్ర రంగంలో కొద్ది వారాలుగా అడపాదడపా ఆందోళనలు సాగుతున్నాయి. పోలీసులు, పారామిలటరీ సిబ్బంది టియర్ గ్యాస్ షెల్స్, సౌండ్ గ్రెనేడ్లు, లాఠీలు ప్రయోగించారు. ఢాకాఅరిచా, ఢాకాతంగైల్, ఢాకామైమెన్సింగ్ రహదారులపై కార్మికులు బైఠాయించారు. వారిని చెదరగొట్టేందుకు బలగాలు ప్రయత్నించాయి. ఈ ప్రయత్నంలో పలుచోట్ల ఘర్షణలు చెలరేగాయి. రెండు రహదారులను క్లియర్ చేశామని పోలీసులు తెలిపారు. ఢాకా మైమెన్సింగ్ రహదారిపై మాత్రం అడపాదడపా దిగ్బంధాలు కొనసాగాయి. సరిహద్దు రక్షక దళం బీజీబీ 42 ప్లాటూన్లను మోహరించినట్లు తెలిపింది. ఆశులియా, గాజీపూర్, నారాయణగంజ్ పారిశ్రామిక కేంద్రాల్లో ఈ బలగాలు పహారా కాస్తున్నాయి. రెడీమేడ్ గార్మెంట్ కార్మికులపై నిఘాకు డ్రోన్లు కూడా వాడుతున్నారని అధికారులు చెప్పారు. రహదారులను క్లియర్ చేసి నిరసనకారులను చెదరగొట్టే పనిలో ఉన్నామని పోలీసు ప్రతినిధి తెలిపారు. పరిస్థితి అదుపులోకి రావడానికి ఇంకా సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. కార్మికుల ఆందోళనతో కర్మాగారాల కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. మంగళవారం కనీసం 37 వస్త్ర కర్మాగారాలను మూసివేసినట్లు పోలీసులు ప్రకటించారు. కార్మికులు నిరసనల్లో చేరేందుకు పనిప్రదేశాలను వదిలివెళ్లడంతో మరిన్ని ఫ్యాక్టరీలు తాత్కాలికంగా ఉత్పత్తి ఆపాయి. కొందరు కార్మికులు సమీప ఫ్యాక్టరీల్లోకి వెళ్లినా పనులు నిలిపివేశారని ఒక పత్రిక రాసింది. ఉత్పత్తి నిలిచిపోవడం ఎగుమతి ఆర్డర్లపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. యజమానులు షిప్మెంట్ల ఆలస్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఢాకాలోని మిర్పూర్‌లో దారుస్ సలాం, షా అలీ పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో కార్మికులు గుమిగూడారు. మిర్పూర్ 10 రౌండ్‌అబౌట్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. 10.30 గంటల సమయంలో సౌండ్ గ్రెనేడ్లు ప్రయోగించారని స్టేషన్ అధికారి హఫీజుర్ రహమాన్ చెప్పినట్లు ప్రొథోమ్ ఆలో రాసింది. సావర్‌లోని ఫుల్బారియాలో 11 గంటల సమయంలో ఢాకాఅరిచా రహదారిని కార్మికులు దిగ్బంధించారు. ఈ దిగ్బంధం 11.50 గంటల వరకు కొనసాగి, ప్రయాణికులకు ఇబ్బంది కలిగింది. హేమాయెత్‌పూర్‌లోని పద్మార్ మోర్, ఆశులియాలోని ఖేజుర్ బాగాన్, జామ్‌గోరా ప్రాంతాల్లో ముందుగానే ఘర్షణలు జరిగాయి. కార్మికులు టైర్లు, చెత్తను తగలబెట్టి రోడ్లను అడ్డుకునేందుకు ప్రయత్నించారని ప్రొథోమ్ ఆలో రాసింది. పోలీసులు, బీజీబీ సిబ్బంది టియర్ గ్యాస్, సౌండ్ గ్రెనేడ్లు వాడారు. కార్మికులు ఇటుకలు, రాళ్లు రువ్వారని ఢాకా ట్రిబ్యూన్ పేర్కొంది. తర్వాత కార్మికులు చెదిరిపోయి సమీప రోడ్లు, సందుల్లో నిలబడగా అక్కడ కూడా ఘర్షణలు సాగాయి. కార్మికులు నెలవారీ కనీస వేతనాన్ని 12,500 టాకాల నుంచి 30,000 టాకాలకు పెంచాలని కోరుతున్నారు. ఇది సుమారు 100 డాలర్ల నుంచి 240 డాలర్లకు సమానం. ఆహారం, ఇల్లు, రవాణా, వైద్య ఖర్చులు పెరిగాయని వారు చెబుతున్నారు. బతకడానికి సరిపడా వేతనం కావాలన్నదే ప్రధాన డిమాండ్. ఆదాయాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగలేదని కార్మికులు వాదిస్తున్నారు. అక్టోబర్ చివర్లో మొదలైన నిరసనలు ప్రధాన వస్త్ర ప్రాంతాలకు విస్తరించాయి. ప్రభుత్వం 1 నవంబర్‌న ఆరుగురు సభ్యుల కనీస వేతన మండలిని ఏర్పాటు చేసింది. కార్మికులు, ఫ్యాక్టరీ యజమానులు, ప్రభుత్వ ప్రతినిధులు ఇందులో ఉన్నారు. సీనియర్ జిల్లా జడ్జి అధ్యక్షత వహిస్తున్నారు. మండలి 4, 9 నవంబర్‌లలో రెండు సమావేశాలు నిర్వహించింది. నవంబర్ చివరికల్లా సిఫార్సులు ఖరారు చేయాలని ముందే నిర్ణయించింది.

## ఇరాన్ ద్వీపంపై అమెరికా దాడుల తర్వాత బహ్రెయిన్, కువైట్‌పై ఇరాన్ వైమానిక దాడులు, గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తత పెరిగింది



బహ్రెయిన్ మరియు కువైట్ బుధవారం తమపై వచ్చిన వైమానిక దాడులను తిప్పికొట్టినట్లు ప్రకటించాయి. ఇవి ఇరాన్‌లోని ఒక ద్వీపంపై అమెరికా దాడుల తర్వాత జరిగాయి. మధ్యప్రాచ్య యుద్ధంలో గల్ఫ్ దేశాలు ప్రతీకార దాడులను ఎదుర్కొంటున్నాయి. ఫిబ్రవరిలో అమెరికాఇజ్రాయెల్ దాడులతో మొదలైన ఈ యుద్ధం ఇప్పుడు అమెరికా సైనిక స్థావరాలు ఉన్న గల్ఫ్ దేశాలకు విస్తరించింది. ఇరాన్ సైన్యం తమ డ్రోన్లు కువైట్‌లోని అలీ అల్ సేలం వైమానిక స్థావరంలోని అమెరికా పాట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయని తెలిపింది. ఈ ప్రకటనను ప్రభుత్వ టెలివిజన్ ఐఆర్ఐబీ ప్రసారం చేసింది. కువైట్ సైన్యం తన వైమానిక రక్షణ దళాలు శత్రు డ్రోన్ ముప్పులకు స్పందిస్తున్నాయని పేర్కొంది. ప్రజలు భద్రతా సూచనలను పాటించాలని కోరింది. బహ్రెయిన్ కూడా తన వైమానిక రక్షణ దళాలు బుధవారం ఇరాన్ దాడులను అడ్డుకున్నాయని తెలిపింది. మంగళవారం ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ అమెరికా ఉపయోగించే ఒక స్థావరంపై దాడి చేసినట్లు ప్రకటించాయి. అమెరికా, ఇరాన్ మధ్య కీలకమైన హార్ముజ్ జలసంధిపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. అమెరికా సైన్యం ఈ జలమార్గం గుండా వెళ్లే నౌకలకు రక్షణగా ఉంటోంది. ఇరాన్ అధికారిక ఐఆర్ఎన్ఏ వార్తా సంస్థ ప్రకారం, అమెరికా హార్ముజ్ జలసంధిలోని కేశ్మ్ ద్వీపాన్ని తాకింది, కానీ తీవ్ర నష్టం జరగలేదు. అమెరికా యుద్ధ విమానాలు కేశ్మ్ ద్వీపంలోని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ క్షిపణి ప్రయోగ కేంద్రాన్ని ఖచ్చితమైన ఆయుధాలతో దెబ్బతీశాయని అమెరికా అధికారి ఏఎఫ్‌పీకి తెలిపారు. ఈ దాడి అమెరికా సిబ్బంది, ఆస్తులపై ఇరాన్ దూకుడుకు ప్రతిస్పందనగా జరిగిందని ఆయన చెప్పారు. యెమెన్ హౌతీలతో పోరాడుతున్న సౌదీ నేతృత్వ కూటమి బుధవారం ఒక క్రూయిజ్ క్షిపణిని అడ్డుకున్నట్లు ప్రకటించింది. ఆ క్షిపణి రియాద్ ప్రాంతం వైపు ప్రయోగించబడిందని కూటమి తెలిపింది. ఇరాన్ మద్దతు ఉన్న ఈ గ్రూపు దాడుల తీవ్రత పెరుగుతోంది. పాకిస్థాన్, ఇరాన్ ప్రతినిధులు ప్రాంతీయ స్థిరత్వం కోసం నిరంతర చర్చలు, సమన్వయం అవసరమని నొక్కి చెప్పారు. బహ్రెయిన్ రాజధానిలో మంగళవారం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. నివాసితులు భద్రత కోసం వెతకాలని మొబైల్ హెచ్చరిక వచ్చింది.

## మలేషియా వరదలో కేరళీయుడి మృతి

కేరళకు చెందిన రాఘునాథ్ మనికోత్ (48) మృతదేహాన్ని గురువారం స్వస్థలానికి తీసుకువస్తారు. ఆయన మలేషియాలోని కౌలాలంపూర్ సమీపంలోని కువాలా కుబు భారులో పెర్టాక్ నదిలో ఆకస్మిక వరదలో మృతి చెందిన ముగ్గురు కేరళీయులలో ఒకరు. నార్కా రూట్స్ ప్రకారం మృతదేహాన్ని మలేషియా ఎయిర్‌లైన్స్ వి

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

# విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట...

**ఖమ్మం వుదయం బ్యూరో**
**కల్లూరు, నవంబర్ - 18**

**విద్యార్థుల కోసం రూ. 2 లక్షలతో ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు**

**విద్య, క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత**

**కల్లూరు ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ప్రారంభించిన మంత్రి**




విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన, సురక్షితమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో రూ.2 లక్షల వ్యయంతో ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ఇదే ట్రస్ట్ ద్వారా పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తోందని అన్నారు. విద్యతో పాటు క్రీడా రంగాల్లోనూ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, క్రీడలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి బంగారు పతకాలు సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు సైతం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తూ, ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో రూ.25కోట్ల వ్యయంతో టాటా సంస్థ భాగస్వామ్యంతో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఇటీవల బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల మెస్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు పేర్కొన్నారు.విద్యార్థులు చదువు, క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేరుస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సూచించారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిధులతో ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు చేసినందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఇదే పాఠశాల క్రీడా మైదానంలో విద్యార్థుల కోసం ఎంపీ నిధులతో క్రీడా పరికరాలు, ఇతర సదుపాయాలు కల్పించినట్లు గుర్తు చేశారు.పాఠశాలల్లో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కల్లూరు పాఠశాల విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వ నిధులతో పాటు ట్రస్టు సహకారాన్ని కూడా వినియోగించుకుంటున్నామని తెలిపారు.విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని, తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ నియంత్రణలో 'సురక్షిత్' హోదా సాధించిన సూర్యాపేట

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు ఘన సన్మానం**

**- దేశంలోనే తెలంగాణకు రెండో స్థానం**



**సూర్యాపేట, నవంబర్ 18 :వుదయం ప్రతినిధి**

హెచ్ఐవీ / ఎయిడ్స్ నియంత్రణలో సూర్యాపేట జిల్లా 'సురక్షిత్' హోదాను సాధించింది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, జాతీయ హెచ్ఐవీ నియంత్రణ లక్ష్యాలైన 95-95-95 సాధనలో విశేష ప్రతిభ కనబరిచిన జిల్లాలను గుర్తించి సత్కరించేందుకు 'సమ్మాన్ సమారోహ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 'సురక్షిత్' హోదా సాధించిన 20 జిల్లాలలో సూర్యాపేట జిల్లా ఒకటిగా నిలవడం గర్వకారణం.తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ కె. విద్యాసాగర్ ఆధ్వర్యంలో, సూర్యాపేట జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టి కృషితో జిల్లా ఈ అరుదైన ఘనతను సాధించింది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ విడుదల చేసిన తాజా జాతీయ నివేదికలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే 2వ స్థానాన్ని దక్కించుకోవడంలో సూర్యాపేట జిల్లా కీలక పాత్ర పోషించింది.ఈ విజయానికి మార్గనిర్దేశం చేసి, నిరంతర సహకారం అందించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ను నేడు జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రాష్ట్ర స్థాయి బృందం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. హెచ్ఐవీ పరీక్షలు, చికిత్స, పర్యవేక్షణ మరియు వైరల్ లోడ్ పర్యవేక్షణ సేవలను బలోపేతం చేయడంలో జిల్లా కలెక్టర్ నాయకత్వం ఎంతో స్ఫూర్తిదాయకమని అధికారులు కొనియాడారు.హెచ్ఐవీ తో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ స్థితి తెలిసేలా పరీక్షలు నిర్వహించడం.వ్యాధి నిర్ధారణ అయిన వారిలో 95 శాతం మందికి యాంటీ రెట్రోవైరల్ చికిత్స అందించడం.చికిత్స పొందుతున్న వారిలో 95 శాతం మందిలో వైరల్ అణచివేత సాధించడం.ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త సంచాలకులు డాక్టర్ జయలక్ష్మి , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటిరత్న, హెచ్ఐవీ / ఎయిడ్స్ కార్యక్రమ అధికారి డాక్టర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రతినిధి శ్రీనివాస్, జిల్లా పర్యవేక్షకులు సంపతయ్య, చికిత్స కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రావణి, సమీకృత పరీక్ష మరియు సలహా కేంద్ర సలహాదారు నర్సయ్య, తల్లి నుండి బిడ్డకు సంక్రమణ నివారణ కేంద్ర సలహాదారు లక్ష్మి , జిల్లా లైంగిక వ్యాధుల సూచన కేంద్ర సలహాదారు రాజన్, ప్రయోగశాల సాంకేతిక నిపుణులు సుధాకర్, లక్ష్మిత జోక్యం కార్యక్రమ నిర్వాహకులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాను హెచ్ఐవీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు బహుమతులు సాధించాలి

**నల్గొండ:**

**జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ సూచన**



ప్రజాస్వామ్య వ్యవస్థ,ఎన్నికల విధానం, ఓటు హక్కు, ఓటు ప్రాముఖ్యత తదితర అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.బుధవారం నల్గొండ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలను కలెక్టర్ పరిశీలించారు. మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు మరింత ఉత్సాహంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల ద్వారా పాలన కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల ప్రక్రియలో ఓటరు నమోదు, నామినేషన్ల దాఖలు, ఎన్నికల ప్రచారం, పోలింగ్ వంటి వివిధ దశలు ఉంటాయని వివరించారు. బ్యాలెట్ పేపర్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) ద్వారా ఎన్నికలు నిర్వహించే విధానం, ఈవీఎంల పనితీరు, వాటి రూపకల్పన, భద్రతా విధానాలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ గురించి విద్యార్థులకు వివరించారు. బ్యాలెట్ పేపర్‌తో పోలిస్తే ఈవీఎంల ద్వారా ఓట్ల లెక్కింపు వేగంగా పూర్తవుతుందని తెలిపారు.దేశ ఎన్నికల విధానాన్ని పరిశీలించేందుకు ఇటీవల 18 దేశాల ప్రతినిధులు వచ్చి ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన విషయాన్ని ప్రస్తావించారు.విద్యార్థులు చదువుతోపాటు ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగం, ఎన్నికల వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ కె. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆడిటోరియం, రీడింగ్ హాల్ ప్రారంభం!

**ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**



**హనుమకొండ, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):**

హనుమకొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతనంగా నిర్మించిన ఆడిటోరియం, రీడింగ్ హాల్‌లను బుధవారం ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఘనంగా ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు చెందిన రూ. 97 లక్షల నిధులతో తెలంగాణ రాష్ట్ర విద్యా మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (TGEWIDC) ఆధ్వర్యంలో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. పాఠకులు,విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అధునాతన వసతులతో దీనిని తీర్చిదిద్దారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 500 మంది కూర్చునే సామర్థ్యం గల విశాలమైన ఆడిటోరియం, మొదటి అంతస్తులో 200 మంది పాఠకులు ఒకేసారి కూర్చుని చదువుకునేందుకు వీలుగా ఆధునిక రీడింగ్ హాల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో TGEWIDC ఈఈ పి. అరుణ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఏ. సరిత, డిప్యూటీ లైబ్రరియన్ శ్రీమతి కరుణ కుమారి, సీనియర్ అసిస్టెంట్ నిఖిల్, గ్రేడ్-2 లైబ్రరియన్ మల్లికార్జున రావు, గ్రేడ్-3 లైబ్రరియన్ పురుషోత్తం రాజు, జూనియర్ అసిస్టెంట్ సాయి కృష్ణ, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూపాలపల్లి, నవంబర్ 18 (వుదయం విలేకరి):

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ వ్యవహారశైలిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మహదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండెల సత్యం, ఎల్కేశ్వరం సర్పంచ్ పల్లె రాజయ్య,కాంగ్రెస్ పార్టీ పధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునికి ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు తేదీ 26.10.2026న మంథని నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులను పిలుచుకుని కార్యక్రమాన్ని నిర్వహించారని ఆరోపించారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్, ఓటమి పాలైన సర్పంచ్ అభ్యర్థులు, బీఆర్ఎస్ ఉద్యమకారులు, వివిధ హోదాల్లో ఉన్న వ్యక్తులేనని, దీని వలన కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో వివిధ సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును, పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, వారి కుటుంబ సభ్యులను తీవ్ర పదజాలంతో తిడుతూ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారితో కలిసి ఎంపీ కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమం అనంతరం అదే బీఆర్ఎస్ నాయకుని ఇంట్లో ఆతిథ్యం స్వీకరించడం కాంగ్రెస్ నాయకుల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసిందని తెలిపారు.ఎంపీ వెంట ఉన్న వారంతా అనునిత్యం కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులపై దాడులకు పాల్పడి నష్టం కలిగించినవారేనని,అంతేకాకుండా ఈ ప్రాంతంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులకు ఆర్థిక మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తూ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగే విధంగా కార్యక్రమాలు చేస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరుస్తున్నారని లేఖలో పేర్కొన్నట్లూ తెలిపారు పీటన్నింటిపై విచారణ జరిపించి ఏఐసీసీ నియమ నిబంధనల మేరకు ఎంపీ గడ్డం వంశీకృష్ణపై తగు చర్యలు తీసుకుని కాంగ్రెస్ పార్టీని కాపాడాలని కోరారు.

## ఎంపీ గడ్డం వంశీకృష్ణపై పీసీసీకి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు




## భూభారతి నియోజకవర్గంలో 1,894 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరు

**యాదాద్రి భువనగిరి జిల్లా. వుదయం ప్రతినిధి :18 నవంబర్ 2026:**



భువనగిరి పట్టణంలోని ఏకే ప్యాలెస్‌లో ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొని, భువనగిరి మండలం, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా చేయూత పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. భువనగిరి మండలంలో 1,044 మందికి, భువనగిరి మున్సిపాలిటీలో 850 మందికి కలిపి మొత్తం 1,894 మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని, అర్హులైన అనేకమంది పింఛన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి కల్పించిందని విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగించిన గత ప్రభుత్వానికి, ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ ఫలాలను అందిస్తున్న ప్రస్తుత ప్రజా ప్రభుత్వానికి ఎంతో వ్యత్యాసం ఉందని అన్నారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. సంక్షేమ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.భువనగిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తన వంతు బాధ్యతగా పనిచేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.అనంతరం లబ్ధిదారులతో కలిసి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి -రవికుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు,ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి,భువనగిరి, చందుపట్ల pacs చైర్మన్లు పక్కిర్ కొండల్ రెడ్డి, జీలుగు సతీష్ పవన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, కూర వెంకటేశ్, అన్ని గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు,కో -అప్షన్ సభ్యులు,ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు జాబితా పకడ్బందీగా సాగాలి

**నిబంధనల ప్రకారమే ఫారం-18 దరఖాస్తుల పరిశీలన**

**వీడియో కాన్ఫరెన్స్‌లో ఈసీ కార్యదర్శి సుమన్ కుమార్ దాస్ ఆదేశం**



**జనగామ, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) :**

పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల నూతన ఓటరుజాబితా తయారీ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం (ఈసీ) కార్యదర్శి సుమన్ కుమార్ దాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం న్యూఢిల్లీ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరంగల్–ఖమ్మం–నల్గొండ, మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ నియోజకవర్గాల ఓటరు జాబితా పురోగతిని సమీక్షించారు. జనగామ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్‌తో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈసీ కార్యదర్శి మాట్లాడుతూ.. ఫారం–18 దరఖాస్తులను మూకుమ్మడిగా (బల్క్‌గా) స్వీకరించకూడదని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తుదారుడి అర్హత, ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించి, కేవలం అర్హులైన పట్టభద్రుల పేర్లను మాత్రమే జాబితాలో చేర్చాలని సూచించారు.అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జిల్లాలో నిబంధనల ప్రకారం ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈసీ కార్యదర్శికి వివరించారు. సమావేశం అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'కు శ్రీకారం

**మహబూబాబాద్,నవంబర్ 19 (వుదయం ప్రతినిధి):**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటే రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రారంభించాలి**

**గ్రామాలు, వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి దరఖాస్తులు సేకరించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సంజయ్ జాజు ఆదేశం..**

**పాల్గొన్న కలెక్టర్ స్నేహ శబరిష్**



రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని' గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటలో ప్రారంభించనున్నారు. సీఎం ప్రారంభించే సమయంలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో ఒకేసారి ప్రారంభోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల సేకరణపై సీఎస్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబాబాద్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రతి గ్రామం, వార్డులో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబం నుంచి లబ్ధిదారుడు,నామినీ వివరాలతో కూడిన దరఖాస్తులను సేకరించాలి. అర్హులైన ఏ ఒక్క కుటుంబమూ పథకానికి దూరం కాకుండా చూడాలి.విస్తృత ప్రచారంతో పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానంపై మీడియాతో పాటు గ్రామాల్లో మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.నిరంతర పర్యవేక్షణ: కలెక్టర్లు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలి.

## జపాన్‌లో కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

**జపాన్ పాఠాలు.. జిల్లా వ్యవసాయానికి కొత్త బాట!**



జపాన్ పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అక్కడి ఆధునిక వ్యవసాయ విధానాలపై ప్రత్యేక అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా వివిధ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, పంటల సాగు నుంచి పంటల నిర్వహణ వరకు రైతులు అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జపాన్‌లో వ్యవసాయ రంగంలో వినియోగిస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, వినూత్న సాగు విధానాలపై కలెక్టర్ అవగాహన పొందారు. పరిమిత వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ తక్కువ సమయంలో, తక్కువ శ్రమతో అధిక దిగుబడులు సాధించేందుకు అక్కడి రైతులు అనుసరిస్తున్న విధానాలను పరిశీలించారు. వ్యవసాయ పనుల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతులకు ఖర్చు, శ్రమ తగ్గించే విధానాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.జపాన్‌లో అమలవుతున్న ఉత్తమ వ్యవసాయ విధానాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, స్థానిక పంటల సాగు తీరు, రైతుల అవసరాలకు అనుగుణంగా అమలు చేసే అవకాశాలను పరిశీలించనున్నారు. అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జిల్లాలోని రైతులకు చేరువ చేయడం, వినూత్న సాగు పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ పర్యటనలో చేపట్టిన అధ్యయనం దోహదపడనుంది.

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ను సన్మానించిన న్యాకో, టీశాక్స్ అధికారులు

**హనుమకొండ, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):**



హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ,నియంత్రణలో హనుమకొండ జిల

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం: జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ నితికా పంత్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు,సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయడంతో పాటు విద్యార్థుల్లో దేశభక్తి,క్రమశిక్షణ,సామాజిక బాధ్యత పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత,రచనా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి పోటీల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

**అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ**

**జిల్లాలోని 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీల పరిధిలో అర్హుల గుర్తింపునకు ప్రత్యేక కార్యాచరణ: కలెక్టర్**



రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించి,కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు.కుటుంబంలో ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న వ్యక్తి అనుకోకుండా మరణించినప్పుడు ఆ కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను తగ్గించి, వారి జీవన భద్రతకు భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు 5 లక్షల రూపాయల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

**18 నుంచి 59 సంవత్సరాల వయస్సు వారికి అర్హత**

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన వ్యక్తులు అర్హత పొందుతారని తెలిపారు. లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియలో రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకొని కుటుంబ వివరాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జనాభా లెక్కల సేకరణ వివరాలు పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని, ఒకవేళ రేషన్ కార్డు లేకపోతే ఆధార్ కార్డు ఆధారంగా వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీల పరిధిలో ప్రత్యేక కార్యాచరణ**

జిల్లాలోని 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీల పరిధిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీల వారీగా, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ వార్డుల వారీగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. జనాభా, వార్డులు/గ్రామపంచాయతీల సంఖ్య ఆధారంగా శిబిరాలు నిర్వహించి లబ్ధిదారుల వివరాలు, సంతకంతో కూడిన దరఖాస్తు పత్రాలను స్కాన్ చేసి సంబంధిత బీమా సంస్థకు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు లబ్ధిదారుల వివరాలు సేకరించిన తర్వాత ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని, ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని వివరాలు అందించవలసి ఉంటుందని తెలిపారు. కార్యచరణ ప్రణాళికలో భాగంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంలో చోటు కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖల అధికారులు, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అర్హుల వివరాల సేకరణ, పరిశీలన ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజలకు పథకంపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన వారి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు.

**వివరాల నమోదు**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంలో వివరాల నమోదు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని, మొదట జిల్లా పేరు, ఆ తర్వాత మున్సిపాలిటీ, మండలం, గ్రామం, వార్డు పేర్లను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో వర్తించే బీమా దారునిగా కుటుంబపెద్ద పోషకుడు, తండ్రి / భర్త పేరు నమోదు చేసి కుటుంబసభ్యుల పేర్లు, బంధుత్వం వివరాలు నమోదు చేయవలసి ఉంటుందని, భవిష్యత్తులో బీమా మొత్తం చెల్లించేందుకు వీలుగా నామినీ పేరు, ప్రతిపాదకులు నియమించిన వ్యక్తి బీమాదారులతో ఉన్న సంబంధం, ఆధార్ సంతకం, చివరగా అధికారిక సంతకం ప్రక్రియతో లబ్ధిదారుని సంతకాన్ని కంప్యూటర్ లో నిక్షిప్తం చేస్తారని తెలిపారు.

**అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి**

జిల్లాలోని మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాలు,పట్టణ ప్రాంతాలలో నివసించే అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పథకం అర్హతలు, అవసరమైన వివరాలపై అవగాహన కల్పించాలని, అర్హుల గుర్తింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హుల వివరాల సేకరణ, పరిశీలన ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ, అనుకోని ఆపద సమయంలో వారికి అండగా నిలిచే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతతో పని చేయాలని తెలిపారు.

## సింగరేణి హైస్కూల్‌ను సందర్శించిన విద్యా సంస్థ కార్యదర్శి...

**మంచిర్యాల/ మందమర్రి / రామకృష్ణాపూర్/ నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషనల్–కార్పొరేట్) రాజేంద్రప్రసాద్ బుధవారం మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంతో పాటు సింగరేణి హైస్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ, అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశమై ఆంగ్లం,హిందీ,తెలుగు భాషల్లో వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాలతో పాటు గణితంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలకు త్వరలో బస్సు సౌకర్యం, డిజిటల్ బోర్డులు, ఆధునిక కంప్యూటర్లు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని కరస్పాండెంట్ అశోక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏజీఎం (ఎఫ్‌అండ్‌ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, డీజీఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, కేకేఓసీ ప్రాజెక్టు అధికారి రాంబాబు, డీజీఎం (ఐడీ) కిరణ్ కుమార్, పర్చేస్ ఆఫీసర్ బాబు, ప్రధానోపాధ్యాయుడు జె. పురుషోత్తం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

**పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపుల నిర్వహణ పై ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (IKJBP) ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కుటుంబంలో సంపాదించే సభ్యునికి జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. నవంబర్ 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న ఈ పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. పథకం మార్గదర్శకాలు, అర్హతలు, నమోదు విధానం, అవసరమైన పత్రాలు, క్యాంపుల నిర్వహణపై సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.నవంబర్ 19న పథకం ప్రారంభమైన అనంతరం జిల్లాలోని ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ సూచించారు.ప్రతి జనావాసం పరిధిలో క్యాంపు కొనసాగేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి జనావాసానికి క్యాంపు సౌకర్యం అందేలా అవసరమైన సంఖ్యలో బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జనావాసాల వారీగా క్యాంపుల షెడ్యూల్ రూపొందించాలని, క్యాంపుల నిర్వహణ తేదీలు, ప్రదేశాల వివరాలను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. డప్పు చాటింపు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలను క్యాంపులకు వచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు.

**క్యాంపుల్లో అవసరమైన సౌకర్యాలు, కౌంటర్లు**

ప్రతి క్యాంపులో తప్పనిసరిగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. క్యాంపులకు వచ్చే ప్రజలు వేచి ఉండేందుకు సరిపడా సౌకర్యాలు కల్పించాలని, దరఖాస్తుల స్వీకరణకు ప్రతి క్యాంపులో అవసరమైన మేర కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, ఆధార్ ధ్రువీకరణ, నామినీ వివరాల నమోదు ప్రక్రియలను సులభతరం చేయాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాలకు చెందిన వారికి ప్రాధాన్యత నిస్తూ ప్రత్యేక సహాయం అందించాలని తెలిపారు. ప్రతి క్యాంపులో తాగునీరు, కుర్చీలు, విద్యుత్, ఇంటర్నెట్, ప్రింటర్, పవర్ బ్యాకప్ వంటి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.

**కంప్యూటర్లు, సాంకేతిక పరికరాల ఏర్పాటు**

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపుల నిర్వహణకు అవసరమైన కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, ప్రింటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న కంప్యూటర్లు, ఇతర పరికరాలను కూడా క్యాంపుల నిర్వహణకు వినియోగించుకోవాలని తెలిపారు. క్యాంపుల నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, సాంకేతిక పరికరాల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనిపేర్కొన్నారు.ప్రతి క్యాంపు బృందంలో కంప్యూటర్ ఆపరేటర్, సూపర్‌వైజర్, టెక్నికల్ అసిస్టెంట్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు. ప్రతి రోజు క్యాంపుల్లో నమోదైన దరఖాస్తుల వివరాలను సేకరించి సమీక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజూ సాయంత్రం ఆ రోజు నమోదు చేసిన దరఖాస్తుల వివరాలతో కూడిన నివేదికను తప్పనిసరిగా అందించాలని తెలిపారు. క్యాంపుల వారీగా నమోదైన కుటుంబాలు, స్వీకరించిన దరఖాస్తులు, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సవరణలు అవసరమైన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోజూ పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**పథకం అర్హతలు, బీమా వివరాలు**

ఈ పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల జీవితబీమా సౌకర్యం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కుటుంబంలోని సంపాదించే సభ్యుని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని, 19-11-1967 నుంచి 18-11-2008 మధ్య జన్మించిన వారు అర్హులని వివరించారు.వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. ఆధార్ కార్డులో కేవలం పుట్టిన సంవత్సరం మాత్రమే నమోదై ఉన్న సందర్భంలో జూలై 1వ తేదీని పుట్టిన తేదీగా పరిగణిస్తారని పేర్కొన్నారు.

## ఓటరు జాబితాలో పేరు లేనివారికి మరో అవకాశం: కలెక్టర్

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 18 :**



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని ఏఎస్డీఈ ఓటర్లకు తిరిగి నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఏఎస్డీఈ ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ నవంబర్ 18 నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు. డిసెంబర్ 10లోగా ఫారాల పరిశీలన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార గడువును డిసెంబర్ 15 వరకు పొడిగించగా.. తుది ఓటరు జాబితాను డిసెంబర్ 22న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.ఓటర్లు తమ పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించు కోవాలని, పేరు లేనివారు అవసరమైన పత్రాలతో సంబంధిత బూత్ స్థాయి అధికారి (BLO) ని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సందేహాల నివృత్తికి టోల్‌ఫ్రీ నంబర్ 1950ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

## 969 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్ల మంజూరు

**ఉత్తర్వుల పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

**జగిత్యాల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో 969 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల మంజూరు ఉత్తర్వు పత్రాలను పంపిణీ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని దివ్యాంగులు ఒంటరి మహిళలకు గీత నేత కార్మికులకు ఫైలేరియా ఉన్న వారికి చేయూత పెన్షన్లు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయని తెలిపారు. అతి త్వరలో అర్హులు అందరికీ చేయుత పెన్షన్ లు మంజూరు కు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు జగిత్యాల నియోజకవర్గం లో అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని సొంతింటి కల సాకారం అవుతుందన్నారు జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలని లో డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని ప్రజలు తడి పొడి చెత్త వేరుగా ఇవ్వాలన్నారు.గత ప్రభుత్వ పథకాలు అమలు చేస్తూ నూతన పథకాలు అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని ముఖ్యమంత్రి ఉద్దేశం అని గుడిసెలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత గా ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేస్తామన్నారు. 5లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా తో ప్రయోజనం కలుగుతుందని ఇందిరమ్మ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటిస్తారన్నారు. అభివృద్ధి సంక్షే మంలో జగిత్యాల నియోజకవర్గాన్ని ముందుంచే విదంగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రజల సహకారం అందించాన్నారు. సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. అర్హులుగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు చేయుత పెన్షన్ లు రానివారు కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో సంప్రదించి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ మున్సిపల్ వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు సంబంధిత అధికారులు లబ్ధిదారులు పట్టణ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు.

## ఇందిరమ్మ కుటుంబ బీమా అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రూ.2 లక్షల జీవిత బీమా రూ.5 లక్షలకు పెంపు:**

**సీఎస్ సంజయ్ జాజు**



**కరీంనగర్ నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలుపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీతో పాటు అన్ని మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం వివిధ వర్గాలకు అమలవుతున్న బీమా పథకాలను ఇందిరమ్మ కుటుంబ బీమా పరిధిలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. నేతన్నలు, గౌడులు, కార్మికులు, మత్స్యకారులకు ప్రస్తుతం అందిస్తున్న రూ.2 లక్షల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకురావడం ద్వారా రూ.5 లక్షలకు పెంచనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్హ కుటుంబంలోని సభ్యులందరూ పథకంలో నమోదు చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని ప్రచార మాధ్యమాలను వినియోగించాలని సూచించారు. పథకం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. దాదాపు నెల రోజుల పాటు కొనసాగనున్న నమోదు ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

## ఆలయ పనులు, పుష్కర ఘాట్లు నిర్మాణం వేగవంతం చేయాలి

**ధర్మపురి, నవంబర్18 (వుదయం ప్రతినిధి):**

**నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి..**

**అధికారులకు కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశం**



2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ధర్మపురిలో చేపడుతున్న ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం, పుష్కర ఘాట్ల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ధర్మపురిలో పర్యటించిన కలెక్టర్ న్యూ ఘాట్స్, రహదారులు, హెలిప్యాడ్‌లు, మహాలక్షి ఘాట్ నుంచి వీఐపీ ఘాట్ వరకు చేపడు తున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతం చేయాలన్నారు. పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రవాణా, భద్రత, ఇతర మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి.మధు సూదన్, మున్సిపల్ చైర్మన్ నాగ లక్షి , దేవస్థానం ఈఓ సంకటా ల. శ్రీనివాస్, ఇరిగేషన్, ఆర్ అం డ్ బి అధికారులు, ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ఎంతో విలువైనది ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలి

**అదనపు జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ విక్టర్**

**కామారెడ్డి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఈ అమూల్యమైన హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని అదనపు జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ అన్నారు. బుధవారం కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఓటర్ అక్షరాశ్యత కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు ఓటు హక్కుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో యువత భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. యువత ప్రజాస్వామ్య విలువలను అర్థం చేసుకొని, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని, అర్హత సాధించిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో యువత పాత్ర వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఎల్‌సీ నోడల్ అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, కామారెడ్డి జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ నిర్వహణను మరింతగా మెరుగుపర్చాలి

**అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు**

**నిజామాబాద్, నవంబర్ 18:**



ఇందల్వాయి మండల కేంద్

# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

**నారాయణపేట టౌన్ నవంబర్ 18(వుదయం ప్రతినిధి)**

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నది అని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ ప్రజల ఆకాంక్షలు ముందుకు తీసుకు పోతున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత,ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తు ప్రజల కలలు నెరవేరుస్తామని అన్నారు.రానున్న రోజుల్లో అందరికీ సంక్షేమ పథకాలనుఅందిస్తామన్నారు. మంగళవారం దామరగిద్ద మండల కేంద్రంలోని భవానీ మాత ఆలయం దగ్గర దామరగిద్ద మండలానికి చెందిన చేయూత పెన్షన్లనీ ఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అలాగేనారాయణపేట మండల కేంద్రంలోని అభినందన్ గార్డెన్స్ లో నారాయణపేట మండలా నికి చెందిన లబ్ధిదారులకు, అనంతరం నారాయణపేట పట్టణ కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో నారాయణపేట మున్సిపాలిటీకి చెందిన చేయూత పెన్షన్లనీ ఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, కౌన్సిలర్స్,పి ఎ సి ఎస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా బీసీ జాగృతి సేన అధ్యక్షునిగా గండికోట రాజు



**వెల్దండ నవంబర్ 18 (వు దయం)**

బీసీ జాగృతి సేన నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షునిగా వెల్దండ మండలం తిమ్మినూని పల్లి గ్రామానికి చెందిన గండికోట రాజు నియామకమయ్యారు ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు బూరుగు పల్లి కృష్ణ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు అనంతరం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర అధ్యక్షుడు గండికోట రాజుని అభినందించారు పెద్దయ్య యాదవ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



- **బిలియన్ కాన్వెంట్ స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**

**బషీరాబాద్ (వుదయం నవంబర్ 18):**

బషీరాబాద్ మండల కేంద్రంలోని బిలియంట్ కాన్వెంట్ స్కూల్‌లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి వివిధ తరగతుల్లో పాఠాలను బోధించారు.ఉపాధ్యాయుల పాత్రను పోషిస్తూ తమ బోధనా నైపుణ్యాలను ప్రదర్శించారు. వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి మొదటి, రెండో, మూడో స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత భావన పెంపొందుతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజుకుమార్, సుజాత, సవిత, నాగమణి, రేఖ, మౌనిక,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నదుల్లో అక్రమ ఇసుక తవ్వకాలపై ప్రత్యేక నిఘా

- **ఇసుక నిర్వహణలో పారదర్శకత పాటించాలి – జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**
- **తుమ్మిళ్ల ఇసుక రీచ్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలి**

**గద్వాల నవంబర్ 18 (వుదయం బ్యూరో)**



జిల్లాలో ఇసుక నిర్వహణను పారదర్శకంగా చేపట్టడం తో పాటు అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక నిర్వహణ చేపడుతూ ప్రజలకు అవసరమైన ఇసుకను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. తుంగభద్ర, కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం నదుల్లో నీటి మట్టం తక్కువగా ఉన్నందున నదీ గర్భంలో అనధికారికంగా ఇసుక తవ్వకాలు చేపట్టకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అక్రమ తవ్వకాల వల్ల పర్యావరణానికి, భూగర్భ జలాలకు నష్టం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నదీ పరివాహక గ్రామాల్లో సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి అక్రమ ఇసుక తవ్వకాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమ తవ్వకాలు, రవాణా జరిగినట్లయితే వెంటనే అధికారులకు సమాచారం అందించేలా ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. జూరాల జలాశయం పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా మోటారు పంపులు ఏర్పాటు చేయడం, నీటిని తోడటం వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని తెలిపారు. అనధికారిక మోటారు పంపుల అనుసంధానాలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం పోలీసు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో సంయుక్త కమిటీ ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపట్టాలన్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి అనుమతులు లేకుండా ఇసుక జిల్లాలోకి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఇసుక రవాణా ప్రధాన మార్గాలను గుర్తించి అవసరమైన చోట్ల తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ద్వారా వాహనాల రాకపోకలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

జిల్లాలోని తుమ్మిళ్ల ప్రభుత్వ ఇసుక రీచ్ నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, అనుమతుల మేరకే ఇసుక తవ్వకాలు జరగాలని, ఇసుక నిల్వలు, తవ్వకాలు, విక్రయాలు, రవాణా వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. రీచ్ నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటిస్తూ అక్రమాలకు తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

గృహ నిర్మాణాలు చేపడుతున్న ప్రజలకు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు అవసరమైన ఇసుకను నిబంధనల ప్రకారం త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఇసుక సరఫరాలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, అధిక ధరలకు విక్రయాలు, అనధికార నిల్వలపై వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇసుక నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, అక్రమ కార్యకలాపాలకు సహకరించినా సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో గనుల శాఖ సహాయ సంచాలకులు ఆనంద్ కుమార్ స్టీఫెన్, నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాసులు, తహసీల్దార్ ప్రభాకర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




పట్టభద్రుల ఓటరు జాబితా రూపకల్పనను

## గడువులోగా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్

**నాగర్ కర్నూల్, నవంబర్ 18 (వుదయం బ్యూరో) :**

పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి నియోజకవర్గాల ఓటరు జాబితా డినోవో (కొత్తగా) రూపకల్పన ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ మేరకు డిప్యూటీ ఎన్నికల కమిషనర్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఓటరు జాబితా పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి. చెన్నయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు, దరఖాస్తుల పరిశీలన, జాబితా రూపకల్పనలో సాధించిన పురోగతిని వివరించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు మొత్తం 43,653 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు తెలిపారు. అందిన దరఖాస్తుల్లో 43,598 దరఖాస్తులను పరిశీలించి ఆమోదించామని, మరో 55 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. ఈ నెల 25న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు, డిసెంబర్ 30న తుది జాబితాను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.రూల్ 31 ప్రకారం జాబితాలను రూపొందించాలని, పట్టభద్రుల నమోదుకు ఫారం18, ఉపాధ్యాయుల నమోదుకు ఫారం19 ద్వారా వచ్చిన దరఖాస్తులను ధ్రువీకరణ పత్రాలతో సహా క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.అర్హులందరికీ అవకాశం కల్పిస్తూ, అనర్హుల పేర్లు చేరకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు అవగాహన కోసం బహిరంగ ప్రకటనలు, వార్తాపత్రికల ద్వారా ప్రచారం చేస్తున్నామని చెప్పారు.ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఎన్నికల విభాగం డిప్యూటీ సూపరింటెండెంట్ కల్పన తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభానికి వనపర్తి జిల్లాలో భారీ ఏర్పాట్లు..

### అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో పండుగ వాతావరణంలో ప్రారంభించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ,నవంబర్ 18 వుదయం ప్రతినిధి)**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించే సమయంలోనే వనపర్తి జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ఒకేసారి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.ప్రారంభోత్సవ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించడంతో పాటు, రాబోయే రెండు వారాల పాటు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు సేకరించాలని సూచించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు, దరఖాస్తుల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 19వ తేదీ సాయంత్రం సిద్దిపేట జిల్లా నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డుల్లో కూడా పథకాన్ని ఒకేసారి ప్రారంభించాలని కలెక్టర్లకు సూచించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమాలను స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించనున్న నేపథ్యంలో ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు సేకరించాలని సీఎస్ సూచించారు. రాబోయే రెండు వారాల పాటు గ్రామాల వారీగా, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తుల సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన దరఖాస్తులో బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలు తదితర అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా నమోదు చేయించాలని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఉద్దేశం, ప్రయోజనాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సీఎస్ సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాలు, ప్రజా సమావేశాల ద్వారా పథకం వివరాలను ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించిన మార్గదర్శకాల ప్రకారం వనపర్తి జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవానికి, ప్రత్యేక శిబిరాల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు సేకరించేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ ఉమాదేవి, సిపిఓ హరికృష్ణ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో ఆర్థిక భరోసా



- **అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ**

**మెదక్, నవంబర్ 19 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్రంలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,సంబంధిత అధికారుల తో పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ పథకం కింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలన్నారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందించాలని తెలిపారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని స్పష్టం చేశారు.

నమోదు ప్రక్రియ కోసం గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల ఆధారంగా కుటుంబాలను గుర్తించడం తో పాటు, రేషన్ కార్డుల్లో పేర్లు లేనివారికి, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు దరఖాస్తుల పరిశీలనను**

## గడువులోగా పూర్తి చేస్తాం: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్**





హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కోసం అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు.బుధవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారుల(ఈఆర్ఓలు)తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా పునఃరూపకల్పన (డి నోవో) ప్రక్రియలో భాగంగా చేపడుతున్న చర్యలను వివరించారు.సమావేశంలో డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేటురు మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, ఆదేశాలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పనలో పారదర్శకత, కచ్చితత్వం పాటిస్తూ, ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, జిల్లాలో ఫారం18 దరఖాస్తుల స్థితిగతులు, పరిశీలన పురోగతిని డిప్యూటీ ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదుకు అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నియమ నిబంధనల అనుసారంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.మహబూబ్‌నగర్ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఇప్పటివరకు మొత్తం 45,477 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. గతంలో వచ్చిన దరఖాస్తులతో పోలిస్తే ఈసారి సుమారు 10 వేల దరఖాస్తులు అదనంగా వచ్చినట్లు తెలిపారు. వీటిలో సుమారు 1,600 దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ కోసం పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా మరో రెండు రోజుల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ, దరఖాస్తుల పరిశీలనలో నాణ్యతతో పాటు నిర్దేశిత సమయంలో పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ ఈ నెల 20వ తేదీలోగా పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్.డి.ఓ నవీన్, ఎన్నికల డి . టి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# వుదయం కథనానికి స్పందన..

### ఆకాష్ ఫీడ్ మిల్లును సందర్శించిన ఫుడ్ సేఫ్టీ అధికారి

- **జంతువుల ఎముకల ప్రాసెసింగ్‌పై వివరణ..**
- **పరిశ్రమ కార్యకలాపాలపై ప్రజల్లో ఇంకా ప్రశ్నలు!**

**సంగారెడ్డి, నవంబర్ 18:వుదయం**



సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామ శివారులో కొనసాగుతున్న ఆకాష్ ఫీడ్ మిల్లుపై వుదయం పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రాజేశ్వర్ పరిశ్రమను సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యకలాపాలపై ఆరా తీశారు.

పరిశ్రమలో ఏం తయారు చేస్తున్నారు? జంతువుల ఎముకలను ఎందుకు ప్రాసెస్ చేస్తున్నారు? వాటి నుంచి వెలువడే ముడి పదార్థాలను ఎక్కడ వినియోగిస్తున్నారు? అన్న అంశాలపై స్థానికంగా వ్యక్తమవుతున్న సందేహాల నేపథ్యంలో అధికారి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సందర్భంగా ఆకాష్ ఫీడ్ మిల్లులో పౌల్ట్రీ కోళ్లకు అవసరమైన దాణా తయారు చేస్తున్నట్లు రాజేశ్వర్ వివరించారు. జంతువుల ఎముకలను ప్రాసెస్ చేయడం ద్వారా లభించే ముడి పదార్థాలను వివిధ అవసరాలకు వినియోగిస్తారని, ఎముకల నుంచి సేకరించే నూనెను సబ్బులు, ఫేస్‌ప్యాక్‌ల తయారీలో ఉపయోగిస్తారని తెలిపారు.అయితే అధికారి ఇచ్చిన వివరణతోనే ప్రజల్లో ఉన్న సందేహాలన్నీ తొలగిపోతాయా? పరిశ్రమలో అనుసరిస్తున్న ప్రాసెసింగ్ విధానాలు, వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ చర్యలపై సంబంధిత శాఖలు పూర్తిస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

వివరణలకే పరిమితమా.. క్షేత్రస్థాయి తనిఖీలు ఉంటాయా? అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. ప్రజారోగ్యానికి ఎలాంటి ముప్పు లేకుండా పరిశ్రమ నిబంధనల ప్రకారం నడుస్తుందో లేదో సంబంధిత శాఖలు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

**వందేమాతరం క్యాంపులో**

## సిద్దిపేట జిల్లా యువత ప్రతిభ




- **రాయ్‌పూర్ లోక్‌భవన్‌లో గవర్నర్ రమేణ్ డేకా చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌లో నవంబర్ 17 నుంచి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వందేమాతరం క్యాంపులో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన 15 మంది యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువత తమ ప్రతిభను చాటుకుంటున్నారు.క్యాంపులో భాగంగా రెండో రోజు రాయ్‌పూర్‌లోని లోక్‌భవన్‌లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర గవర్నర్ రమేణ్ డేకా యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా యువతకు గవర్నర్ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.యువత తమలోని ప్రతిభను వెలికితీసుకుంటూ సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలని సూచించారు.వివిధ ప్రాంతాలకు చెందిన యువతతో పరిచయాలు పెంపొందించుకోవడం, భిన్న సంస్కృతులు, సంప్రదాయాలను తెలుసుకోవడం, జాతీయ సమైక్యతా భావాన్ని బలోపేతం చేయడం ఈ క్యాంపు ప్రధాన ఉద్దేశమని పాల్గొన్న యువత తెలిపారు.జాతీయ స్థాయి వందేమాతరం క్యాంపులో పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని, కొత్త అనుభవాలను అందించిందని సిద్దిపేట జిల్లా యువత సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు దేశ ఐక్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో విజయ్ లక్ష్మణ్ రాజు నరేష్ అనిల్ సాయిరాం వంశీ ఆదివార్ధనరెడ్డి తదితరులు ఉన్నారు.

## పొగమంచు పొంచి ఉంది.. వాహనదారులూ తస్మాత్ జాగ్రత్త..!

- **శీతాకాల ప్రయాణాల్లో అప్రమత్తత అత్యవసరం..**
- **రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి.**
- **జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు.**

**మెదక్,నవంబర్ 18 (



## 8వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ – 2026 తెలంగాణ లోగో మరియు మస్కట్ పోస్టర్ ఆవిష్కరణ

**రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న *8వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026*కు సంబంధించిన లోగో మరియు మస్కట్ పోస్టర్‌ను ఈరోజు రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (IDOC), కొంగరకలాన్‌లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, ఐ.ఏ.ఎస్. గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శ్రీమతి ఎస్. స్వర్ణలత, డిప్యూటీ కలెక్టర్ మరియు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026 సరోర్నగర్ స్టేడియం వేదిక ఇన్‌చార్జి శ్రీమతి కె. అనూష, సూపరింటెండెంట్ శ్రీ సత్యనారాయణమూర్తి, M.Sudhakar తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గారు మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి జాతీయ స్థాయి క్రీడా పోటీలు తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమని, యువ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తి, ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026లో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని సరోర్నగర్ ఇండోర్ స్టేడియంలో జిమ్నాస్టిక్స్ మరియు ఖోఖో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎస్. స్వర్ణలత తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026పై ప్రజల్లో, ముఖ్యంగా యువత మరియు విద్యార్థుల్లో అవగాహన కల్పించడంతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.

# ఏళ్ల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారదిశగా అడుగులు

- **రూ.1.40 కోట్లతో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణం**
- **రాజీవ్ కాలనీలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):**



తాండూరు పట్టణ ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన సమస్యకు పరిష్కారం చూపే దిశగా అడుగులు పడ్డాయి. పట్టణంలోని రాజీవ్ కాలనీలో రూ.1.40 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి మంగళవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇప్పటివరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చే ప్రజలు సైతం సరైన వసతులు లేక అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే నూతన భవన నిర్మాణానికి రూ.1.40 కోట్ల నిధులు కేటాయించి పనులకు శ్రీకారం చుట్టారు.

ఆధునిక సౌకర్యాలతో నూతన భవనాన్ని నిర్మించి ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో పాటు వ్యాపారస్తులు, డాక్యుమెంట్ రైటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నూతన భవనం అందుబాటులోకి వస్తే తాండూరు ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత సులభతరం కావడంతో పాటు, అధికారుల విధుల నిర్వహణకు కూడా అనుకూలమైన వాతావరణం ఏర్పడనుంది. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్పర్సన్ నిరంజ బాల్ రెడ్డి వైస్ చైర్మన్ రజాక్ మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు శ్రీకాంత్, వేణు, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, జుంటుపల్లి వెంకటేష్, ప్రభాకర్ గౌడ్, నా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటయ్య పాల్గొన్నారు



## షాబాద్ మండలం 100% అక్షరాస్యతా దిశగా – ULLAS

**షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా**

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వాలంటీర్లతో కలిసి నిరక్షరాస్యుల గుర్తింపు కోసం ఖచ్చితమైన ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించడం జరిగింది.

సూచనల మేరకు, సర్వే ఫారాలను Matching & Batching చేసి, ఫోల్డర్లు & పెన్నులతో గ్రామ పంచాయతీ వారీగా సిద్ధం చేయడం జరిగింది.

సర్వే ఫారాలు & పెన్నులు అందరు ఫీల్డ్ ఫంక్షనరీలకు - పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, VBRAMG ఫీల్డ్ స్టాఫ్, VOAs & CCs SERP - పంపిణీ చేసి, 5 పని దినాలలో సర్వే పూర్తి చేయాలని సూచించడం జరిగింది.

ఒక్క ఇల్లు కూడా మిగిలిపోకుండా, ప్రతి నిరక్షరాస్యుడిని గుర్తించేందుకు అందరు సర్పంచ్ లు పూర్తి సహకారం అందించాలని కోరడం జరిగింది.

# బాల్య వివాహాలు బాలల భవిష్యత్తుకు అడ్డుకావద్దు– ఆశ్రిత జిల్లా కోఆర్డినేటర్ గణేష్

- **బాల్యాన్ని కాపాడండి.. భవిష్యత్తును నిర్మించండి**
- **బాల్య వివాహాల నిషేధ చట్టంపై విద్యార్థులకు అవగాహన**

**దుబ్బాక ప్రతినిధి (మిరుదొడ్డి), నవంబర్ 18, వుదయం:**



బాల్య వివాహాలు బాలల బంగారు భవిష్యత్తుకు అడ్డుకావద్దని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్య ద్వారా జీవితంలో స్థిరపడాలని ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గణేష్ సూచించారు. బాల్యాన్ని కాపాడుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆదేశాల మేరకు మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిషేధ చట్టం-2006పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. శారద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గణేష్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా, వాటిలో పాల్గొన్నా చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని వివరించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో స్థిరపడిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని సూచించారు. సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో అనవసర అంశాల పట్ల ఆకర్షితులై విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, బాల కార్మికులు కనిపించినా, బాలబాలికలు శారీరక, మానసిక, లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు గుర్తించినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం అందించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. శారద మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో సామాజిక మాధ్యమాల ప్రభావంతో విద్యార్థులు చదువుపై దృష్టి సారించలేకపోతున్నారని అన్నారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, ఆశ్రిత వంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆశ్రిత ప్రతినిధి వీణ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి గొప్ప కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా బాలికలు ఆత్మవిశ్వాసం, ధైర్యంతో ముందుకు సాగాలని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్వయంగా జీవితంలో స్థిరపడిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని తెలిపారు. టీనేజ్ వయసులో అనవసర ఆకర్షణలకు లోనై భవిష్యత్తును దెబ్బతీసుకోవద్దని సూచించారు. అనంతరం 'బాల్య వివాహ రహిత భారతదేశం' గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రిత ప్రతినిధి రమేష్, స్టూడెంట్ కౌన్సిలర్ చంద్రయ్య, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆది జాంబవ డప్పుల సంఘం ఆవిర్భావ సభ




**నారాయణపేట టౌన్ నవంబర్ 18(వుదయం ప్రతినిధి)**

ఆది జాంబవ డప్పుల సంఘం ఆవిర్భావ సభ సందర్భంగా పట్టణంలో డప్పు కళాకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు యు. మహేష్ పేట రాంలీలా మైదానం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం సత్య నారాయణ చౌరస్తా వద్ద యూ. మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ సభలో డప్పుకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డప్పు కళాకారులకు నెలకు రూ.6 వేల పింఛన్ అందించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని, బీమా పథకంతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సదుపాయాలు కల్పించాలని మీ అందరి సహకారం తో జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి దృష్టికి తీసుకుపస్తామన్నారు. త్వరల్లోనే డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అసెంబ్లీలో రాష్ట్రంలో ఉన్న డప్పులు కళాకారుల హక్కుల కోసం మాట్లాడే విధంగా కృషి చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉంటేనే మన హక్కులను సాధించుకోవచన్నారు. డప్పు కొట్టిన చేతులతో డాలర్లు సంపాదించే స్థాయికి కళాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. పేట జిల్లా లో మొట్టమొదటి సారిగా 500మంది డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించడం సంతోషకరమ్మన్నారు.అన్ని శుభకార్యాలకు, వివిధ కార్యక్రమాలకు డప్పులు కొట్టిన మనం ఇకపై మన హక్కుల సాధన కోసం డప్పులు కొడదామని పిలుపునిచ్చారు.

**ఆది జంభవ డప్పుల సంఘం జిల్లా కమిటీ....**

ఆది జంభవ డప్పుల సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులుగా కూన్సీ రాజు. ప్రధాన కార్యదర్శి తిమ్మయ్య తో పాటు మరి కొందరిని కమిటీ సభ్యులుగాఏక గ్రీవంగా

ఎన్నుకున్నారు.ఆవిర్భావ సభలో వార్డు కౌన్సిలర్ భరత్, వివిధ సంఘాల నాయకులు ఈశ్వర మ్మ, వడెప్ప, రమేష్, చంటి శివ, నర్సింహా, కృష్ణయ్య, పాండు, డప్పు కళాకారులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ అభివృద్ధికి రూ.1.50 కోట్ల నిధులు



- **సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**బాలానగర్, నవంబర్ 18: వుదయం**

బాలానగర్ మండల కేంద్రం అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా బాలానగర్ మండల కేంద్రంలో రూ.1.50 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రహదారుల సమస్యలను పరిష్కరించడంతో పాటు మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అండర్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. నిధులను సద్వినియోగం చేసుకుంటూ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిష్టారం గ్రామంలో కొనసాగుతున్న గ్రామ శివారు భూముల రీసర్వే పనులను

# పరిశీలించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ

**మహబూబ్ నగర్**





మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం కిష్టారం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి జె.ఎల్.బి. హరిప్రియ పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం భూముల సరిహద్దులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి, భూ రికార్డులను మరింత కచ్చితత్వంతో నవీకరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా జడ్చర్ల తహశీల్దార్ శ్రీ నర్సింగ్ రావుతో కలిసి గ్రామ శివారు (Village Boundary) కొలతల ప్రక్రియను పరిశీలించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్ మరియు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమక్షంలో జరుగుతున్న సర్వే పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సర్వే నిర్వహిస్తున్న తీరును సమీక్షించి, భౌతిక కొలతలు, సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను పరిశీలించారు. సర్వే పనుల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో నిర్వహించాలని సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి సర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణలో ఎదురవుతున్న సమస్యలు, సందేహాలను అడిగి తెలుసుకుని, శాస్త్రీయ పద్ధతిలో చేపడుతున్న రీసర్వే ద్వారా భూముల సరిహద్దులపై స్పష్టత ఏర్పడటంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుతాయని, ప్రభుత్వ భూ రికార్డులు మరింత విశ్వసనీయంగా మారుతాయని వివరించారు. సర్వే బృందాలు అన్ని రకాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన భూ వివరాలను సేకరించాలని, సర్వే విధానంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వం పాటిస్తూ ప్రజల భాగస్వామ్యంతో సర్వే పనులను చేపట్టాలని స్పష్టం చేశారు. రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా, నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు రైతులు, గ్రామ ప్రజలు రెవెన్యూ మరియు సర్వే శాఖ అధికారులకు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి జె.ఎల్.బి. హరిప్రియ విజ్ఞప్తి చేశారు.

## కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి.. నాణ్యతలో రాజీ పడొద్దు**

**మిడ్జిల్, నవంబర్ 18, వుదయం**

మిడ్జిల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ సంబంధిత గుత్తేదారుతో మాట్లాడి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల్లో మరింత వేగం పెంచి, విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయితే విద్యార్థులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ తనిఖీలో మిడ్జిల్ మండల తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ శంకర్, ప్రత్యేక అధికారి కవిత, వెంకటయ్య, రామ్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడిఫైడ్ సైలెన్సర్లపై పోలీసుల ఉక్కుపాదం!



- **200 సైలెన్సర్లు స్వాధీనం.. రోడ్డు రోలర్‌తో ధ్వంసం**
- **అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు: డీఎస్పీ సత్యయ్య గౌడ్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: వుదయం**

ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని అధిక శబ్దాలతో రోడ్లపై హల్‌చల్ చేసే ఆకతాయిల ఆటలకు పోలీసులు చెక్ పెట్టారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనదారులపై సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మోడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న సుమారు 200 ద్విచక్ర వాహనాలను గుర్తించారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు వాహనాలకు అమర్చిన నిబంధనలకు విరుద్ధమైన సైలెన్సర్లను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సుమారు 200 సైలెన్సర్లను రోడ్డు రోలర్ సహాయంతో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యయ్య గౌడ్ మాట్లాడుతూ.. మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని పెద్దపెద్ద శబ్దాలతో రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సహించేది లేదన్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించే ఇటువంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే వారిపై నిరంతర నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే సైలెన్సర్ల తొలగింపుతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే పోలీసుల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, రూరల్ సీఐ నయీముద్దీన్, టౌన్ సీఐ రాము నాయుడు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎఎంసీ కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన

- **డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి కమిషనర్ ఆదేశాలు**
- **నిరుపయోగ కేబుళ్ల తొలగింపునకు కఠిన సూచనలు**

**వుదయం ప్రతినిధి కీసర నవంబర్ 18,**



ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వివిధ విభాగాల అధికారులతో కలసి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు, డ్రైనేజీ సమస్యలు, పారిశుద్ధ్య నిర్వహణను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. లింగాలకుంట వద్ద డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్యను పరిశీలించిన కమిషనర్, శాశ్వత పరిష్కారం కోసం తక్షణమే సంబంధిత ఫైల్ సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఘట్‌కేసర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న టీడీఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సన్‌సైన్ పార్క్ సమీపంలోని గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ (జివిపి)ను తనిఖీ చేసి, పరిసర ప్రాంతాల్లో నిరంతరం పారిశుద్ధ్యం పాటించాలని సిబ్బందికి ఆదేశించారు. బోగారం, కరీంగూడ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలను త్వరగా సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం రాంపల్లి చౌరస్తా వద్ద లైన్ మార్కింగ్ పనులను, ఇస్మాయిల్ ఖాన్‌గూడ వద్ద బెల్ మౌత్ ప్రాంతాన్ని పరిశీలించారు. సర్కిల్ పరిధిలో ప్రమాదకరంగా వేలాడుతున్న, నిరుపయోగంగా ఉన్న కేబుళ్లను తక్షణమే తొలగించాలని కేబుల్ ఆపరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణీ రెడ్డి, సర్కిల్ కు చెందిన వివిధ విభాగాల అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు కి క్రిస్మస్ వేడుకల ఆహ్వానం



**కాప్రా (వుదయం ప్రతినిధి ) నవంబర్ 18, మేడ్చల్ జిల్లా**

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో పాస్టర్ తిమోతి గారి నేతృత్వంలో నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకల నిర్వహణ గురించి వివరించి, క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మత సామరస్యం, సోదరభావం, ప్రేమ, శాంతి సందేశాలను చాటిచెప్పే క్రిస్మస్ వేడుకలను అందరి సహకారంతో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**నిజాంపేట ,వుదయం**

నిజాంపేట మండలంలోని నందిగామ నస్కల్ నందగోకులం గ్రామాలలో సర్పంచ్ ల స్పప్న రమేష్, నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ బను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలలో రేషన్ డీలర్లకు రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ కార్డుల మంజూరు రేషన్ కార్డుల అప్డేట్ రేషన్ కార్డుల పంపిణీ అంటే కార్యక్రమంతో శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం శ్రీవారు సీఎం రేవంత్ రెడ్డి గ్రామాలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేయడం పంపిణీ చేయడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్ర అంజిరెడ్డి పంచాయతీ కార్యదర్శి యాదలక్ష్మి, మమత, రేషన్ డీలర్ పల్ల రేఖ, దేశెట్టి రాజు, రజిని, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వెంచర్‌లో అనుమానాస్పదంగా శివలింగం, నందీశ్వరుడి విగ్రహాలు!

- **విగ్రహాలు అక్కడికి ఎలా వచ్చాయి? ఎవరు తీసుకొచ్చారు? స్థానికుల్లో చర్చ.. భక్తుల ఆవేదన**

**నవాబుపేట, నవంబర్ 18, వుదయం**



నవాబుపేట మండలం చౌదూర్ గ్రామ శివారులోని కాకర్జాల తండా పరిధిలో శివలింగం, నందీశ్వరుడి విగ్రహాలు అనుమానాస్పద స్థితిలో కనిపించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పెరుమాళ్ల హనుమాన్ ఆలయ సమీపంలోని ఓ వెంచర్‌లో ఈ విగ్రహాలు నిర్లక్ష్యంగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. హిందూ సంప్రదాయంలో ఎంతో పవిత్రంగా భావించే శివలింగం, నందీశ్వరుడి విగ్రహాలు ఇలా బహిరంగ ప్రదేశంలో నిర్లక్ష్యంగా పడి ఉండటంపై భక్తులు, స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవతామూర్తులకు తగిన గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ విగ్రహాలు అసలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరు ఇక్కడికి తీసుకొచ్చారు? వెంచర్‌లో ఎందుకు ఉంచారు? ఏదైనా ఆలయ నిర్మాణం కోసం తీసుకొచ్చి వదిలేశారా? లేక ఇతర కారణాలు ఉన్నాయా? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనకు సంబం

# నిద్ర పట్టడం లేదా?

## చక్కని ఆరోగ్యం



అందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు ప్రశాంతంగా నిద్ర పోవడం ముఖ్యం. కానీ ప్రస్తుతం వివిధ కారణాల వల్ల చాలామందికి సుఖనిద్ర కరువవుతోంది. అందుకే రాత్రుళ్లు నిద్రకు ఉపక్రమించే ముందు కొన్ని పానీయాలు తాగితే సుఖంగా నిద్ర పడుతుందంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..సాధారణంగా నిద్ర సరిగ్గా పట్టకపోవడానికి మెగ్నీషియం లోపం కూడా ఓ కారణమే. కాబట్టి నిద్రకు ఉపక్రమించడానికి ముందు అరటిపండు స్మూతీ తీసుకోవడం వల్ల సుఖంగా అందానిద్ర నికి కొలమానాలు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. కానీ, వయసు ఎంతైనా సరే... ప్రకాశవంతమైన, ఆరోగ్యకర పడుతుందంటున్నారు నిపుణులు. దీని కోసం ఒక అరటి పండు, రెండు చెంచాల ఆల్మండ్ బటర్, కప్పు పాలు బ్లెండర్‌లో వేసి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని గ్లాసులోకి తీసుకొని నేరుగా తాగేయచ్చు. అరటి పండు, ఆల్మండ్ బటర్‌లో మైన చర్మాన్ని కోరుకోని అమ్మాయిలు ఎవరు? అందుకు రకరకాల సౌందర్య ఉత్పత్తులు వాడుతూ వేల రూపాయలు ఖర్చు చేసేవారూ ఉన్నారు. కానీ అవి పై మెరుగులు మాత్రమే. తక్కువ ఖర్చులో అంతకంటే మెరుగైన ఫలితాలు రావాలంటే ఏం చేయాలో తెలుసా? ద్రాక్ష పళ్లను తినాలి. అవును...ద్రాక్ష చర్మానికి 'సూపర్ ఫుడ్'లా పనిచేస్తుందని 'వెస్ట్రన్ న్యూ ఇంగ్లండ్ యూనివర్సిటీ' తాజా అధ్యయనం చెబుతోంది. ఇవి సూర్యరశ్మి వల్ల దెబ్బతిన్న చర్మాన్ని కాపాడతాయి. పుష్క లంగా ఉంటుంది. ఇది కేవలం ప్రశాంతమైన నిద్రకే కాదు.. కండర, నాడీ వ్యవస్థల పనితీరును మెరుగుపరిచేందుకూ సహకరిస్తుందని చెబుతున్నారు. ఇందులో క్యాలరీలు ఎక్కు వగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునేవారు నిపుణుల సలహామేరకు తీసుకోవాలని సూచిస్తున్నారు. వేడి పాలలో కొద్దిగా వెనీలా ఎసెన్స్, తేనె వేసి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని పడుకునే ముందు కొద్దికొద్దిగా సిప్ చేయాలి. పాలల్లో ఉండే అమైనో ఆమ్లాలు శరీరంలోకి ప్రవేశించిన తర్వాత సెరటోనిన్, మెలటోనిన్ అనే హార్మోన్లు విడుదల య్యేలా చేస్తాయంటున్నారు నిపుణులు. ఫలితంగా నిద్ర బాగా పడుతుందని చెబుతున్నారు. మార్కెట్లో దొరికే చామొమైల్ బ్యాగ్స్‌ని కాసేపు వేడి నీటిలో ఉంచడం వల్ల చామొమైల్ డ్రింక్‌ని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఈ పానీయాన్ని నిద్ర పోవడానికి ముందు తాగడం వల్ల చక్కని నిద్ర సొంతమవుతుందంటున్నారు నిపుణులు. ఒక కప్పు బాదం పాలు తీసుకొని అందులో చిటికెడు యాలకుల పొడి, కొద్దిగా అల్లం వేసి మరిగించాలి. ఈ మిశ్రమం గోరువెచ్చగా అయ్యాక అందులో కొద్దిగా తేనె వేసి కలుపుకోవాలి. ఈ పాలను పడుకునే ముందు తాగితే హాయిగా నిద్రలోకి జారుకోవచ్చని చెబుతున్నారు. రోజూ ఉదయం, రాత్రి వేళల్లో గ్లాసు చెర్రీ జ్యూస్ తాగడం వల్ల ప్రశాంతంగా నిద్ర పడుతుందంటున్నారు నిపుణులు. చెర్రీల్లో ఉండే మెలటోనిన్ అనే పదార్థమే ఇందుకు కారణమట! కేవలం పైన పేర్కొన్న పానీయాలు మాత్రమే కాకుండా.. ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం.. స్క్రీన్ టైమ్ తగ్గించడం..

# నటించనిద్దాం!

'అమ్మా, నేను డాక్టర్... నువ్వేమో పేషెంట్‌వి'... స్తున్నారా? చేయని వ్వండి. ఏం చేసినా అది వాళ్ల ఎదు



'నేను అమ్మని, నువ్వు పాపవి... ఆడుకుందామా' ఇలా అడగని పిల్లలు ఉండరేమో! అయితే, సవాలక్ష పనులతో అలసిపోయే తల్లులు మాత్రం కొన్నిసార్లు మావల్ల కాదు బాబోయ్ అనేస్తారు కదా... కానీ, ఇలాంటి ఆటలు పిల్లల్లో సృజనాత్మకత, ఊహా శక్తిని పెంచుతాయి. అవొక్కటే కాదు, పిల్లలకు మానసిక ఆరోగ్యాన్నీ ఇస్తాయంటోంది యూనివర్సిటీ ఆఫ్ సిడ్నీ తాజా అధ్యయనం. వీటి ద్వారా స్వేచ్ఛగా తమ భావాలను వ్యక్తపరచడం, ఇతరుల పట్ల సానుభూతి చూపించడం, వాళ్ల దృక్కోణాన్ని అర్థం చేసుకోవడం, ఒకరికొకరు సహకరించుకోవడం వంటివి అలవడతాయట. ఇలా ఆటలాడే పిల్లల్లో మానసిక సమస్యలు, ప్రవర్తనాలోపాలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు పరిశోధకులు. ముఖ్యంగా రెండుమూడేళ్ల పిల్లలను ఈ విధంగా ప్రోత్సహిస్తే స్కూలుకెళ్లే వయసొచ్చేసరికి మంచి ప్రవర్తనతో ఆరోగ్యంగా ఉంటారట. అందుకే, పిల్లలు ఓ బొమ్మని తీసుకొచ్చి అన్నం తినిపించమంటే తినిపించేయండి. లేదూ ఇప్పుడు 'మీరంతా డైనోసార్లు' అంటే.. అలానే నటించండి. వాళ్లనీ నటించనివ్వండి. బొమ్మలు చిందరవందర చేసే గుదలకే సాయపడుతుందట. వస్తువులను మళ్లీ తెచ్చివ్వగలం. కానీ, బాల్యాన్ని కాదు. అందుకే, వీలైనంతగా ఆడనివ్వండి.

# మౌత్‌వాష్.. ఆరోగ్యకరంగా..

మన నోట్లో మంచి బ్యాక్టీరియానే కాదు.. చెడు బ్యాక్టీరియా కూడా ఉంటుంది. ఈ చెడు బ్యాక్టీరియాను తొలగించడానికి చాలామంది మౌత్‌వాష్‌లు ఉపయోగిస్తుంటారు. అయితే మార్కెట్లో లభించే మౌత్‌వాష్‌లలో రసాయనాలు నిండి ఉంటాయి. కాబట్టి, వీలైతే ఇంట్లోనే దీన్ని సహజసిద్ధంగా తయారు చేసుకోవడం మేలంటున్నారు నిపుణులు.

కావాల్సిన పదార్థాలు:
మరిగించిన నీళ్లు – రెండు కప్పులు
పెద్ద దాల్చిన చెక్క ముక్క – ఒకటి
లవంగాలు – ఒక టేబుల్ స్పూన్



అనాస పువ్వులు – మూడు

తయారీ:

మరిగించిన నీటిలో దాల్చిన చెక్క, లవంగాలు, అనాస పువ్వులు వేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని గాలి చొరబడని సీసాలో నింపి.. రెండు రోజుల పాటు గది ఉష్ణోగ్రత వద్ద ఉంచాలి. ఆ తర్వాత వడకట్టుకుని మరో గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకోవాలి. ఇలా తయారుచేసుకున్న మౌత్‌వాష్‌తో రోజుకోసారి 30 నుంచి 40 సెకన్ల పాటు పుక్కిలిస్తే ప్రయోజనం ఉంటుందంటున్నారు నిపుణులు.

సహజసిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన ఈ మౌత్‌వాష్ పంటి నొప్పిని, నోటి దుర్వాసనను దూరం చేసి.. నోటిని శుభ్రపరుస్తుందని చెబుతున్నారు నిపుణులు. అయితే ఇతర దంత, చిగుళ్ల సమస్యలతో దీర్ఘకాలం పాటు బాధపడే వారు మాత్రం దంత వైద్య నిపుణుల్ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# రెండు వారాలు చాలట!



సాధారణంగా వ్యాయామం చేసేటప్పుడు పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం పైనే దృష్టి పెడతారు చాలామంది. ఈ క్రమంలో ఆయా వర్కవుట్స్ వల్ల శరీరంపై పడే ఒత్తిడి, అయ్యే గాయాల గురించి పట్టించుకోరు. ఈ నిర్లక్ష్యమే కొన్ని శరీర భాగాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. 'జాగర్స్ నిపుల్' సమస్య కూడా ఇలాంటిదే! పరుగు, జాగింగ్ వల్ల నిపుల్స్ విషయంలో కలిగే ఒక రకమైన అసౌకర్యమే ఇది. దీనివల్ల చనుమొనల్లో తీవ్రమైన నొప్పి రావడం, కొన్నిసార్లు రక్తం కారడం.. వంటివీ గమనించచ్చు. మరి, ఈ సున్నితమైన పట్టడం, ధరించే దుస్తుల మెటీరియల్.. వంటివీ ఈ సమస్యను తెచ్చిపెడతాయంటున్నారు. ఈ రాపిడి వల్ల చనుమొనలు ఎరుపెక్కడం, వాపు రావడం, పగుళ్లు ఏర్పడడం, కొంతమందిలో రక్తం కారడం.. వంటి లక్షణాలు గుర్తించచ్చంటున్నారు. తీవ్రమైన నొప్పితో పాటు అసౌకర్యాన్ని కలిగించే ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే వ్యాయామం పైనే కాదు.. రోజువారీ పనుల పైనా దృష్టి పెట్టలేమంటున్నారు. శరీరాన్ని వేగంగా కదిలించే వ్యాయామాలు చేసే వారిలో, రన్నర్స్‌లో ఎక్కువగా తలెత్తే ఈ సమస్యను కొన్ని సులభమైన చిట్కాలతో దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. చనుమొనల్లో నొప్పిని తగ్గించుకోవడానికి నిపుల్ లూబ్రికెంట్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని అప్లై చేసుకోవచ్చు. లేదంటే ఇంట్లో ఉండే పెట్రోలియం జెల్లీని వాడినా ఫలితం ఉంటుంది. ఇవి ఒక అది కూడా పైపైన కాకుండా జన్మపుల్లో మార్పు తీసుకొచ్చి చర్మ రక్షణ వ్యవస్థను మెరుగుపరుస్తాయని చెబుతున్నారు పరిశోధకులు. అదీ రెండువారాల్లోనే... ఇంకేం ఎప్పుడైనా చర్మం డల్‌గా అనిపిస్తే, ద్రాక్ష తిని చూడండి. తక్కువ ఖర్చు, ఎక్కువ లాభం.

## 'జాగర్స్ నిపుల్'.. ఏమిటీ సమస్య?

సమస్యను ఎలా పరిష్కరించుకోవాలి? నిపుణులు చెబుతున్న విషయాల గురించి తెలుసుకుందాం రండి.. పరుగు, జాగింగ్‌తో పాటు శరీరంపై ఒత్తిడి కలిగించే కొన్ని రకాల వ్యాయామాలు చేసినప్పుడు కొంతమందిలో చనుమొనల్లో నొప్పి రావడం గమనించచ్చు. 'జాగర్స్ నిపుల్'గా పిలిచే ఈ సమస్యకు వ్యాయామాల తీవ్రతే కారణమనుకుంటారు చాలామంది. కానీ పరిగెత్తేటప్పుడు, శరీరాన్ని వేగంగా కదిలించే వ్యాయామాలు చేసినప్పుడు.. దుస్తులకు, నిపుల్స్‌కు మధ్య రాపిడి జరిగి ఈ సమస్య తలెత్తుతుంది అంటున్నారు నిపుణులు. ఇదొక్కటే కాదు.. బిగుతైన దుస్తులు ధరించడం, చెమట లేయర్‌లా ఏర్పడి.. నిపుల్స్‌కి, దుస్తులకు మధ్య రాపిడి జరగకుండా రక్షణ కల్పిస్తాయని చెబుతున్నారు నిపుణులు. దుస్తుల్లోని చెమట, తడిదనం వల్ల నిపుల్స్‌లో నొప్పి, అసౌకర్యం తీవ్రమవుతాయి. కాబట్టి కాటన్ దుస్తులకు బదులుగా.. సులభంగా ఆరిపోయే సింథటిక్ స్పోర్ట్స్ ఫ్యాబ్రిక్‌లు ధరించడం మంచిదంటున్నారు నిపుణులు. అలాగే ఈ సమస్య నుంచి స్పోర్ట్స్ బ్రా ఉపశమనం కలిగిస్తుందట. కాబట్టి ధరించేవి వదులైన దుస్తులైనా, లేదంటే బిగుతైనవే అయినా.. లోపల స్పోర్ట్స్ బ్రా వేసుకోవడం వల్ల చనుమొనలు-దుస్తులకు మధ్య రాపిడి జరగకుండా జాగ్రత్తపడచ్చని చెబుతున్నారు నిపుణులు. చనుమొనలకు రక్షణ కవచంలా ఉండే ప్రత్యేకమైన బ్యాండేజీలు, నిపుల్ కవర్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని వాడడం వల్ల కూడా సమస్యను దూరం చేసుకోవచ్చట. టాల్కం పౌడర్ చనుమొనల వద్ద ఉండే చెమట, తడిని పీల్చుకొని.. ఆ ప్రదేశాన్ని పొడిగా ఉంచుతుంది. కాబట్టి నిపుల్స్‌పై ఓ లేయర్ మాదిరిగా టాల్కం పౌడర్ అప్లై చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. రాపిడికి గురైన నిపుల్స్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పొడిగా ఉంచుకోవాలి. ఆపై డాక్టర్ సలహా మేరకు యాంటీబయోటిక్ క్రీమ్‌ని అప్లై చేసుకుంటే సమస్య నుంచి త్వరగా ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు.



# తల్లీబిడ్డకి ఏఐ రక్ష!



ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వాలని ప్రతి తల్లీ కోరుకుంటుంది. కానీ, గర్భధారణ సమయంలో కొందరిలో వచ్చే ప్రీ-ఎక్లాంప్సియా ఆ ఆకాంక్షకు అడ్డుకట్ట వేస్తుంది. సరైన సమయంలో దీన్ని గుర్తించి, చికిత్స అందించకపోతే తల్లీబిడ్డా ఇద్దరికీ ప్రమాదమే మరి. అయితే, ఏఐ సాంకేతికత ఉపయోగించి ఈ ప్రమాదాన్ని ముందే కనిపెట్టొచ్చని 'పబ్‌మెడ్ సెంట్రల్' జర్నల్ తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. 'ప్రాంప్ట్' అనే ఏఐ మోడల్‌తో కంటి రెటీనా ఫొటో తీసి, సూక్ష్మ రక్తనాళాల సమూనాలను విశ్లేషించారు శాస్త్రవేత్తలు. దాంతోపాటు వారి క్లినికల్ డేటానూ పోల్చిచూశారు. దీంతో ఎలాంటి ముందస్తు లక్షణాలు కనిపించకముందే గర్భధారణ జరిగిన 14వారాల్లోపే ప్రీ-ఎక్లాంప్సియా వచ్చే ప్రమాదాన్ని అంచనా వేయగలిగారు. పైగా ఈ పద్ధతి ఇప్పుడున్న వాటిలో సురక్షితం, చౌక అయినది కూడా అట. అందుకే, ఈ ప్రక్రియను అన్ని ప్రసూతి కేంద్రాల్లో వినియోగించొచ్చని సూచిస్తున్నారు పరిశోధకులు.

# టీ, కాఫీలకు బదులుగా!

ఉదయం లేవగానే కాఫీ లేదా టీ తాగడం చాలామందికి అలవాటు. కానీ, మన రోజు ఆరోగ్యంగా మొదలవ్వాలంటే... వాటికి దూరంగా ఉంటేనే మంచిదని చెబుతున్నారు నిపుణులు. కాఫీ, టీలకు బదులుగా కొబ్బరి నీళ్లతో రోజుని ప్రారంభించమంటున్నారు. ఇలా ఖాళీ కడుపుతో వీటిని తీసుకుంటే అనేక ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు. రాత్రంతా నిద్రపోవడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది. కాబట్టి ఉదయాన్నే ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లు, ఖనిజాలు అంది రోజంతా కావాల్సిన శక్తి లభిస్తుంది. ఇందులో ఉండే సహజ ఎంజైమ్స్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి కడుపులో మంట, ఎసిడిటీ, గ్యాస్ సమస్యల్ని దూరం చేస్తాయి. వీటిని పరగడుపున తీసుకుంటే కిడ్నీలు, కాలేయంలో ఉన్న వ్యర్థాలన్నీ బయటికి పోయి, కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశం తగ్గుతుంది. వీటిలో ఉండే పొటాషియం శరీరంలో ఉండే సోడియం శాతాన్ని సమతుల్యం చేసి, రక్తపోటుని అదుపులో ఉంచుతుంది. బరువు నియంత్రణలో ఉండాలన్నా.. మెరిసే చర్మం మన సొంతం కావాలన్నా రోజూ ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు తాగితే సరి. వీటిలో కెలోరీలు, చక్కెర తక్కువగా ఉండి బరువు తగ్గడంలో సాయపడతాయి. అయితే ఆరోగ్యపరంగా ఇది ఎంత మేలు చేసినప్పటికీ... కిడ్నీ సమస్యలు, మధుమేహం ఉన్న వాళ్లు వైద్యుల సలహా మేరకే తీసుకోవాలని సూచిస్తున్నారు.



| | | | |
|---|---|---|---|
| సెన్సెక్స్ ▲ 82,532.19 | గోల్డ్ 1,34,971 (10 గ్రాములు) | యూస్ డాలర్ $ 93.4600 | ఎస్ బి ఐ రూ. 7,828.00 |
| నిఫ్టీ ▲ 25,387.40 | సిల్వర్ 1,70,251 (1 కిలో) | బ్రిటన్ పౌండ్ £ 123.2941 | NTPC రూ. 1,030.90 |
| | చమురు 8,150 (రూ. బ్యారెల్ ) | యూరో € 102.7177 | Axis Bank రూ. 1,369.00 |
| | | జపాన్ యెన్ ¥ 0.5864 | HDFC Life రూ. 595.05 |
| | | | ONGC రూ. 223.52 |
| | | | Power Grid రూ. 258.00 |




# టాటా సన్స్ లిస్టింగ్ నిబంధనలు పాటించాలని ఆర్బీఐ ఆదేశం

**సెప్టెంబర్ 11న మినహాయింపు అభ్యర్థనను ఆర్బీఐ తిరస్కరించింది**

టాటా సన్స్ కోసం స్టాక్ మార్కెట్‌లో తప్పనిసరి లిస్టింగ్ మార్గం స్పష్టమైంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఈ విషయాన్ని మొదటిసారిగా లిఖితపూర్వకంగా తెలిపింది. టాటా సన్స్ అప్పర్‌లేయర్ నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ) నిబంధనలన్నిటినీ పాటించాలని ఆర్‌బీఐ ఆదేశించింది. ఆ నిబంధనల్లో అనివార్య లిస్టింగ్ షరతు కూడా ఉందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఈ స్పష్టత టాటా సన్స్ మార్గదర్శకత్వం కోరిన అభ్యర్థనకు ఇచ్చిన జవాబుగా వచ్చింది. టాటా సన్స్ తన నిబంధనల పాటింపుపై మార్గదర్శకత్వం కోరుతూ ఆర్‌బీఐకి అభ్యర్థన పంపింది. ఈ మార్గదర్శకత్వంపై స్పష్టత ఇస్తూ ఆర్‌బీఐ లేఖ పంపింది, అందులో అప్పర్‌లేయర్ ఎన్‌బీఎఫ్‌సీకి వర్తించే అన్ని నియమాలను పాటించాలని టాటా సన్స్‌కు సూచించింది. ఆర్‌బీఐ 2022 సెప్టెంబర్ 30న టాటా సన్స్‌ను అప్పర్‌లేయర్ ఎన్‌బీఎఫ్‌సీ వర్గంలో ఉంచింది. ఆ వర్గీకరణ ప్రకారం కంపెనీ 2025 సెప్టెంబర్ 30 నాటికి, అంటే మూడేళ్లలో, స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కావాలి. అంతకు ముందు టాటా సన్స్ కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీగా రిజిస్ట్రేషన్ సరెండర్ చేయాలని కోరింది. ఆ అభ్యర్థనను ఆర్‌బీఐ తిరస్కరించింది. దీంతో లిస్టింగ్ నుంచి తప్పించుకునే మార్గం మూసుకుపోయింది. ఆర్‌బీఐ అప్పర్‌లేయర్ ఎన్‌బీఎఫ్‌సీ అన్ని నిబంధనలు పాటించాలని కూడా స్పష్టం చేసింది. సంభావ్య చట్టపరమైన అడ్డంకులను దృష్టిలో ఉంచుకుని ఆర్‌బీఐ బాంబే హైకోర్టులో కేవియట్ కూడా దాఖలు చేసింది. లిస్టింగ్‌పై టాటా గ్రూప్‌లోనే భిన్నాభిప్రాయాలు బయటపడ్డాయి. టాటా సన్స్‌లో 66 శాతం వాటా కలిగిన టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయల్ టాటా లిస్టింగ్‌కు మద్దతు ఇవ్వడం లేదు. ఇది కంపెనీ దృష్టిని ఛారిటీ, దీర్ఘకాలిక లక్ష్యాల నుంచి స్వల్పకాలిక లాభాల వైపు మళ్లించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, బోర్డులో అధిక సభ్యులు ఆర్‌బీఐ నియమాలు పాటిస్తూ లిస్టింగ్ వైపు వెళ్లాలని కోరుతున్నారు. 18 శాతం వాటా ఉన్న శాపూర్జీ పల్లోంజీ గ్రూప్ కూడా లిస్టింగ్‌కు మద్దతు ఇస్తోంది. ఈ వ్యవహారంపై ఆర్‌బీఐ ఇంకా కొత్త గడువును ప్రకటించలేదు. నవంబర్ 26న జరిగే టాటా సన్స్ బోర్డు సమావేశంపై ఇప్పుడు అందరి దృష్టి ఉంది.



# ఫిలిప్పీన్స్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించారు



- ఉమ్మడి ప్రకటన ఇంకా విడుదల కాలేదు
- రోములెజ్: ఏ ఒప్పందమూ సంతకం కాలేదు
- ఉమ్మడి ప్రకటన లేదు


ఫిలిప్పీన్స్‌తో అమెరికా ఒక "చాలా పెద్ద" వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ట్రంప్ బుధవారం ప్రకటించారు. మనీలా నుంచి చైనా బయలుదేరుతున్నప్పుడు ఈ ప్రకటన చేశారు. ఫిలిప్పీన్స్ అధ్యక్ష భవనంలో జరిగిన రాష్ట్ర స్థాయి భోజన కార్యక్రమంలో ట్రంప్ ఈ విషయం చెప్పారు. "ఇది ఇప్పటివరకు మనం చేసుకున్న అతిపెద్ద వాణిజ్య ఒప్పందం. రెండు దేశాలకూ ఇది న్యాయమైన ఒప్పందం" అని ఆయన అన్నారు. ఒప్పందం నుంచి అమెరికా రైతులు, ఇంధన రంగం ముఖ్యంగా లాభపడతాయని ట్రంప్ తెలిపారు. ట్రూత్ సోషల్ పోస్టులో ట్రంప్ ఈ ఒప్పందాన్ని మరింత వివరంగా ప్రస్తావించారు. ఫిలిప్పీన్స్‌తో "పూర్తిగా కొత్త వాణిజ్య ఒప్పందం" కుదిరిందని ఆయన రాశారు. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌ను ట్రంప్ ప్రశంసించారు. ఈ ఒప్పందాన్ని "నిజమైన మైలురాయి" అని ఆయన అభివర్ణించారు. తమ ఆహార సరఫరాను వైవిధ్యంగా మార్చుకునే అవకాశాన్ని అమెరికా తమకు అందించిందని ఫిలిప్పీన్స్ వైపు నుంచి కూడా చెప్పారు. ఫిలిప్పీన్స్ అధికారులు ట్రంప్ ప్రకటన తర్వాత జాగ్రత్తగా స్పందించారు. సుంకాల తగ్గింపులు, మార్కెట్ ప్రవేశ హామీలు, పెట్టుబడి చర్యలు వివరించే ఉమ్మడి ప్రకటన ఇంకా విడుదల కాలేదు. అమెరికాలో ఫిలిప్పీన్స్ రాయబారి జోస్ మాన్యుయెల్ రోములెజ్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఆహార సరఫరా, ఇంధన అవసరాలను వైవిధ్యంగా మార్చేందుకు సహకారాన్ని అమెరికా ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. ఏ వాణిజ్య ఒప్పందమూ సంతకం కాలేదా అని అడిగినప్పుడు "ఏదీ లేదు" అని రోములెజ్ సమాధానమిచ్చారు. ఫిలిప్పీన్స్ ప్రభుత్వం పాక్స్ సిలికా ఏఐ సరఫరా గొలుసు ప్రణాళికపై అమెరికాతో ఒప్పందం చేయబోదని మార్కోస్ జూనియర్ ప్రకటించారు. ట్రంప్ రాక ముందే ఈ ప్రణాళిక ఫిలిప్పీన్స్‌లో నిరసనలకు దారితీసింది. స్థానిక ఆదివాసీ, పర్యావరణ సంఘాలు దీనిని వ్యతిరేకించాయి. వైట్ హౌస్, ఫిలిప్పీన్స్ ప్రభుత్వం రెండూ తమ అధికారిక షెడ్యూళ్లలో వాణిజ్య ఒప్పంద చర్చలను చేర్చలేదని రాయిటర్స్ నివేదించింది. ట్రంప్ అపెక్ సదస్సుకు వెళ్తూ ఈ ప్రకటన చేశారు. ఈ సదస్సులో వాణిజ్యం, సరఫరా గొలుసులు, ప్రాంతీయ భద్రత ప్రధాన అంశాలుగా ఉంటాయని భావిస్తున్నారు. మార్కోస్‌తో జరిగిన చర్చల్లో వాణిజ్యం, జాతీయ భద్రత, ఇతర ద్వైపాక్షిక అంశాలు ఉన్నాయని ట్రంప్ చెప్పారు. మార్కోస్‌ను "శక్తివంతమైన నాయకుడు" అని ట్రంప్ పేర్కొన్నారు. ఆయనను, ఆయన కుటుంబాన్ని కలవడం గౌరవంగా ఉందని ట్రంప్ తెలిపారు. మంగళవారం ట్రంప్ థాయ్‌లాండ్ గురించి కూడా మాట్లాడారు. థాయ్‌లాండ్ అమెరికా దిగుమతులపై అన్ని సుంకాలను, గణనీయమైన సుంకేతర అడ్డంకులను తొలగించేందుకు అంగీకరించిందని ట్రంప్ చెప్పారు. ఇది ప్రత్యేక వాణిజ్య ఏర్పాటు కింద జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏర్పాటు రాబోయే వారాల్లో ఖరారు అవుతుందని అంచనా ఉంది.

# డీజిల్‌పై ఎగుమతి పన్ను ₹14



కేంద్ర ప్రభుత్వం డీజిల్, విమాన ఇంధనం (ATF) ఎగుమతులపై విండ్‌ఫాల్ లాభాల పన్నును పెంచింది. పెట్రోల్ ఎగుమతులపై పన్ను మాత్రం సున్నాగానే కొనసాగుతుంది. ఈ మార్పులు నవంబర్ 16 నుంచి ప్రారంభమయ్యే పక్షంలో వర్తిస్తాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ అర్ధరాత్రి జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఈ వివరాలు ఉన్నాయి. డీజిల్ ఎగుమతులపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం (SAED) లీటరుకు ₹11.5 నుంచి ₹14కు పెరిగింది. ATF ఎగుమతులపై పన్ను లీటరుకు ₹11 నుంచి ₹12.5కు పెరిగింది. పెట్రోల్ ఎగుమతులపై SAED, రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ (RIC) రెండూ సున్నాగానే ఉంటాయి. కొత్త రేట్లు వెంటనే అమల్లోకి వచ్చాయి. మూడు వారాల్లోపే ఎగుమతి పన్నులు రెండోసారి పెరిగాయి. అక్టోబర్ 31న జరిగిన మునుపటి సవరణలో డీజిల్ ఎగుమతి పన్ను ₹8.5 నుంచి ₹11.5కు పెరిగింది. ATF పన్ను ₹10.5 నుంచి ₹11కు పెరిగింది. అదే సమయంలో పెట్రోల్ ఎగుమతులపై ఉన్న ₹2.5 పన్నును ప్రభుత్వం రద్దు చేసింది. తాజా మార్పు కేవలం ఎగుమతులకే వర్తిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశీయ వినియోగానికి విడుదలయ్యే పెట్రోల్, డీజిల్ ప్రస్తుత సుంకాల రేట్లలో ఎలాంటి మార్పు లేదు. ఈ వివరాలను మంత్రిత్వ శాఖ ప్రకటనలో స్పష్టం చేసింది. కేంద్రం మార్చి 27, 2026న డీజిల్, ATF ఎగుమతులపై పన్నులు విధించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న సమయంలో ఈ నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ ఎగుమతులపై పన్ను మే 16న ప్రవేశపెట్టారు. ఈ రేట్లను ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షిస్తారు. విండ్‌ఫాల్ పన్ను ప్రవేశపెట్టడం వెనుక ప్రధాన కారణాన్ని ప్రభుత్వం వివరించింది. భౌగోళిక అనిశ్చితి, అంతర్జాతీయ ముడి చమురు ధరల పెరుగుదల సమయంలో ఎగుమతులను నియంత్రించడమే లక్ష్యమని పేర్కొంది. దేశీయ మార్కెట్‌లో ఇంధన లభ్యతను కాపాడటం కూడా ఉద్దేశమని తెలిపింది. ఎగుమతిదారులు అంతర్జాతీయ ధరల ప్రయోజనాన్ని అనవసరంగా పొందకుండా నిరోధించడమూ లక్ష్యమని చెప్పింది. పక్షం రోజుల సవరణ విధానం ద్వారా అంతర్జాతీయ ఇంధన ధరల మార్పులకు అనుగుణంగా ఎగుమతి పన్నులను సర్దుబాటు చేయవచ్చు.


# ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్ ఫ్యాబ్‌లకు 80 శాతం సహాయం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన సెమీకండక్టర్ మరియు డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ 4.0ను సవరించింది. కేంద్ర ప్రభుత్వ ఇండియా సెమీకండక్టర్ మిషన్ రెండో దశతో దీన్ని అనుసంధానించారు. ఈ సవరణను ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా నోటిపై చేశారు. సవరణ ప్రకారం సిలికాన్ ఫ్యాబ్‌లు, డిస్‌ప్లే ఫ్యాబ్‌లు, చిప్ ప్యాకేజింగ్ ప్రాజెక్టులకు కేంద్ర మూలధన సహాయానికి రాష్ట్రం 100 శాతం సరిపోల్చుతుంది. ఫలితంగా సిలికాన్ ఫ్యాబ్‌కు మొత్తం 80 శాతం సహాయం అందుతుంది. అందులో 40 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం ఇస్తాయి. కాంపౌండ్ సెమీకండక్టర్, ఫోటోనిక్స్, సెన్సర్, డిస్క్రీట్ మరియు డిస్‌ప్లే ఫ్యాబ్‌లకు 70 శాతం సహాయం లభిస్తుంది. అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్ యూనిట్లకు కూడా 70 శాతం వర్తిస్తుంది. లెగసీ ప్యాకేజింగ్ యూనిట్లకు 50 శాతం సహాయం అందుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం సిలికాన్ ఫ్యాబ్‌లకు ఇచ్చే 80 శాతం సహాయం ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ. ఒడిశా, తమిళనాడు 65 శాతం ఇస్తుండగా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ 60 శాతం, గుజరాత్ 56 శాతం ఇస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ హెచ్‌ఆర్‌డీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేశ్ ఈ విధానాన్ని వివరించారు. రాష్ట్రంలో చిప్ తయారీకి ఇది సులభమైన, చౌకైన మార్గమని ఆయన అన్నారు.




## ట్రావిస్ హెడ్ గైర్హాజరుతో ఎస్ఆర్‌హెచ్ ఓపెనింగ్ జోడీకి భారీ ఎదురుదెబ్బ



ఎస్ఆర్‌హెచ్‌కు భారీ దెబ్బ: వర్క్‌లోడ్ నిర్వహణ కారణంగా ట్రావిస్ హెడ్ ఐపీఎల్ 2027కు దూరమయ్యే అవకాశం న్యూఢిల్లీ [భారత్], నవంబర్ 17: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) 2027కు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) తమ దూకుడైన ఓపెనింగ్ జోడీ ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలను కోల్పోయే పరిస్థితిలో ఉంది. వర్క్‌లోడ్ నిర్వహణ కారణంగా హెడ్ రాబోయే సీజన్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

## ఐపీఎల్ ఆటగాడిగా ధోనీ వీడ్కోలు; చెన్నై మెంటర్ బాధ్యతలు



ఐపీఎల్ ఆటగాడిగా మహేంద్ర సింగ్ ధోనీ తన కెరీర్‌కు ముగింపు పలికారు. అయితే ఆయన చెన్నై సూపర్ కింగ్స్‌తో బంధం పూర్తిగా తెంచుకోలేదు. ఇకపై ఆయన జట్టు మెంటర్‌గా కొనసాగనున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం ఈ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ధోనీ మెంటర్ బాధ్యతలు చేపడతారు. జట్టులోని యువ ఆటగాళ్లకు ఆయన మార్గదర్శనం చేయనున్నారు. ధోనీ నాయకత్వంలో చెన్నై సూపర్ కింగ్స్ 2010, 2011, 2018, 2021 మరియు 2023లో ఐపీఎల్ ట్రోఫీలు గెలిచింది. ఆయన ఐదు టైటిళ్లు అందించిన జట్టుకే ఇప్పుడు సేవలు అందిస్తారు. ఈ బాధ్యత ఆయన కెరీర్‌కు కొత్త అధ్యాయంగా మారనుంది. ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ 14 మ్యాచ్‌లలో ఆరు మాత్రమే గెలిచింది. జట్టు ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకుంది. వరుసగా మూడు సీజన్లుగా ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో జట్టు కోచింగ్ సిబ్బందిలోనూ మార్పులు జరిగాయి. జహీర్ ఖాన్ హెడ్ కోచ్‌గా నియమితులయ్యారు. ధోనీ, జహీర్ కలిసి యువ ఆటగాళ్లను తీర్చిదిద్దనున్నారు. ధోనీ చెన్నై జట్టుకు ఎల్లప్పుడూ ముఖ్యమైన భాగంగా ఉంటారని యాజమాన్యం పేర్కొంది.

# ఢిల్లీ క్యాపిటల్స్ 16 మంది ఆటగాళ్లను రిటైన్ చేసి 9 మందిని విడుదల చేసింది

**ఈ సీజన్‌లో జట్టు అదృష్టం మారుతుందని సౌరవ్ గంగూలీ నమ్మకం వ్యక్తం చేశారు**

ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ 2027 కోసం 16 మంది ఆటగాళ్లను రిటైన్ చేసింది. అదే సమయంలో 9 మంది ఆటగాళ్లను విడుదల చేసింది. ఈ ప్రకటనను జట్టు మంగళవారం విడుదల చేసింది. రిటైన్, విడుదల జాబితాలను జట్టు ఒకేసారి వెల్లడించింది. ఫ్రాంచైజీకి ప్రస్తుతం 39.5 కోట్ల రూపాయల పర్స్ మిగిలి ఉంది. ఈ మొత్తాన్ని ఐపీఎల్ 2027 మినీ వేలంలో ఖర్చు చేయవచ్చు. జట్టు స్క్వాడ్‌ను పూర్తి చేయడానికి మరికొంతమంది ఆటగాళ్లు అవసరం. వారిలో 4 మంది విదేశీ ఆటగాళ్లు ఉండాలి. విడుదలైన ఆటగాళ్లలో నితీష్ రాణా, కరుణ్ నాయర్, పాతుమ్ నిశాంక, సాహిల్ పరఖ్ ఉన్నారు. అజయ్ మండల్, అభిషేక్ పోరెల్, దుష్మంత చమీర, రెహాన్ అహ్మద్ కూడా జాబితాలో ఉన్నారు. మిచెల్ స్టార్క్‌ను కూడా జట్టు విడుదల చేసింది. స్టార్క్ తన అందుబాటులో లేకపోవడాన్ని ముందే తెలియజేశాడు. జట్టు రిటైన్ చేసిన ఆటగాళ్లలో అక్షర్ పటేల్, ఆశుతోష్ శర్మ, రిషబ్ పంత్, ట్రిస్టన్ స్టబ్స్ ఉన్నారు. కెప్టెన్ అక్షర్ పటేల్‌ను వదులుకోబోమని జట్టు స్పష్టం చేసింది. క్రికెట్ డైరెక్టర్ సౌరవ్ గంగూలీ ఈ నిర్ణయాన్ని వివరించారు. సౌరవ్ గంగూలీ ఆగామి సీజన్‌లో జట్టు అదృష్టం మారుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. పంత్ తిరిగి జట్టులోకి రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆయన యువ ఆటగాళ్లు సమీర్ రిజ్వీ, ఆశుతోష్ శర్మలపై ఆశలు పెట్టుకున్నారు. గంగూలీ ప్రకారం, జట్టు ఈ ఇద్దరు యువ ఆటగాళ్లపై ఇప్పటికే గణనీయంగా పెట్టుబడి పెట్టింది. సమీర్ రిజ్వీ ఆట గణనీయంగా మెరుగుపడిందని ఆయన చెప్పారు. ఆశుతోష్ శర్మ జట్టు కోసం కీలక ఆటగాడని గంగూలీ అభిప్రాయపడ్డారు. డీసీ తీసుకున్న ఈ నిర్ణయాలు ఆటగాళ్ల మధ్య కొత్త ఉత్సాహాన్ని తెస్తాయని భావిస్తున్నారు. జట్టు ఆగామి సీజన్‌లో బలమైన ప్రదర్శన ఇస్తుందని ఫ్రాంచైజీ నమ్ముతోంది. ఈ నిర్ణయాలకు తుది రూపం వేలం సమయంలో కనిపించనుంది. ఐపీఎల్ 2027 మినీ వేలం నవంబర్ 17న నిర్వహించే ప్రణాళికతో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్, విడుదల జాబితాలను మంగళవారం అధికారికంగా ప్రకటించింది.



# హాంకాంగ్ ఓపెన్ 2026లో సాత్విక్-చిరాగ్ జోడీ లీ-యాంగ్‌పై ఉత్కంఠభరిత విజయం సాధించింది

**మూడో గేమ్‌లో నాలుగు మ్యాచ్ పాయింట్లు కాపాడుకుని భారత జోడీ విజయం సాధించింది**

హాంకాంగ్‌లో జరుగుతున్న హాంకాంగ్ ఓపెన్ 2026 టోర్నమెంట్‌లో భారత స్టార్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి మూడు వరుస తొలి రౌండ్ ఓటముల పరంపరను ముగించారు. మంగళవారం చైనీస్ తైపీకి చెందిన లీ జేహుయ్, యాంగ్ పో హ్సువాన్‌లపై ఉత్కంఠభరిత విజయం సాధించారు. ఐదో సీడ్ భారత జోడీ, ప్రపంచ ర్యాంకింగ్‌లో ఆరో స్థానంలో ఉంది. ఒక గంట ఎనిమిది నిమిషాలపాటు సాగిన పోరులో వారు 15వ ర్యాంకు జోడీని ఓడించారు. ఈ విజయంతో లీ, యాంగ్‌లపై వారి అజేయ ముఖాముఖి రికార్డు 80కి పెరిగింది. తొలి గేమ్‌లో సాత్విక్, చిరాగ్ మంచి ఆరంభం ఇచ్చి ఆధిక్యం సాధించారు. అయితే ప్రత్యర్థులు తిరిగి పుంజుకుని స్కోరును 1111 వద్ద సమం చేశారు. భారత జోడీ 1516 వరకు పోటీలో నిలిచింది, కానీ చైనీస్ తైపీ జోడీ వరుసగా ఐదు పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌ను ఇరు జోడీలు 1111తో సమంగా ప్రారంభించాయి. భారత జోడీ దూకుడు పెంచి వరుసగా ఐదు పాయింట్లు సాధించి ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే ఆ గేమ్‌ను ముగించి మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లారు. మూడో గేమ్‌లో సాత్విక్, చిరాగ్ మొదట 37తో వెనుకబడ్డారు. మూడో గేమ్‌లో భారత జోడీ తిరిగి పుంజుకుని విజయానికి దగ్గరగా వచ్చింది. 2018 స్కోరు వద్ద విజయం ఇంకా కొద్ది అడుగుల దూరంలోనే ఉంది. అయితే లీ, యాంగ్ వరుసగా మూడు పాయింట్లు సాధించి 2120 వద్ద మ్యాచ్ పాయింట్ దక్కించుకున్నారు. భారత జోడీ ఆ అవకాశాన్ని కాపాడుకుని, 22 21 వద్ద తమ మ్యాచ్ పాయింట్‌ను కూడా సాధించింది. ఇరు జోడీలు వెనక్కి తగ్గకపోవడంతో నిర్ణయాత్మక గేమ్ 'ఓవర్‌టైమ్'లోకి వెళ్లింది. ఈ దశలో సాత్విక్, చిరాగ్ నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని పోటీలో నిలిచారు. చివరికి స్కోరు 2626తో సమంగా నిలిచింది. ప్రత్యర్థి రిటర్న్‌లో తప్పిదం చేయడంతో భారత జోడీ 2826తో విజయం సాధించి మ్యాచ్‌ను ముగించింది. ఈ కఠినమైన విజయం, ఆసియా క్రీడలు 2026, డెన్మార్క్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్‌లలో వరుసగా తొలి రౌండ్‌లోనే ఓడిపోయిన మాజీ ప్రపంచ నంబర్ వన్ జోడీకి సకాలంలో ఊతమివ్వనుంది. సాత్విక్, చిరాగ్ చివరిగా సెప్టెంబర్‌లో చైనా మాస్టర్స్ సూపర్ 750 టైటిల్ గెలిచారు. అంతకుముందు మేలో సింగపూర్ బ్యాడ్మింటన్ ఓపెన్ గెలిచి ఈ సీజన్‌లో రెండో టైటిల్ సాధించారు. మరోవైపు ధృవ్ కపిల, రాధిక శర్మ రెండు క్వాలిఫయింగ్ మ్యాచ్‌లు గెలిచి మిక్స్‌డ్ డబుల్స్ మెయిన్ డ్రాలో స్థానం సంపాదించారు. భారత జోడీ తమ తొలి క్వాలిఫయర్‌లో హాంకాంగ్ చైనాకు చెందిన చెంగ్ యింగ్ కిట్, లియుంగ్ యుయెట్ యీలను ఓడించింది. తదుపరి మ్యాచ్‌లో వారు నాలుగో సీడ్ జోడీ గువో జిన్వా, చెన్ ఫాంగ్హుయ్‌లతో తలపడతారు.



# బెంగళూరులో టెన్నిస్ లీగ్ సీజన్ 5 ప్రారంభం




బెంగళూరు (కర్ణాటక) [భారతదేశం], నవంబర్ 18: ప్రపంచ టెన్నిస్ లీగ్ (WTL) తన ఐదో సీజన్ కోసం అంతర్జాతీయ టెన్నిస్‌లోని అతిపెద్ద పేర్లను బెంగళూరుకు తీసుకువస్తోంది. మాజీ ప్రపంచ నంబర్ 3 ఎలీనా స్విటోలినా, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత బెలిండా బెన్సిచ్, మాజీ ప్రపంచ నంబర్ 1 కరోలినా ప్లిస్కోవా, వింబుల్డన్ ఫైనలిస్ట్ నిక్ కిర్గియోస్, రెండుసార్లు వింబుల్డన్ డబుల్స్ ఛాంపియన్ హ్యారీ హెలియోవారా 16 మంది ఆటగాళ్ల జాబితాలో ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తున్నారు. ఐకానిక్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ లైసెన్స్ పొంది నిర్వహించే ఈ లీగ్ 2026 డిసెంబర్ 17 నుంచి 20 వరకు కర్ణాటక స్టేట్ లాన్ టెన్నిస్ అసోసియేషన్ (కేఎస్ఎల్టీఏ) వద్ద జరగనుంది. WTL విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఈ లీగ్ చెన్నై టెన్నిస్ స్టేడియంలో ఆడనుంది. సీజన్ 5లో ఏసేఆర్ఐఎక్స్ఎక్స్ ఈగిల్స్, గేమ్ చేంజర్స్ ఫాల్కన్స్, ఆసీ మావెరిక్స్ కైట్స్, వీబీ రియాల్టీ హాక్స్ అనే నాలుగు జట్లు పోటీపడతాయి. ఈ జట్లలో ఎనిమిది మంది అంతర్జాతీయ ఆటగాళ్లు, భారతదేశపు ప్రముఖ ఎనిమిది మంది టెన్నిస్ ప్రతిభావంతులు ఉంటారు. ఉక్రెయిన్ క్రీడాకారిణి ఎలీనా స్విటోలినా మహిళల జాబితాలో ముందంజలో ఉంది. ఆమె 20 సార్లు డబ్ల్యూటీఏ సింగిల్స్ ఛాంపియన్ కాగా, 2018 డబ్ల్యూటీఏ ఫైనల్స్ విజేత. ఈ ఏడాది ఆమె ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. స్విట్జర్లాండ్‌కు చెందిన బెలిండా బెన్సిచ్ 2020 టోక్యో ఒలింపిక్ సింగిల్స్ స్వర్ణ పతక విజేత. 2025 వింబుల్డన్‌లో ఆమె సెమీఫైనల్స్‌కు చేరింది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన కరోలినా ప్లిస్కోవా మాజీ ప్రపంచ నంబర్ 1. ఆమె రెండుసార్లు గ్రాండ్‌స్లామ్ ఫైనలిస్ట్ కూడా. 2016 యూఎస్ ఓపెన్, 2021 వింబుల్డన్ ఫైనల్స్‌కు ఆమె చేరింది. స్పెయిన్‌కు చెందిన పౌలా బడోసా మాజీ ప్రపంచ నంబర్ 2. 2021 ఇండియన్ వెల్స్ ఛాంపియన్ కూడా ఆమె. గత సీజన్ తర్వాత ఆమె లీగ్‌కు తిరిగి వస్తోంది. పురుషుల జాబితా కూడా ఆసక్తికరంగా ఉంది. ఆస్ట్రేలియాకు చెందిన నిక్ కిర్గియోస్ బెంగళూరు కోర్టులో ఆడనున్నాడు.

# వుదయం సినిమా

# చిరంజీవి–బాబీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'కాకా'



**వుదయం సినిమా:** చిరంజీవి–బాబీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'కాకా', బాలకృష్ణ–గోపీచంద్ మలినేని కాంబోలో వస్తున్న 'దాదా' సినిమాల్లో ఐటమ్ సాంగ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. 'దాదా'లో నర్గీస్ ఫక్రీ కనిపించనుండగా, రితికా సింగ్ పేరు కూడా వినిపిస్తోంది. 'కాకా'లో ఐటమ్ భామ ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.మెగాస్టార్ చిరంజీవి..నటసింహ బాలకృష్ణ ల మాస్ ఇమేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరి సినిమాలు పోటా పోటీగా ఒకేసారి రిలీజ్ అయినా? గ్యాప్ తో రిలీజ్ అయిన ఆ రెండు చిత్రాల మధ్య పోలికలు మాత్రం తెరపైకి వస్తుంటాయి. అదే మాస్ డైరెక్టర్లతో పనిచేస్తే ఆ పోలిక పీక్స్ లో ఉంటుంది. తాజాగా అలాంటి సన్ని వేశమే కని పిస్తోంది. చిరంజీవి కథానాయకుడిగా బాబి దర్శకత్వంలో కాకా పక్కా మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్ లో గతంలో రిలీజ్ అయిన వాల్తేరు వీరయ్య తామెంత మాస్ అన్నది నిరూపించారు.కాకా ' లో అంతకు మించిన మాస్ యాంగిల్ హైలైట్ కానుంది. అలాగే బాలయ్య హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో దాదా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇద్దరు గతంలో మాస్ హిట్లు అందుకున్న ట్రాక్ రికార్డు ఉంది. ఈ నేపథ్యంలో దాదా లో మాస్ కోణం గత చిత్రాలను మించి ఉంటుందన్నది వాస్తవం. ఈ నేపథ్యంలో ఈ రెండు చిత్రాల మధ్య పోలికలకు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా రెండు సినిమాల్లో ఐటం సాంగ్ లు హైలైట్ అవుతున్నాయి. `దాదా `లో బాలయ్య సరసన నర్గీస్ ఫక్రీ ఐటం పాటలో కనిపించనుంది.ఐటం పాటల్లో స్పెషలిస్ట్ అయిన నర్గీస్ నే రంగంలోకి దించడంతో ఈ పాట రేంజ్ అంతకంతకు పెరుగుతుంది.

## చిత్రరంగ కార్యనిర్వాహక కమిటీ సమావేశం

**వుదయం సినిమా:** తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాల యంలో ఇండియాజాయ్ – చిత్రరంగ కార్యనిర్వాహక కమిటీ సమావేశాన్ని బుధవారం నాడు నిర్వహించింది. డిసెంబర్ 7 నుండి 13 వరకు హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో ఇన్వెస్ట్




తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న ఇండియాజాయ్ 2026కు ముందుగా తెలుగు చిత్ర పరిశ్రమను, ఏవీజీసీ–ఎక్స్‌ఆర్ పరిశ్రమను ఒకచోట చేర్చింది. ఈ క్రమంలో తెలుగు పరిశ్రమ నుంచి ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాత లు సి. కళ్యాణ్, ప్రెసిడెంట్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, డి. సురేష్ బాబు, ప్రెసిడెంట్, ఫిలిం ఛాంబర్, వి. ఎన్. ఆదిత్య, ప్రెసిడెంట్, డైరెక్టర్స్ అసోసియేషన్, డాక్టర్. మాదాల రవి, వైస్ ప్రెసిడెంట్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), హరీష్ శంకర్, రాహుల్ రవీంద్రన్, సాయి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో..దిల్ రాజు మాట్లాడుతూ .. ''ఇండియా జాయ్ గ్లోబల్ సమ్మిట్‌ని సక్సెస్ చేయడం సీఎం గారి ఆకాంక్ష. మా తెలు గు పరిశ్రమ ఈ సమ్మిట్‌ను విజయవంతం చేయడం కోసం సహకరి స్తుంది. అందులో భాగంగా మా పరిశ్రమలోని వివిధ విభాగాలను చెందిన ప్రముఖులందరూ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలుగు చిత్ర సీమని గ్లోబల్ స్థాయికి తీసుకు రావాలని సీఎం గారు ప్రణాళికలు రచిస్తుండటం ఆనందంగా ఉంది. ఈ సమ్మిట్ సక్సెస్ చేయడానికి మా వంతుగా కృషి చేస్తామ' ని అన్నారు. సురేష్ బాబు మాట్లాడుతూ .. ''చెన్నె నుంచి హైదరాబాద్‌కి ఇండస్ట్రీ షిఫ్ట్ అయింది. ఇక్కడి ప్రభుత్వాలు తెలుగు సినిమా పరిశ్రమను ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉన్నా యి. గ్లోబల్ లెవెల్‌కి మన పరిశ్రమను తీసుకు వెళ్లాలని ప్రస్తుత ప్రభుత్వం ఆలోచనలు చేస్తుండటం ఆనందంగా ఉంది' అని అన్నారు.ఇండియా జాయ్‌లో కార్యక్రమంలో భాగంగా లక్షకు పైగా అతిథులు పాల్గొన్నారు. నెట్ ఫ్లిక్స్, డిస్నీ, సోనీ, అడోబ్, డినెగ్, ఈఏ స్పోర్ట్స్, యుబిసాఫ్ట్, అన్నపూర్ణ స్టూడియో, రామోజీ ఫిల్మ్ సిటీ ఇతర గ్లోబల్ బ్రాండ్‌లకు సంబంధించిన ప్రతినిధులు విచ్చేశారు. ఈ కార్యక్రమం వందకు పైగా గ్లోబల్ ఇన్వెస్టర్స్, ఓటీటీ ప్లాట్‌ఫామ్స్, ఇంటర్నేషనల్ స్టూడియోలను ఒక చోటకు చేర్చింది.

**వుదయం సినిమా:** ఎస్ ఒరిజినల్స్, రూట్‌నోడ్ సినిమా బ్యానర్ల మీద సృజన్ ఎరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మా ణంలో తరుణ్ భాస్కర్ దాస్యం తెరకె క్కించిన చిత్రం 'ఈ నగరానికి ఏమైంది రిపీట్'. విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, శ్రీనాథ్ మాగంటి, వెంకటేష్ కాకుమాను, అనీషా ఆంబ్రోస్, శివాత్మిక రాజశేఖర్ ప్రధాన పాత్రల్లో రూపొందిన ఈ సినిమా నవంబర్ 19న రాబోతోంది. ఈ క్రమంలో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మంగళవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసురేష్ బాబు మాట్లాడుతూ .. 'తరుణ్ తన మిత్రబృందంతో కలిసి 'ఈ నగరానికి ఏమైంది' సినిమా చేశాడు. రెండో పార్ట్ చేయమని విశ్వక్ సేన్ అన్నాడు. రీ రిలీజ్ గురించి కూడా అతనే చెప్పాడు. రీ రిలీజ్‌లో అద్భుతమైన స్పందన వచ్చింది. 'ఈ నగరానికి ఏమైంది రిపీట్' కూడా అదే స్థాయిలో విజయం సాధించాలని కోరుకుంటున్నాను. అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు.దిల్ రాజు మాట్లాడుతూ .. ''ఈ నగరానికి ఏమైంది రిపీట్' టైటిల్ పోస్టర్ వచ్చినప్పటి నుంచే క్రేజ్, హైప్ పెరిగింది. ఆల్రెడీ సినిమా అద్భుతంగా ఉందని టీం చెప్పింది. టీంకు అడ్వాన్స్ కంగ్రాట్స్. తరుణ్ దర్శకుడిగా ఇలాంటి మంచి చిత్రాలు తీస్తూ ఉండాలని కోరుకుంటున్నాను. కనీసం ఏడాదికి ఒక చిత్రమైనా తీయాలని ఆశిస్తున్నాను. సృజన్ క్యాబ్ నడుపుతూ స్కోరీ డిస్కషన్‌లో పాల్గొన్నాడని తెలిసి ఆశ్చర్యపోయాను. ఈ చిత్రం మా ద్వారా రిలీజ్ అవుతుండటం ఆనందంగా ఉంది. ఈ సినిమాతో సృజన్, సందీప్‌కి లాభాలు రావాలి. 'ఈ నగరానికి ఏమైంది రిపీట్ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.విశ్వక్ సేన్ మాట్లాడుతూ .. ''ఈ నగరానికి ఏమైంది రిపీట్' మూవీని ఆల్రెడీ టీం అంతా కలిసి చూశాం. సింక్ సౌండ్ కాబట్టి.. డబ్బింగ్ ఉండదు, నేరుగా ఫైనల్ కాపీనే చూశాం.

## 'ఈ నగరానికి ఏమైంది రిపీట్' ప్రీ రిలీజ్




## 'వృషకర్మ' డిసెంబర్ 4న విడుదల



**వుదయం సినిమా:** చైతూ.. పుష్ప బ్రాండ్ కలిసొచ్చేనా? 'పుష్ప 2'తో హిందీలోనూ క్రేజ్ సంపాదించిన సుకుమార్, నాగ చైతన్య 'వృషకర్మ' నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. 15 ఏళ్ల తర్వాత చైతూతో మళ్లీ కలిసి పనిచేస్తున్న ఆయన బ్రాండ్ సినిమాకు నార్త్‌లో గుర్తింపు తెస్తుందనే అంచనాలున్నాయి. డిసెంబర్ 4న విడుదల కానున్న ఈ సినిమాకు హిందీ మార్కెట్‌లో ఎలాంటి ఆదరణ లభిస్తుం దో చూడాలి. పుష్ప 2'తో దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ సంపాదించిన సుకుమార్ ఇప్పుడు నాగ చైతన్య సినిమాకు ఎంతవరకు ఉపయోగ పడతారనేది ఆసక్తికరంగా మారింది. 'వృషకర్మ' నిర్మాణంలో సుకుమార్ రైటింగ్స్ భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే కేవలం నిర్మాతగా పేరు ఉండటమే కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను తీసుకెళ్లేందుకు సుకుమార్ బ్రాండ్‌ను ఎంతవరకు ఉపయోగించుకుంటారనేది చూడాలి. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో చైతూకు ఇంకా పెద్దగా గుర్తింపు లేకపోవడంతో ఈ కాంబినేషన్‌కు మంచి అవకాశం ఉంది.నిజానికి చైతూ, సుకుమార్ కలిసి వర్క్ చేయడం ఇదే మొదటిసారి కాదు. 2011లో వచ్చిన '100% లవ్'తో వీరిద్దరూ మంచి హిట్ అందుకున్నారు. అప్పట్లో చైతూను యూత్‌కు దగ్గర చేసిన దర్శకుల్లో సుకుమార్ ఒకరు. అయితే ఆ సినిమా తర్వాత వీరిద్దరూ కలిసి మరో సినిమా చేయలేదు. దాదాపు 15 ఏళ్ల తర్వాత 'వృషకర్మ'తో మళ్లీ ఒకే ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. ఈసారి మాత్రం సుకుమార్ దర్శకుడిగా కాకుండా నిర్మాతగా ఉన్నారు. ఇక 'పుష్ప 2' తర్వాత సుకుమార్ పవర్ ఏంటో హిందీ ప్రేక్షకులకు కూడా బాగా తెలిసింది. అల్లు అర్జున్‌తో చేసిన రెండు సినిమాలు నార్త్‌లో భారీ ఆదరణ పొందాయి.

## 'ఆకాశంలో ఒక తార' గొప్ప అనుభూతిని ఇస్తుంది




**వుదయం సినిమా:** వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న డిఫరెంట్ ఎమోషనల్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'. ఈ సందర్భంగా డైరెక్టర్ పవన్ సాధినేని విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఆకాశంలో ఒక తార ఎలా ఉండ బోతోంది?**

'ఆకాశంలో ఒక తార' చాలా ఇష్టంగా రాసుకున్న కథ. సినిమా కూడా అంతే అద్భుతంగా వచ్చింది. అల్లు అరవింద్ గారు, స్వప్న గారు, సందీప్ గున్నం గారు.. ఇలా ప్రతి ఒక్కరూ ఒక సినిమాకు సపోర్ట్ గా నిలిచారు. ప్రేక్షకులకు చూపించాలనే ఎగ్జైట్‌మెంట్‌తో ఉన్నాం. సినిమా చూసిన ప్రతి ఒక్కరి మనసులో నవ్వు కనిపిస్తుంది. ఈ సినిమాను మీ ఫ్యామిలీతో కలిసి చూడండి. పిల్లలు ఉంటే వాళ్లను కూడా తీసుకెళ్లండి. చాలా ఇన్‌స్పైర్ అవుతారు.

**ఆకాశంలో ఒక తార స్త్రీ సాధికారతకు సంబంధించిన కథనా? ఇందులో డ్రామా ఎలా ఉండబోతోంది?**

ఇది ప్రత్యేకంగా స్త్రీ సాధికారతకు సంబంధించిన సినిమా అయితే కాదు. ఈ సినిమా ద్వారా ఒక మెసేజ్ చెప్పాలని కూడా మా ఉద్దేశం లేదు. సమాజంలో ఉన్నప్పుడు స్త్రీలు, పురుషులు కలిసి జీవిస్తారు. అలాంటి సమాజంలో జరిగే కథే ఇది. ప్రత్యేకంగా స్త్రీల గురించి చెప్పాలనే ఉద్దేశం ఏమీ లేదు.

## "రాజిగాడు రాజయ్యాడు" మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్



అర్రోల, చిన్ని నిర్మిస్తున్నారు. "రాజిగాడు రాజయ్యాడు" మూవీలో అను శ్రీ హీరోయిన్ గా నటిస్తుండగా, ప్రముఖ కవి, గాయకుడు డా. గోరటి వెంకన్న కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ రోజు "రాజిగాడు రాజయ్యాడు" సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ఎలా ఉందో చూస్తే – ఒక గఢీ బయట ఒంటిపై గాయాలతో ఒక పంది పిల్లను చేతిలో పట్టుకుని కుర్చీలో హీరో కూర్చుని ఉండటం ఆసక్తి కలిగిస్తోంది. అలాగే చుట్టుపక్కల కుల వృత్తులకు సంబంధించిన పని ముట్లు ఉండటం ఆలోచన రేకెత్తిస్తుంది . ఆ పెద్ద గఢీ లోని వారికి హీరోకు ఉన్న సంబంధం ఏంటి ?, పంది పిల్లను ఆయన ఎందుకు చేతిలో పట్టుకుని ఉన్నారు ?, ఆయన ఒంటిపై గాయాలకు, గొడవలకు కారణం ఏంటి ? వంటి అంశాలతో ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. సినిమా టైటిల్ లోనే మంచి నేటివిటీ కనిపిస్తోంది. రాజిగాడు ఎవరు ఎలా రాజయ్యాడు అనేది సినిమాలో చూడాల్సిందే.

## "రాజిగాడు రాజయ్యాడు" మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్

**వుదయం సినిమా:** "బట్టల రామస్వామి బయోపిక్కు" సినిమా ద్వారా తెలుగు ఆడియెన్స్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు హీరో అల్తాఫ్ హసన్. ఆయన హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తూ "రాజిగాడు రాజయ్యాడు" అనే కొత్త చిత్రాన్ని మన ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను శర్మాస్ ఫిలింస్ బ్యానర్ పై బత్తుల పర్వీన్, మనోజ్

## 'హే కన్నమ్మ' టీజర్ రిలీజ్



**వుదయం సినిమా:** యశ్వంత్, ధనశ్రీ వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'హే కన్నమ్మ'. శశి కుమార్ ముత్తులూరి రచన, దర్శకత్వంలో, జీ స్టూడియోస్ సమర్పణలో, దిల్ రాజు ప్రొడక్షన్స్ LLP బ్యానర్‌పై హర్షిత్ రెడ్డి, హన్షిత నిర్మిస్తున్నారు.తాజాగా ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. "నా జీవితం నా కలలు నా ఆశలు నా ఇష్టాలు.. నాది నేను అని బ్రతికిన నాకు ఇప్పుడు నీ కళ్ళతో ప్రపంచాన్ని చూస్తుంటే.. నువ్వు కోరుకున్న ప్రేమ ఎలా ఉంటుందో నాకు అర్థం అవుతుంది కన్నమ్మ' అనే వాయిస్ ఓవర్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. యశ్వంత్, ధనశ్రీ వర్మ పాత్రలని ప్రజెంట్ చేసిన తీరు సినిమాపై ఆసక్తిని పెంచింది. జయ్ కృష్ణ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాంపీ నందిగం సినిమాటోగ్రఫీ, గాంధీ నడికూడికర్ ప్రొడక్షన్ డిజైన్ సినిమాకు మంచి విజువల్ ఫీల్ తీసుకొచ్చాయి.దిల్ రాజు ప్రొడక్షన్స్ నిర్మాణ విలువలు టాప్ క్యాలిటీలో ఉన్నాయి. అందమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న 'హే కన్నమ్మ' టీజర్ ప్రస్తుతం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. నటీనటులు: యశ్వంత్, కార్తిక మురళీధరన్, ధనశ్రీ వర్మ, వెంకటేష్ కాకుమాను, బ్రహ్మాజీ తదితరులు.

## "వ్యూ" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్



**వుదయం సినిమా:** పూజా రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన సినిమా "వ్యూ". ఈ సినిమాకు ది పాయింట్ ఆఫ్ వ్యూ అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమాలో రంజిత్, సోనియా ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మాస్టర్ కార్తికేయ సమర్పణలో పరవాణి చలనచిత్ర, ప్రచుర కాంటెంట్ అగ్రిగేటర్స్ బ్యానర్స్ పై సత్య చౌదరి నిర్మిస్తున్నారు. మహేశ్ కాంపెల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను ఈ నెల 20న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా బాపిరాజు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనటి సోనియా మాట్లాడుతూ – మా మూవీ ట్రైలర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నాను. నేను ఎన్నో ఆడిషన్స్ కు వెళ్లాను. మంచి అవకాశం కోసం చూస్తున్న టైమ్ లో "వ్యూ" సినిమాలో ఆఫర్ దక్కింది. ఈ చిత్రంలో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్ కు థ్యాంక్స్. ఒక మంచి క్యారెక్టర్ లో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటానని నమ్ముతున్నా. చిత్ర పరిశ్రమలో కెరీర్ ఎంచుకునేందుకు నన్ను ఎంకరేజ్ చేసిన మా పేరెంట్స్ కు థ్యాంక్స్. మా వ్యూ మూవీని ప్రతి ఒక్కరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.యాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ – "వ్యూ" సినిమా నాకు ఫస్ట్ మూవీ. ఈ చిత్రంలో నటించే క్రమంలో డైరెక్టర్ మహేశ్ గారు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. ఆయన సపోర్ట్ తో నా క్యారెక్టర్ ను బాగా పర్ ఫార్మ్ చేశానని నమ్ముతున్నాను. కొత్త తరహా కంటెంట్ తో మిమ్మల్ని ఆద్యంతం ఆకట్టుకునేలా మా సినిమా ఉండబోతోంది. ఈ నెల 20న థియేటర్స్ కు వెళ్లి మా సినిమా చూడాలని కోరుతున్నా. అన్నారు.హీరోయిన్ పూజా రెడ్డి మాట్లాడుతూ – "వ్యూ" సినిమాలో నటించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఇది లేడీ ఓరియెంటెడ్ మూవీ. ఇలాంటి స్ట్రాంగ్ రోల్ నాకు కెరీర్ ప్రారంభంలోనే దక్కడం సంతోషంగా ఉంది.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.